అంకితం
ఆసాములకు
అన్నదాతలందరకు

vaaradhionline.com

పరిచయం

బుర్రకథల్ని రచించడంలో గానంచెయ్యడంలో వొక నవ్యశకం ప్రవేశపెట్టిన విశిష్ట కళాకారుడు చిరంజీవి నాజరు. ఇతణ్ణి వొక నాటకకర్తగా తెనుగుదేశానికి తొలిసారిగా పరిచయం చెయ్యగల అపూర్వఅవకాశం లభించడం నాకు హర్ష కారణం.

ఈ నాటకం 18 వ ఆంధ్రనాటక కళాపరిషత్తులో ప్రథమ బహుమానం పొందింది. తర్వాత అనేకచోట్ల ప్రదర్శింపబడింది. ఆ ప్రదర్శనలుచూచి ఆనందించిన వేలాది ప్రేక్షకులకు ఈ నాటకాన్ని గురించి కొత్తగా నేను పరిచయంచెయ్యవలసింది యేమీ వుండదు. ప్రదర్శనం చూడని ప్రేక్షకులకు ఈ ఆచ్చుప్రతియే తన్ను తాను పరిచయం చేసుకోగలుగుతుంది.

అయితే, తీరు తీయాలుగల తేట తెనుగు భాషలో "ఆ సామి" లాటి నాటక రచనలు మనకు అనుదినము రాజాలవనిమటుకు నేను గట్టిగా చెప్పగలను.

— కొప్పరపు సుబ్బారావు

ముఖ్యపాత్రలు

ధర్మయ్య :-	45	సం॥
శ్రీరంగం :-	50	,,
అమరయ్య :-	50	,,
ప్రసాద్ :-	24	,,
కొండయ్య :-	35	,,
దాసు :-	26	,,
చలమయ్య :-	35	,,
జ్ఞానయ్య :-	60	,,
సర్కిల్ :-	40	,,
అమీనా :-	45	,,
వీరమ్మ :-	40	,,
శాంత :-	15	,,

మరికొందరు :-

కాలం :- ప్రస్తుతం.

స్థలం :- 1, 3, 5, 7 రంగాలు ధర్మయ్యగారింట్లో.

,, 2, 4, 6 రంగాలు అమరయ్యగారింట్లో.

నా మాట

ఇది నా మొదటి నాటక రచన. ఇందులో చాలా భాగం నా స్వానుభవమని చెప్పాలి. నేటి మధ్యతరగతి వైతు మన స్తత్వం, అతని ఆశలు, కోర్కెలు, వూహలు, యదార్థ జీవితంలో ఎలా విచ్చిత్తై నానాట తను ఆసామిగా మనలేక కూలీగా, పాలేరుగా కడకు బికారిగా ఏగోడనీడనో రాలి పోయే స్థితికి ఎలా దిగజారి పోతున్నాడో చెప్పాలని నా ప్రయత్నం.

ఇది నా తలకుమించిన పని. అయినా సాహసించాను. ఆంధ్ర నాటక రసజ్ఞులు, రచయితలు, కళాకారులు, పెద్దలూ, పిన్నలు, ముఖ్యంగా ఆసాములు యిందున్న దోషాలు మన్నించి, మంచినెంచుకుని ఆదరించి నా అభివృద్ధికి చేయూత నిస్తారని నా ఆశ.

ఈ నాటకాన్ని వుత్తమంగా ప్రదర్శించిన విజయవాడ వైజా నాట్యమండలి వారికి, నా కోర్కెను మన్నించి తమ అభిప్రాయాన్ని ప్రేమతో వ్రాసాదించిన వుత్తమ నాటక రచయిత లైన శ్రీయుత కొప్పరపు సుబ్బారావుగారికి, నాకు సలహాలు యిచ్చి తోడ్పడిన మిత్రులందరికి, ప్రచురించిన నగారా ప్రచురణాలయం వారికి నా హృదయపూర్వకాభివందనములు.

నాజర్.

ఆంధ్రనాటక కళాపరిషత్తు అష్టాదశ వార్షిక మహా సభలు ది. 7, 8, 9 మే 1954 బందరు మినర్వా హాలులో శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సందర్భంలో ఉత్తమ నాటక ప్రదర్శన పోటీలలో

పరిధము బహుమతి బడసిన నాటకము.

—: నాటి నటీనటులు :—

ధర్మయ్య :-	శ్రీ మాచినేని వెంకటేశ్వర్రావు.
శ్రీరంగం :-	,, కర్నాటి లక్ష్మీనరసయ్య.
ప్రసాద్ :-	,, రాఘవాపురపు ఆప్పారావు.
అమరయ్య :-	,, నాజర్.
కొండయ్య :-	,, వెంగళనాధం.
దాసు :-	,, పురాణం వెంకటసుబ్బారావు.
సర్కిల్ :-	,, విన్నకోట రామన్నపంతులు.
జ్ఞానయ్య :-	,, కాకర్ల పూడి వెంకటరాజు.
చలమయ్య :-	,; తమ్మిన రామారావు.
అమీనా :-	,, జొన్నాదుల పిచ్చయ్య.
వీరమ్మ :-	శ్రీమతి కొప్పరపు సరోజిని.
శాంత :-	కుమారి కొమ్మినేని హైమ.
మ్యూజిక్ :-	బి. గోపాలం.
ప్రొడక్షన్ :-	విజయవాడ ప్రజానాట్యమండలి.

1-వ రంగం

— ధర్మయ్యగారి యిల్లు —

(రెండు కుర్చీలు, టేబులు, సోఫా, పులిచర్మం పరిచిన ఒకబల్ల, గోడకు రాముడు, కృష్ణుడు, మొదలైనవారి పటాలువున్నాయి.

శాంత : (గది చిమ్ముతూ)

– పాట –

నాగా దిగరా – నా
యన్న దిగరా
నాగా దిగరా – నా
మనవి చేకొనరా నా॥
వూరికి వుత్తరాన
వూడల్లా మరిగిందా
కోనల్లో వుండేటి
కోడె నాగన్నా నా॥
దిగు దిగు దిగు నాగా
దివ్య సుందర నాగా
ముదముతో రేపల్లె
ముద్దూల నాగా దిగు దిగు దిగు నాగా.

ధర్మయ్య : (వస్తూనే) ఏమిటే అది?

శాంత : (వూడ్చిన పోగు ఎత్తుతూ) ఏమిలేదు దొరా.

ధర్మయ్య : మా బాగా పాడుతున్నావే. ఎక్కడనేర్చుకున్నావ్?

శాంత : పక్కసాదుబాబు దగ్గర నేర్చుకున్నానండి.

ధర్మయ్య : ఊహూఁ...నువ్వాయనబళ్లో చదువుతున్నావుగదూ?

శాంత : అవునండి యిప్పుడే పాటాలు మొదలుపెట్టారు.

ధర్మయ్య : మరి ... వుత్తరాలేమైనా వ్రాస్తున్నావా?

శాంత : అచ్చరాలు అమ్మగారికి కుదిరినట్టు కుదరటంలేదండి.

ధర్మయ్య : ఏడ్చావులె పొ. పో!

శాంత : (వెళ్లుతూంది.)

ధర్మయ్య : ఒసేయ్! శాంతా! శ్రీరంగం వచ్చాడేమో ఆఫీసు గదిలో చూడు.

శ్రీరంగం : (వస్తూ) వచ్చె! వచ్చే!

ధర్మయ్య : (నవ్వి) ఓ ... నూరేళ్లూ బ్రతికేట్టున్నావయ్యా శ్రీరంగం.

శ్రీరంగం : ఎందుకుబాబూ! చివాట్లకా? కళ్లూ కాళ్లూ వుండగానే రాలిపోనివ్వండి.

ధర్మయ్య : (మళ్ళీనవ్వి) ఊఁ...ఏంజేసుకొచ్చారు?

శ్రీరంగం : చేసేదేముంది?

ధర్మయ్య : వాయిదావేశారా?

శ్రీరంగం : లేదు.

ధర్మయ్య : మరి?

శ్రీరంగం : కొలుదార్లే గెలిచారు.

ధర్మయ్య : కొలుదార్లు గెలిచారు!

శ్రీరంగం : ఎక్కడికి గెలిచినట్టూ, ఆగండి.

ధర్మయ్య : ఏమిటయ్యా ఆగేది! ఆవేశంతా నీగుప్పెట్లోవున్నట్టు జెప్పావ్?

శ్రీరంగం : కారణంలేకండా పండించేవాళ్ళను తొలగించరాదని, కోర్టు తీర్పుజెప్పినప్పుడూ.....

ధర్మయ్య : ఏ కోర్టది? కొత్తదా పాతదా? నా పొలం నేసాగు

చేసుకుంటానంటున్నా. నన్ను కారణం అడిగేవనే మొచ్చిందేకోర్టుకైన?

శ్రీరంగం : ఏమొచ్చిందో!

ధర్మయ్య : మరి నువ్వు తీసికెళ్ళినడబ్బు ఎక్కడతగలేసినట్టూ?

శ్రీరంగం : తమరు శలవిచ్చినట్టే జాగ్రత్తగా సర్దేవాడాను. ఏంలాభం చెప్పండి. మన సాక్ష్యాన్ని మొత్తంగానే తిరగదీశాడుగా యీ కుర్రవెధవ.

ధర్మయ్య : ఆఁ!

శ్రీరంగం : ఆఁ ! ఏదో మేతవేసినట్లుంది.

ధర్మయ్య : ఏడ్చాడు. వాడికుంది మెయ్యను.

శ్రీరంగం : వాళ్ళూ తలాకాస్తా వేసుకున్నారటలెండి.

ధర్మయ్య : యీ నెధవలకి బుద్ధుండక్కర్లా. మేసినన్నాళ్ళూ మేసి మధ్యలో ముంచుతారా ?

శ్రీరంగం : అనుకుంటాంగాని, నీళ్లు నీళ్ళవంకపారక మిట్టలెక్కి పారుతవా చెప్పండి?

ధర్మయ్య : పారనివ్వండి. పారనివ్వండి. మరి వాళ్ళ వుత్తర సాక్షులెవరూ?

శ్రీరంగం : పేరయ్యా, పెదరామయ్యా, నర్సిరెడ్డి, అమరయ్య.

ధర్మయ్య : అమరయ్యా!

శ్రీరంగం : ఆఁ! వాళ్లు గెలవటానికి మూలం యీ అమరయ్య సాక్ష్యమేనండి. తలనెరిసినవాడు గదూ.

ధర్మయ్య : ఊఁ.....

చలమయ్య : (ప్రవేశం) దండంపెడతా దొరగారూ !

ధర్మయ్య : ఊఁ ... ఊఁ ...

శ్రీరంగం : ఒరేయ్ చలమాయ్. దొరవారు రమ్మంటున్నారని అమరయ్యను తీసుకురా.

చలమయ్య : ఒహోహో ! అసలే ఎండబడ్డదుండి. యియ్యాల మీ సాకల్దిగూడా వూళ్లో లేదు.

ధర్మయ్య : ఊఁ ...

శ్రీరంగం : ఏడ్చావులె పోరా !

చలమయ్య : (గొణుక్కుంటూ వెళుతున్నాడు)

ధర్మయ్య : ఒరేయ్ ! వచ్చేటప్పుడు గురవయ్యకొట్లో అగ్గిపెట్టె సిగరెట్ పెట్టె పట్టుకురా ... ఏది

చలమయ్య : (అక్కడే నుంచున్నాడు.)

ధర్మయ్య : ఆఁ ... ఆవర్జా యిలా ఇ ... తొందరగా జావు.

చలమయ్య : (వెళ్లాడు)

ధర్మయ్య : పరితివెధవ ఎదురుమాట్లాడ్డం నేర్చాడు. (పేజీలు తిరగవేస్తూ)

శ్రీరంగం : తమాషా అంతా తరిఫీదులోవుందిలెండి.

ధర్మయ్య : వుంటే తింటారు. యింతకీ ప్లీడరేమన్నాడు ?

శ్రీరంగం : అనేదేమిటి ! ఓహోహోహో ఏ మార్గ్యమెంటు ఏ మార్గ్యమెంటు ! ఆయన మాట్లాడినంతసేపూ కోర్టు గోలై త్రిపోయిందంటే నమ్మండి.

ధర్మయ్య : మ్చె. ఫీజెంతో తెలా ?

శ్రీరంగం : ఎంతిచ్చినా దండగలేదంటాను. అసలీ అమరయ్య సాక్ష్యం పరిసాదరావు ప్రయివేటులేకపోతే .....

ధర్మయ్య : పరిసాదరావు ! రాజేంగాడు ?

శ్రీరంగం : ఎందుకాడు ? ''వుల్లిపూలవనేమధ్యే జోరీగే

పండిత్తోత్తమా'' అని యీ తలకాయల్లేని వెధవలంతా వాడికి బ్రహ్మరథం పడుతూంటె ...

ధర్మయ్య : ఊఁ .....

శ్రీరంగం : కావాలంటె పొలంయిచ్చి కాడిక్రిందికి ఎద్దునిచ్చి అడిగినప్పుడల్లా ఎద్దునోటికి కట్టందించినట్లు పాతికో పరకో యిచ్చి .....

ధర్మయ్య : యీ వెధవ మొఖంజూచి యిచ్చామా ? (పుస్తకం జూపుతూ) యింతాజేసి ఏడువందలేనా అయింది.

శ్రీరంగం : రాత్రి తెల్లవారిందాకా అవస్తపడితె. ఆ మాత్ర మైనా తేలింది.

ధర్మయ్య : ఆఁ!

శ్రీరంగం : ఆఁ!!

దాసు : (ప్రవేశం) దొరగారూ !

శ్రీరంగం : ఏం ?

దాసు : జీతవండి.

శ్రీరంగం : నీకూ యిప్పుడేతీరిందీ!

దాసు : శాంత పుట్టిందిపుట్టినట్టేవుండె దొరగారూ! దానచ్చటా ముచ్చటా ఎవరు సూత్తారు సెప్పండి!

శ్రీరంగం : పరవాలేదులేవోయ్! నీ చెల్లెలుచక్కదనం చిన్న బోదులే!

దాసు : కాదండీ! మనువులొచ్చిపోతావుండె. దానికాత్త ముక్కుకీ సెవ్వు కన్నా...

శ్రీరంగం : యిప్పుడుగాదు పో!

దాసు : మళ్లీ దొరగారుంటే మీరుండరు, మీరుంటె దొరగారుండరు.

శ్రీరంగం : సాయంత్రం జూద్దాంపోరాంకు!

దాసు : డబ్బులు సాయింత్రమె యిద్దురుగానిలెండీ.

శ్రీరంగం : అబ్బే! మీరెందుకు వింటార్రా! ఏదీ! ఓమాటు ఆ పుస్తకం యిలాయివ్వండి.

ధర్మయ్య : (పుస్తకం యిచ్చాడు. కుర్చీలోనుండి లేచి అటూఇటూ పచారు జేస్తున్నాడు. తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.)

శ్రీరంగం : (కాగితాలు తిరగవేస్తూ) ఆఁ... యిప్పటికి నీవు వాడు కున్నది నాగాలుగాక వందరూపాయలురా.

దాసు : నాగాల్లేవులెండి.

శ్రీరంగం : లేకపోవటమేం ?

దాసు : ఎక్కడుండీ ?

శ్రీరంగం : ఎక్కడా? (పుస్తకంమీద తట్టుతూ) తాటికాయలంత అక్షరాలతో యిక్కడవున్నాయ్.

దాసు : ఆఁ.....!

శ్రీరంగం : ఆఁ...!! మార్చిలో తడవరపోసిందని వచ్చాలుగు రోజులు, మేలో ఎద్దుబొడిచిందని గుండెల్లో నొప్పి వట్టిందని.....

దాసు : దొరగారూ !

ధర్మయ్య : (అటు జూచాడు.)

శ్రీరంగం : ఏం ?

దాసు : అయ్యా నాగాలేనుండి !

ధర్మయ్య : అంటే ఆ రోజుల్లో నీ కింద పనిజొచ్చినవాళ్లువూరికే జేశారనా ?

దాసు : కొత్త అయితే ఆ ఎద్దు మయ్యనిసంపినట్టు నన్నూ

సంపాల్సినమాట. పోని అమాసలకి పండగలకి వస్తో
కొచ్చాగా !

శ్రీరంగం : వస్తే ఏవంటావ్ రా ?

దాసు : పోనీ ఆ రోజులేటికింద లెగ్గట్టుకోండి.

శ్రీరంగం : ఎట్టా ?

దాసు : ఆ రోజుల్లో అరకవస్లేదాయ. ఎద్దులూరికేవుంటావుండె.

ధర్మయ్య : ఎద్దులూరికెవుంటే మీరూ వూరికెవుండాలా ఏరా? పిచ్చిపిచ్చి వేషాలువేయక లెక్క-జూచుకొని న్యాయంగా నీకు రావలసింది పట్టుకెళ్లు !

శ్రీరంగం : మాటలు జెప్పేవాళ్లేగాని ఒక్క-పూట తిండిబెట్టే వాళ్లులేర్రా దాసూ ? మన్నడిగావుండి మంచి అనిపించు కోవాలంటె చాలాకాలం బడుతుంది. చెడుదేముంది ఒక్క-క్షణం. ఎందుకు జెడతావుగనీ విను ! విను.

దాసు : చెప్పండి – బాగువడి సావబొయ్యావంట.

శ్రీరంగం : మీ నాయనతాలూకు దిగబడినవడ్డీబావత్తు యాభై రూపాయల తొమ్మిదణాల నాలుగుపైసాలున్నా, మీ నాయన దినానికి వాడినవి వడ్డీఅసలుఫాయిదాలు నూట యాభై, వెరశి మొత్తం, రెండువందలరూపాయాల తొమ్మిదణాల నాలుగుపైసలురా.

ధర్మయ్య : ఏమయ్యో శ్రీరంగం ! వాడి జరుగుబాటూ అది ఆలోచించి ... ...

శ్రీరంగం : ఆఁ...ఆఁ...అందుకే వందకు నోటురాయించి మిగిలింది చెల్లురాయిద్దాం అనుకుంటున్నా. ఏవంటావ్ రా?

దాసు : మీ దయొచ్చినట్టే గానియ్యండి.

శ్రీరంగం : మధ్య మా దయేంటోయ్. నీకష్టం నీకిచ్చేదానికి.

దాసు : హుఁ.... నా కష్టం. యీ జీతంజేసేకన్నా మూడూళ్లు ముష్టెత్తుకు బతకటం మేలు. (వెళ్లాడు)

ధర్మయ్య :
శ్రీరంగం : } (ఒకరి మొకాలొకరు చూచుకున్నారు.)

చలమయ్య : (వచ్చాడు, అగ్గిపెట్టెసిగరెట్టుపెట్టె బల్లమీదపెడుతున్నాడు)

శ్రీరంగం : ఏడిరా?

చలమయ్య : వత్తన్నారండి; అన్నందింటన్నారు.

ధర్మయ్య : (కుర్చీలోవచ్చికూర్చుని, కణతలు వొత్తుకుంటూ)అరేయ్ చల మాయ్! అబ్బా! తల పగలగొట్టుకుపోతూందిరా. మందేమన్నా !

చలమయ్య : తెమ్మంటారా ?

ధర్మయ్య : పొయ్యిరా!

చలమయ్య : మరి;.....

ధర్మయ్య : ఏం ? నువ్వూజూడాలనా?

చలమయ్య : (నవ్వాడు)

ధర్మయ్య : ఊఁ...అఘోరించు.

చలమయ్య : (వుషారుగా వెళ్ళాడు.)

శ్రీరంగం : (వేళ్ళేవాణ్ణి చూస్తూ) ప్రతివాడికి యీ చేతులుజాచటం బాగా అలవాటైపోయిందండి.

ధర్మయ్య : పైనుంచి క్రిందిదాకా లంచమేవుద్యోగధర్మమై పోయిందిలే. ముండమోపి కౌలుదారి వ్యాజ్యానికి మూడువేలయ్యాయంటే ఏమిటో?

శ్రీరంగం : ప్రతీవ్యవహారం యిలాఅనుకోబట్టే ఏకు మేకవుతూ వుంది. చిన్నపాముసైనా పెద్దకర్రతోనే కొట్టమన్నారు.

నిజంగా పెద్దబాబుగార్ని జెప్పుకోవాలండి, ఆవులించితే పేవు లెక్క వేశేవారు.

ధర్మయ్య : ఊఁ.....

శ్రీరంగం : ఆకోరమీసం, ఆ కోపుతలగుడ్డ చేతిలో ఆ వొంకి కర్ర, కిర్రుచెప్పులూ పెర పెరలాడుతూ వీధినవస్తూవుంటే ఆడది ఎదురువచ్చి ఎరుగటండి ఆయన చచ్చేవరకు!

ధర్మయ్య : ఊఁ..... (మీసం సవరించుకున్నాడు.)

శ్రీరంగం : మీరిట్లా మీనమేషాలు లెక్క వేస్తూకూర్చుంటే వూరు మన చేయిజారి పోయేట్టుంది.

ధర్మయ్య : ఆదశేవస్తే వూరు వల్లకాడుగామారుతుంది తెల్సా!

శ్రీరంగం : తెల్సు. మీరు వూనుకుంటే వూరుకువూరునే తిర గ్గట్టించగలరనికూడా తెల్సు మరీ... మన పొలం మీదే బ్రతుకుతూ మన మీదకే యీ అలగాజనాన్ని తోలుతున్నారే యీ అమరయ్యా ప్రసాదులూ...ఆఁ ...ఆఁ.....

ధర్మయ్య : అవును. వుసేక్కించి వూరుకుందామా వూరు జారి పోయేట్టుంది. తాడో పేడో తేల్చుకుందామా ప్లానంతా తల్లకిందులయ్యేట్టుంది...ఊఁ.....

శ్రీరంగం : ఏది ?

ధర్మయ్య : ఆఁ! వుందిగా, మనవూరుముందు యీ భైయకరాల్లో వీళ్ళదొక రెండెకరాలు కడుపులూ వుండల్లే.....

అమరయ్య : (వచ్చాడు) దండాలండి!

శ్రీరంగం : (ఖుర్చీ చూపుతూ) ఆఁ... ఆఁ... రా అమరయ్యా, కూర్చో.

అమరయ్య : ఎందుకులేండి.

శ్రీరంగం : అదేమిటయ్యా?

అమరయ్య : కుర్చీ ఎందుకులెండి.

శ్రీరంగం : కూటికిపేదవై తే కులానికి పేదవటయ్యా? సాటిసంసారివి. పండంటి ఆసామివి.

అమరయ్య : ఎక్కడకూర్చుంటె ఏవుందిలెండి.

శ్రీరంగం : అయితె కుర్చీలోనే కూర్చో.

ధర్మయ్య : కూర్చో! కూర్చో!

శ్రీరంగం : వైతులేండె రాజ్యంలేదన్నారయ్యా!

అమరయ్య : ఆఁ ... ఏమన్నారో (కూర్చున్నాడు)

శ్రీరంగం : కాదులే. దొరవారికి వ్యతిరేకంగా సాక్ష్యం జెప్పానే అని,

ధర్మయ్య : ఊఁ... దానికేమొచ్చె. మనంఎరగని అమరయ్యా శ్రీరంగం!

శ్రీరంగం : అవునవును. వట్టిఅమాయకుడు. కుడుంయిస్తే పండుగనుకుంటాడు.

ధర్మయ్య : నలుగురూవచ్చి పట్టుబడితే కాదనలేకపోయివుంటాడు. పోయింతరువాత యిష్టమున్నా లేకపోయినా వాళ్లు జెప్పమన్నట్టు చెప్పాలిగా.

అమరయ్య : (నవ్వి) నిజంగనుకుక్కన్నారు.

ధర్మయ్య : దీనిదేమిటిగాని చూడు! మనవాడికేమిటా మాల చుట్టరికం? అంతపొద్దుబోకపోతె ఏకేరంబోర్డో చీట్లపేకో యిక్కడే తగలేస్తూ వుండొచ్చుగా.

శ్రీరంగం : బంగారమల్లే, యిదేం పరిచయంలేనియిల్లా? పాత చుట్టాలు, ఒక్కపాయలో బ్రతికినవాళ్లు.

ధర్మయ్య : అవును. పొలం బుట్ర, కులం గోత్రంలేని దొంగ జోగి వాళ్లమటయ్యా ? పండంటి ఆసామికి అదివరువా!

అమరయ్య : చెపుతున్నా. నెత్తినోరుబెట్టుకొని నేనూ జెపు తున్నా. అయ్యవారితోవుంటె ఏదోబతుకుదెరువుకింత బాటజూపుతారాని. వాడికా బడిదేసే దేసైపోయ. ఏంజేసేది!

ధర్మయ్య :
శ్రీరంగం : } (ఒకరి తరువాత ఒకరు పెద్దగా నవ్వారు)

ధర్మయ్య : రంకుసాగితే పెళ్ళిఎందుకు అన్నట్టుంది. పోని వాణ్ణి మళ్ళీ బడికంపితె పోద్దిగా.

శ్రీరంగం : అవును. ''సాంగత్యదోషాన సన్యాసి నశియించు రాజునశియించు దుర్మంత్రివలన''అన్నట్టూ ఏ స్నేహం జేస్తే ఆ బుద్దులే అబ్బుతాయి. మెంటనే వాణ్ణి కాలే జికి సాగనంపవయ్యా !

అమరయ్య : ఏం సాగనంపమంటారు ? యీ రోజ్జస్తే ఎన్ను మీదికి ఎర్రని ఏగానిలేదు. ధర్మయ్యగారి నడిగితె కోటి ద్దెలు కోండ్రపులోకవని చేతికక్కరకొచ్చినోడ్ణి ఎందుకు చెడగొడతావయ్యా చదువని చట్టుబండలని...

శ్రీరంగం : అంటారంటావా ?

అమరయ్య : అన్నా, అనకపోయినా...

ధర్మయ్య : చూడు; శ్రీరంగం ! బి. యె. దాకా చదివిస్తే ఏమాత్రమూతుందంటా ?

శ్రీరంగం : ఆఁ...రెండువేలు,మహాఅయితేమూడువేలయ్యేను.

అమరయ్య : అమ్మో !

శ్రీరంగం : నువ్వట్టా వుండవయ్యా !

ధర్మయ్య : ఎన్ని రావటంలేదు ? ఎన్ని పోవటంలేదు ? కాలుదారు వ్యాజ్యంలో రెండుమూడువేలు పొయ్యిలోబో స్తేపోలా!

శ్రీరంగం : ఆఁ. ఎందుకుబోలా ?

ధర్మయ్య : అందుకే; మనవూరుకోచిన్న స్కూలు ఏర్పాటు అయింది. హైబ్రీకూడా శంఖుస్థాపనచేయించాం.

శ్రీరంగం : అవునవును. మంచినీటిభావి, సత్రంకూడా ఏర్పాటు చేయించాలని ఆలోచిస్తున్నాం.

అమరయ్య : సత్రమెక్కడండి ?

శ్రీరంగం : ఎక్కడా! మనస్మశానంప్రక్క మైదానంలోనయ్యా!

ధర్మయ్య : అందుకే ఒక బి. యి. విద్యార్థికూడావుండడం...

శ్రీరంగం : ఎందుకైనా మంచిది. ఒకటోహో ఏమిత్యాగం ఏమిత్యాగం! చెప్పించటానికి వీరే సమర్థులు! చదవటానికి వాడే సమర్థుడు!

అమరయ్య : అందులో అబద్దం ఏవుందండీ. పలక పట్టింది మొదలు తరగద్దప్పకుండా యిస్కూలుపైను దాకా వచ్చాడు. చేతులో డబ్బులేక నేనే చెడగొట్టా..మ్చె..

శ్రీరంగం : అవును. చదువుమాని ప్రజాసేవలోబడి చెడిపోయ్యాడేగాని కుర్రవాడు తెలివైనవాడే.

ధర్మయ్య : చేసినవరుకు చాలుగాని ప్రజాసేవ యికవాణ్ణి కాలేజీకి పంపుదాం.

అమరయ్య : మరి అబ్బాయిని తీసుకురమ్మంటారా ?

ధర్మయ్య : ఆఁ... ఆఁ...

శ్రీరంగం : చూచావా అమరయ్యా దొరవారిమనస్సు తెల్సుకోలేక వాళ్లు అనవసరంగా కోర్టుకీడ్చారుగాని కడుపులో కూడు తీసిపెట్టమంటె పెట్టరటయ్యా !

అమరయ్య : నాకు దెలియుడంటావా శ్రీరంగం. వస్తా ధర్మయ్య గారూ !

ధర్మయ్య : ఆఁ ఆ.

శ్రీరంగం : చూడండి. ఆ చిల్లరపద్దులన్నీ ఆగంగా పడున్నాయ్. అన్నిటిని కలిపి ఒకగీతగీస్తే...

ధర్మయ్య : పోనియ్యవయ్యా, రేపురాయించవచ్చు. నీబాకీ కాదని ఫూరొదిలిపోడులే.

అమరయ్య : ఎందుకూ ? నోటురాసివ్వించండి.

శ్రీరంగం : నోటు వ్రాసేవుంది. మళ్లీ నేను వూరువెళ్లి తే వారం రోజులవరకు రాను. ఏముంది వేలద్దటమేగా !

అమరయ్య : సరె. కానివ్వండి... మరి వడ్డీరేటు ఎట్టాకట్టారు.

శ్రీరంగం : ధర్మవడ్డీయే!

అమరయ్య : అంతా అంతేగా!

శ్రీరంగం . అంకె సలుగురిలో ఆక్షేపణలేకండా మామూలు వడ్డీతోనే లెక్క దేల్చాను. 7 వందలైంది.

అమరయ్య : అమ్మో!ఏడొందలే! సోనీఅదిగూడా ధర్మవడ్డీతోనే?

శ్రీరంగం : అదెట్లా సాధ్యమయ్యా; అందరిదగ్గర మూడున్నర కాంపౌండువడ్డీ వసూలుజేస్తూ నీవక్కడికి తగ్గిస్తే కాలు దార్లంతా నాగొంతుపట్టుకోరూ... యింతట సంతోషించవయ్యా... (వేలు అద్దించాడు)

అమరయ్య (నాకిలిచా కావచ్చి) చూడండి ! మనం కట్టించబోయే సత్రానికి సున్నంరాయి అది నేనే తోలతాను. ఎట్టో కట్టా రొండో ఎద్దును కొంటాలెండి.

ధర్మయ్య : ఎందుకయ్యా అదోదండగా! రేపొచ్చి మనదొడ్లో ఒకదాన్ని తోలించుకెళ్లక.

అమరయ్య : (నవ్వి) రేపుతీర్చొద్దు !

శ్రీరంగం : తోలించుకెళ్లవయ్యా తీరకక్కడ వుంటుందట. వెనక మీరూ వీరు ఎలావుండేవారు. కాడిగట్టు పొలాలు వాడకట్టు చావిళ్లు పన్నెండుంబాతిక లోగిళ్లు. చూచే వాళ్లు ఒకతండ్రి బిడ్డలా అనుకునేవాళ్లు. మీరు పిల్లా జల్లా పదిమంది తినేవాళ్లుగావటం కాస్త అప్పుకు చెయ్యిజాపాల్సిరావడం పెళ్లిళ్లు పేరంటకాలు అల్లుళ్ల కట్నాలు ఒకటేమిటిలే ! ''అరయంగా కర్ణుడిల్లె ఆప్పురి చేతన్'' అన్నట్టు యీనాటికి మీసంసారం యిట్లా అయిందిగాని, మీదీమంచాస్తే.

అమరయ్య : అయ్యో ! ఆ పూరుముందు యాభైయకరాలు మాదేనండి !

శ్రీరంగం : అందుకే రొండో ఎద్దుంటె బాడుగో బండలో యిల్లు జరుగుతూవుంటుంది. యీ కొలుపొలంలో నీ స్వంతపొలంలో అయివేజుపెట్టి యాటా ఒకయకరంతొని అక్కడ పారవేస్తే ...

అమరయ్య : కొనాలనే సూత్తన్నానండి. యాడజూవను ! ఆడా పాడా అన్నిటికి ఒకక్కణ్ణిపోతిని. వస్తా దర్మయ్యగారూ !

ధర్మయ్య : ఆఁ...ఆఁ...చూడూ శ్రీరంగం ప్రసాదు యిక్కడికి ... ...

శ్రీరంగం : ఎందుకూ ? మనంవెళ్ళి సూక్కల్లో సీటుఖాళీవుందో లేదో అవన్నీచూచి గుడ్డలు అవీ కుట్టించి యాకంగా ఒకేసారి పంపేద్దాం.

అమరయ్య : సర్లేలెండి...వస్తాను.

శ్రీరంగం : వెళ్ళిరా.. నే వెళ్లి సాక్షులసంతకాలుచేయించుకొస్తా.

ధర్మయ్య : ఊఁ ... (శ్రీరంగం వెళ్లాడు)

కొండయ్య : (ప్రవేశం. వెళ్లే అమరయ్యను శ్రీరంగాన్ని చూస్తున్నాడు. తనకు తెలియకుండా నే ఎడమచేతిబొటనవేలు తడుముకుంటున్నాడు)

ధర్మయ్య : ఏరా!

కొండయ్య : దండంపెడతా దొరగారూ!

ధర్మయ్య : ఆఁ...ఆఁ...

కొండయ్య : డబ్బులుండి!

ధర్మయ్య : ఆఁ...

కొండయ్య : డబ్బులుండీ!!

ధర్మయ్య : (నవ్వి) డబ్బులు! ఒరేయ్ కొండలూ! కంకీ, కాయ ఒకటేమిటిరా! మనుషులతోసహా అన్నీ చౌకైనా డబ్బులు చౌకయ్యేట్టులేదురా కొండలూ!

కొండలు : ఎట్టాగండి.

ధర్మయ్య : ఏదో పనిరోజుల్లో వాళ్ళే తీర్చుకుంటారు ఏ మార్వాడీ దగ్గరో 10 వందలుదెచ్చి పాటిమీద పోద్దాం అనుకున్నా. ఊఁ...చస్తున్నారు పాపం!

కొండలు : చచ్చేదేందుండీ! సంసారాలు సంచులకెత్తి లేవబోతుంటేను!

ధర్మయ్య : ఎక్కడికిరోయ్!

కొండలు : బతకటానికుండి.

ధర్మయ్య : ఎక్కడుందిరా బ్రతుకూ? ఎక్కడపడ్డామో అక్కడ దేవులాడుకోవాలిగాని. రైతులేమిడిమేళం తెచ్చిపెట్టకపోతే మీ ముతావరకైనా సర్దుబాటుచేసేవాణ్ణే. మర్చా ... చదువేంజేసిపోతావురా కొండలూ.

కొండలు : ఆఁ... సదువూ ... పాడు.

ధర్మయ్య : పోనియ్యబాకరా సన్యాసి! చదువు మూడో నేత్రం అన్నారా.

కొండలు : కూటికి దెవులాడుకునేలికె తలపాణం తోకొత్తా వుంటె యింకేందుండీ సతికేది. పనికి బడికి తూగదులే దొర! మరా కూలిడబ్బులిప్పిచ్చరూ?

ధర్మయ్య : ఏవీ ?

కొండలు : ఆ తోల్లేసిన డబ్బులుండీ!

ధర్మయ్య : ఎంతా ?

కొండలు : యాభై యకరాలికి.

ధర్మయ్య : రేటెట్లా తెగిందేం?

కొండలు : ఒకరకంగా లేదండీ.

ధర్మయ్య : పోన్లే వకరితో మనకొంతేవిటి?

కొండలు : పొద్దు న్లేత్తే మీ సెప్పుసేతుల్లో మెలిగేవొళ్ళం దొరగారూ!మరీమను త్తరపుచేలో బల్‌కట్టంతగిలిందుండి. తోటేసి గట్టెక్కేతల్కి సతమతమైందనుకొండిముటా.

ధర్మయ్య : మీ కష్టం నా కెందుకురా! (జేబులో చెయ్యిపెట్టాడు) ఊఁ .....

కొండయ్య : (దోసిటి పట్టాడు.)

ధర్మయ్య : సాయంత్రంవచ్చి మొత్తంగా రెండువందల యాభై పట్టుకెళ్ళండి. (అగ్గిపెట్టి దీశాడు.)

కొండయ్య : (కళ్లు తేలవేసి. చేతులుదులుపుకున్నాడు.) సల్లండి! (వాకిలిదాకా వచ్చి. ఆలోచించి లెక్కతేలక.) దొరగారూ, ఎకరానికెంత పడినట్టుండీ?

ధర్మయ్య : అయిదు.

కొండయ్య : అయిదూ! అయిదేందుండి?

ధర్మయ్య : అయిదేందుండి!

కొండయ్య : దూరపునీలుమోసి గచ్చిచెడి తోలేత్తే.....

ధర్మయ్య : ఎంతదూరమోయ్? కోసా రెండుగోసులా?

కొండయ్య : బుజాలు పచ్చిపుళ్ళయ్నియ్యని లబ్బున ఆగోరి త్తండారు మొగోళ్ళంతా.

ధర్మయ్య : వాళ్లెట్లాంటి మొగోళ్లురా?

కొండయ్య : ఏ మొగోళ్ళయినా ఏంజేత్తారులెండి. చేనుగడ్డ కొట్టుడు నలుగురు మడుసులు పాదులు బొడిత్తే నేగాని పనిజరక్కపోయ. వాళ్ళకూలన్నా కట్టియ్యండీ.

ధర్మయ్య : ఆఁ.....

కొండయ్య : వాళ్లె నలుగురికీ కూలండీ.

ధర్మయ్య : ఎందుకూ ?

కొండయ్య : ఎందుకేందుండీ !

ధర్మయ్య : ఒరేయ్ అరవకు. రేపొచ్చి యిన్ని పుల్లలో ం కూరో గోంగూరో పట్టికెళుదూగాని. యింట్లో యిబ్బందిగాగూడా వుందన్నావ్ గా.

కొండలు : ఆఁ... ఆయిబ్బందులుతీరేది గచ్చిన తెల్లారేలెండి. (కూర్చున్నాడు)

ధర్మయ్య : అయితే యిప్పుడు ఏవంటావురా ?

కొండలు : ఏవంటామ్. పనిరోజుల్లోనన్నా కడుపునిండాకూడు తినేట్టు సెయ్యమంటాం.

ధర్మయ్య : ఓ...అయితే కూడుతినకండా నేజేస్తున్నారన్నమాట.

కొండలు : ఆఁ... అడుగుతారూ మాకూడు.

ధర్మయ్య : ఊఁ..... ఆవేళ అనుకుందెంతని ?

కొండలు : అడగండి ! దాసయ్యేగా పిలిసింది.

ధర్మయ్య : ఒరేయ్ దాసూ! ..... దాసూ !

దాసు : (తెరలో) ఆఁ... ఆఁ... (బైటకొచ్చి) ఏందండి ?

కొండయ్య : ఆయాల ఏవనుకున్నామియ్యా ?

దాసు : ఏయాలా ?

కొండలు : ఏయాలా ! బోల్లెయ్యను పిల్సిన్నాడియ్యా !

దాసు : ఏమనుకున్నాం ? నలుగురిలోపాటనిగదూ ?

కొండలు : ఓయ్! మొత్తాన్కి దొరగారి జీతగాణ్ణనిపిచ్చినవే ! చేను పసిబిడ్డ మాడల్లేవుందని సేనుమూల్ల కుంటని.

ధర్మయ్య : చేనుమూల్లగాక ఎక్కడుందోయ్ కుంట ?

కొండయ్య : వుంది. కుంటదగ్గరమడిశి చచ్చేట్టరిత్తే బోల్లేసే వాళ్లకినపడలా. మూలనుందంటమూల్ల. నేల్లన్నా గాక.

దాసు : ఎంతిత్తావంటన్నా రేం ?

కొండలు : అయిదిత్తారంట.

ధర్మయ్య : లా . పడబొడిశారని పదిస్తాలోయ్ !

దాసు : కట్టం తగిలిందంటన్నారుగా ! పారెయ్యండి ఒకటో రెండో ?

ధర్మయ్య : తుచ్. తుచ్. తుచ్. ఎంతతేలిగ్గా జెప్పావురా. పారెయ్. నిక్షేపంలా పారెయ్. ఒరేయ్ మూడ్నాల్లో రూపాయలచెట్టులేదురా పారెయ్యటానీకి...

దాసు : అదిగాదండీ నలుగురిలోపాటన్నా...

ధర్మయ్య : నలుగురిలో నాకొంతా. పొద్దుల్లనేస్తే నాపొలాల్లోకి రాందే బెత్తజరగదు.

కొండలు : నాలుగు పొలివేర్లా కావిల్లేందెన్నడుండి ?

ధర్మయ్య : అబ్బే సూరోదుల్తాకోయ్. వొరేయ్ దాసూ ! చెప్తున్నా, మీరు యకరంమేర తన్నుకుజచ్చినాసరె అయిదుకన్నా దమ్మిడీ ఎక్కువిచ్చేదిలేదు.

కొండలు : నీ జీతంలో దిగట్టవయ్యా ! సైరామాలోడా అంటే బండిపరం మీదేసుకుసచ్చాడంటా ! అంతా నీదేఅన్నట్టు సెప్పావుగా ఆయాల ?

దాసు : సేయించుకునే నాటిమాటలు యిచ్చేనాడుండకపోయె ! అంటే మళ్లీకోపాలు. సమ్మెలు కడతారంటెకట్టగూ ! (లోనికి వెళ్లాడు)

ధర్మయ్య : ఊఁ... కట్టించు, నువ్వూ కట్టించవోయ్ !

కొండలు : ఒకెదవ గట్టిచ్చేదేందుండి ? కడుపులో కాలేవోళ్లు సత్తారా ? యీవజాస చేసినచాకిరి దగ్గరబెట్టుకొని సంపుకుతింటుండారే ! మాకుమాత్రం కడుపునిండా తినాలని, వొంటినిండా గుడ్డకట్టుకోవాలని, మాబిడ్డలు సదువుకోవాలని.....

ధర్మయ్య : ఏందోయ్ నీవిసుకుడు! నేనిచ్చేదంతె! తీసుకుంటారా లేదా?

కొండలు : వుంచుకోండి! మీరే యింకోఅంత్రస్సేద్దురుగాని!

ధర్మయ్య : ఏరా ! కళ్లుపూడుకుపోతున్నాయా.

కొండలు : ఆఁ... మారాజుల మాన్నాల్లోతిని కళ్లూ కడుపు కానరాకుండా పోతండ్లై. (వెళ్లాడు)

శ్రీరంగం : (నవ్వుతూ) మూడుపుట్ల నల్ల పూసలూ ఒకేరేవున తెగా

లన్న బ్రహ్మాంగారి సూక్తికి మనవూళ్లోనే ప్రారంభోత్సంలావుంది.

ధర్మయ్య : కోతపరువొచ్చిందండి!

శ్రీరంగం : వచ్చినట్లేవుంది. (నోటుఅందిస్తాడు)

ధర్మయ్య : (నోటుతీసుకుంటూ) పూర్తి అయిందా?

శ్రీరంగం : పొల్లుపోకుండా.

ధర్మయ్య : (నోటు తేరిపారజూచి) వీళ్లెవరూ? సాక్షులు.

శ్రీరంగం : మొన్నజచ్చిన వెంకయ్యది, మనయింటిప్రక్క-లేడూ ఓయిరోగి కామయ్య, వాళ్లిద్దరివీ నేనే (చేశానని సైగ చేశాడు)

ధర్మయ్య : ఆఁ...

శ్రీరంగం : ఆఁ... కాలమొచ్చి చిక్కిందండీ లేడీ! యిరవై సంవత్సరాలనాటి కాగితాలు, శిరాలు, పట్టాపాస్తాంపులు అణాబిళ్లలు కావాలంటె రావాలి!

ధర్మయ్య : వీడువందలే అన్నట్టుగుర్తు.

శ్రీరంగం : దానిదేముంది? అంకెలపట్టు ఒకటి అక్షరాలపట్టు పది, కలిపితె పదిహేడువందలు అయినట్లేగదండి!

ధర్మయ్య : ఓరి నీ అసాధ్యంగూలా!

శ్రీరంగం : అంటె మనసోట్లకు ఒకప్రత్యేకతవుంటుందిలెండి. యిట్లాంటి అవసరాలు వస్తూంటాయనే కొంచెంకొంచెం ఖాళీలువుంచే వాస్తుంటాను. (యిద్దరూ నవ్వుతున్నారు)

ధర్మయ్య : మరి దీని ఫలితం?

శ్రీరంగం : చెప్తా.

ధర్మయ్య : చెప్పటం వినటంతో మనవుంటె గెల్చాంగదాని అరకలు సాగిస్తారేమో.

శ్రీరంగం : కొలుదాల్లేనా?

ధర్మయ్య : ఆఁ ...

శ్రీరంగం : సాగించనివ్వండి.

ధర్మయ్య : సాగించనివ్వండీ ?

శ్రీరంగం : అంతేనండి. మీకు లేవండి.

ధర్మయ్య : ఎక్కడికి ?

శ్రీరంగం : (ధర్మయ్య చెవులో ఏదో చెప్పాడు. తెరలో పాట)

ధర్మయ్య : ఆఁ ...?

శ్రీరంగం : ఆఁ ...!

(యిద్దరూ నవ్వుకున్నారు. యింట్లోకెళ్లారు. శ్రీరంగం కాగితాలకట్ట తోను, ధర్మయ్య పైసుల్లో కోటునేసుకొని బైటికి వెళ్ళిపోయారు. యిది జరుగుతూవుండగా పాట పూర్తి అవుతుంది. తెరపడుతుంది.)

– పాట –

నీతివాక్యము లాడకుర – జీవా !
నీ నిజంబేదో
నిదర్శమేలొక్కని కనర నిజశోధ !
నీతులను వల్లించి నెత్తిన
చేతులిడి నిసుపేదసాదల
బాధలకు బంధించుటది – నీ
బ్రతుకుదెరువుకు బంధికాన ! నీ॥

రొక్కముందని మిడిసిపడతావా ?
భోగాలగని – వా
పైక్కి జగతిని ధిక్కరించేవా ?
మిట్టిపడి కాలాహిచీమలు
చుట్టబడి నశియించినట్టులు

నిశ్శ-ముగ చిక్కు-లకు చిక్కి-
సుశ్శెక్కి-దవు నిశ్శ-కురా - కుక్కా- నీ॥
నాది నాదని వాదులాడేవా
నీ పాడెవెంటా
మంచినెంచి పంచుకొనిపోవా
ఇందుగల నిక్షేప మెవరిది
అందరూ వెతకాలి శ్శమపడి
మంది మధ్యనె మంచిపుట్టును
అందమచశె అవతరించును నీ॥

—(తెర)—

vaaradhionline.com

2-వ రంగం

— అమరయ్యగారి యిల్లు —

(నులక మంచం, ఒకమూల్న మంచినీళ్లకొవ, యిత్తడి చెంబు రెండో మూల విడిసినగుడ్డలు, ఆమీదుగా దుప్పికొమ్ములు యారగట్టసామాను, ఆము దంసీసా తగిలించివుంటాయి. ఎదరగా లక్ష్మీపటం తగిలించివుంది. అమరయ్య నులకమంచం కాళ్లకట్టబిగిస్తూవుండగా తెరలేస్తుంది. వీరమ్మ బుట్టచంకసెట్టు కొని వీధిలోనుంచి వస్తూ)

వీరమ్మ : లేవూ, లేవూ, లేవూ, ఆరినీలేవు పాడుగాను. పూడ్సుకుపోయినలేవు.

అమరయ్య : ఏందీ ?

వీరమ్మ : ఎట్టా యీపూళ్లో కాపరంజేసేది ?

అమరయ్య : ఏందంటె ?

వీరమ్మ : ఏవుంది ?

అమరయ్య : ఏమిలేనిదానికి ఎంమకట్టా యీగలుబడ్డగొడ్డల్లే యిదిలిచ్చుకోటం.

వీరమ్మ : మనమూ జేత్తన్నాం సగుబాట్టమారి కాపరం.

అమరయ్య : ఓయ్ ఎక్కడన్నా సెట్టుదొక్కొచ్చావా ఏం! అసలు సంగతేందో జెప్పవేం ?

వీరమ్మ : ఏందయ్యా సెప్పేది. పొద్దుట్నుంచి కట్టినగడపల్లా గాలిత్తే గిద్దెడు కందిపప్పు పుట్టకపోయె నా మొకానికి.

అమరయ్య : (నవ్వి) ఏడిసినట్టుంది. యింకా ఏందోననుకుంటినే.

వీరమ్మ : నీ కట్ట నేవుంటది. వుప్పుతో తొమ్మిదీ వుంటేనే (యింట్లోకెళ్ళింది)

అమరయ్య : అదిగాదు నీ మేళాంపాడుగాను. నాలుకూళ్లరలు నావకాయ పిండొంటల్తో బోంచెయ్యటానికి- మనమేం

మారాజులమా? ఎద్దుముడ్డి పొడుసుకునేవోళ్లకి మన కెట్టా కుదురుద్ది.

వీరమ్మ : అయ్యోరామ. ఆగుగాలం అరవశాకిరిజేత్తంటే కూట్లో కూకా రాకన్నా వుండొద్దు.

అమరయ్య : ఆఁ ... లేనికూర లెక్కడ్డుంచొత్తే. కారమో గిడ్డలోసరిపెట్టుకుపోక.నీలో పాలో కాసినిబక్క-నీలుండెగా.

వీరమ్మ : పొద్దున్నె ఆ మాతల్లి ఏమంటా కందిపప్పులేవందో కాసిసిచ్చే ఆ బర్రెకూడా యీ పూకెు తన్నింది.

అమరయ్య : దానికేమొచ్చింది.

వీరమ్మ : గుప్పెడు ముట్టి గ్గుప్పెడు తవుడు దానిమొకానెయ్యక పోతిమి.

అమరయ్య : అయితే తవుడుకట్ట అయిపోయిందీ?

వీరమ్మ : యింకెన్నాళ్లొత్తది. మూడ్నెల్లొచ్చింది.

అమరయ్య : ఏమొచ్చిందో. ఏ యమ్మనోటిన్నా మా యిల్లు గడుత్తుందంటే మా యిల్లు గడుత్తుందంటారు.యిదేం పాడిజెయ్యటమోమరి.

వీరమ్మ : అంతో యింతో అయితే నేనెప్పుడూ లేదనుకో, అయ్యకి కొడుకిక్కి సంజబెట్టంగ ఎన్నిటికనొత్తదంటా? కాపరాలెట్టా గడుత్తాయయ్యా యిప్పూరం.

అమరయ్య : నీకన్నీ యిప్పూరాలె. ఎన్నిటికని జావను. కొడుకేమొకొమ్మనగొడ్డె తిరుగుతావుండె.

వీరమ్మ : యాడయ్యా నదువు మాన్పిందగ్గర్నుంచి ఏదోఒక పూట అరక్కల్లానే వుండాడా.

అమరయ్య : ఊఁ.....

వీరమ్మ : బడిమీద పదోఅయిదోవత్తే ముద్దరసుద్దిగా నీకే యిత్తన్నాడా.

అమరయ్య : యిత్తన్నాగ్గారే.

వీరమ్మ : బిడ్డ! వాడుమాత్రం పూరుకుంటుండెక్కడ. మయ్య మాటనిపిచ్చుకునే మడిశేనా ?

అమరయ్య : అయ్యో నువ్వు మురుసుకోవాల్సిందె.

వీరమ్మ : ఏం మురుసుకోక. మయ్యబుద్దెవురికుంది.

అమరయ్య : ఊహుఁ...

వీరమ్మ : మన్ని పువ్వుల్లో బెట్టి పూజిత్తాడో లేదో సూడు.

అమరయ్య : ఆఁ.....

వీరమ్మ : యిచ్చిందేవుడు సల్లంగా సూడాలెగాని. లోకానికి పేరుదేడూమయ్య.

అమరయ్య : బద్దరం.

వీరమ్మ : సాల్లే లేకిమాటలు; సరేగానీ యీవేడన్నా వాడికా రెండుగింజలు నెత్తినేసేదుందా. బిడ్డ బమ్మాళారల్లే తిరుగుతావుండాడు. వాణ్ణి జూసుకుంటె కడుపు పగిలి పోతావుంది.

అమరయ్య : ఏం జేస్తాంజెప్పు. ఎప్పుడూ తవ్వనూ పూడవనే సరిపోతావుండె. కుంటలు సెనువులూ పూడతన్నా యీ పాపిష్టి పొట్టలు పూడెనాగి కానరాకపోయె. రెండో ఎద్దును కొందావంటేనే.....

వీరమ్మ : ఎద్దూ! ఎందుకూ ఎద్దూ (అల్లాకాసాం పాట దూరంగా పాడుతూ ఫకీర్లు వస్తుంటారు. వాళ్లు దగ్గరకొచ్చినకొద్దీ అమరయ్య మాటలు పెద్దగా చెబుతుంటాడు)

అమరయ్య : ఏం ! రెండో ఎద్దుంచె బాడుగోబండలో యిల్లు జరుగుతూ వుంటుందా ! యీచిల్లరమల్లర కర్చులు ఎల్లిపోతంటయ్యా మనసొంత పొలంలో ఆ కాలు పొలంలో అయివేజుపెట్టి యాటా ఒక యకరంకొని అక్కడ పారేత్తే యీ యతలుండవుగా.

తెరలో } పాడిపంటల్ సల్గ్యుం డ్వాల అల్లాకెనాం.
ఫకీర్లు } తల్లిపిల్లల్ సల్గ్యుం డ్వాల అల్లాకెనాం.

అమరయ్య : యహే వుండండీ. ఏంగోల ఉఁ... ఉఁ...

వీరమ్మ : (యింట్లోకి వెళ్ళింది)

అమరయ్య : ఏమాటా యినపడకండా. నే నెరిగినాక ధర్మయ్య వండెకరాలు కొన్నాడు.

వీరమ్మ : (బిక్కం తెచ్చి పెట్టింది)

అమరయ్య : మనపనేమో రోజురోజుకి గోసిజాలక గోగునార కట్టుకున్నట్టు తగలబడతావుంది. ఎట్టోగట్టా ఆ రెండో ఎద్దును గొని ...

వీరమ్మ : వూరుకో వూరుకో. యీ పులుసుతో యీ ముద్ద పోతే అంతేచాలు. యిప్పటికే మోపుడు అప్పులతో తలమునిగివున్నాం. ఎందుకొడ్డి అప్పులపాలుజేత్తా.

అమరయ్య : యింకేం అప్పులుగాకుండా ఎలగబెట్టరాదూ అమ్మా కొడుకు ఎవుడొద్దన్నాడు. నాకోసమేనాయిదంతా.

వీరమ్మ : ఎవురికోసమైనా యింకేముందయ్యా. తట్టలోకావురం బుట్టలోకొచ్చే.

చలమయ్య : (వచ్చాడు) యీరమ్మగారూ బట్టలెయ్యండి.

వీరమ్మ : అయితె శలమయ్యా చీరదేకండా చేతులూపుకుంటూ వచ్చావే యియ్యాలా యిట్ట నేవుంచాలనా.

చలమయ్య : చావమంటారా ఏవండీ, మాపిచ్చి మొగముది ధర్మయ్యగారి గుడ్డల్లో వత్తే.

వీరమ్మ : వత్తే కావడానికి తీరలేదా దొరగారికి. ఎవురిదన్నా యింతపీలికొత్తే దండంకాపారబట్టి తీసికెళ్తావే. ముందు బోయి తీసుకురా.

చలమయ్య : ఆడుంటేనా లేందుండీ.

వీరమ్మ : లేకేవైద్దిరా యదవసచ్చినోడా.

చలమయ్య : ఆ దొరసానిగారా సీరిచ్చి సావగొన్నారంటుండీ.

వీరమ్మ : సావగొన్నారూ!ఆళ్ళకేం పొయ్యేకాలమొచ్చిందిరా.

అమరయ్య : (పొగాకు పొయదీస్తూ యిట్లోనుంచివస్తూ) ఆఁ... పొర పాటుపడ్డారేవోలే. లేకపోతే యీడే యక్కడన్నా పారేసి యీ దరువుకు తిరుక్కున్నాడో.

చలమయ్య : అదిగదీ.

వీరమ్మ : పెద్దోరుజేత్తే పొరపాటు. అదే మనబోటోళ్లమైతే లాగు లాగు అంటారు. పొయినట్టిగా సీరె.

అమరయ్య : లేకపోతే పాతసీరెకోసం బజారెక్కుతావాయేం?

వీరమ్మ : ఏం?

అమరయ్య : ఏఁ! పోయిన చీరె పోట్లాడితే వస్తదా?

వీరమ్మ : అంత లేకసత్తన్నారా?

అమరయ్య : పోనిస్తూ మనవేఁనంట అంతమాడిపోకావుంది.

వీరమ్మ : లే.

అమరయ్య : ఊఁ ... ...

వీరమ్మ : మూడు నోజుల్నుంచి పక్కసీరతో మురిగిసత్తావుంటే.

అమరయ్య : సచ్చావులె నోర్ మూద్దూ. ఏల్లొత్తన్నయ్, ఏం లాభం.

తెరలో } రేవల్లె వాడలో చెంచీతా.
చెంచులు } గోపమ్మ నీలాడె వైభామ.

వీరమ్మ : మాయగుంపుకి ఎక్కడిదీ సాలటంలా. (యింట్లోక్లాంది)

తెరలో } చిన్నారి ఆబాలా చెంచీతా.
చెంచులు } చిలకల్ల కొలికి వైభామ.
అందాల ఆబాల చెంచీతా
కుందాల తల్లీ వైభామ. (దూరంనుండి పాడుతూ మధ్యలో ఆపకండానే ఆఖరిచరణంతరవు వచ్చారు)

అమరయ్య : యిన్నాళ్లేవయ్యో, యిన్నాం యిన్నాం.

చెంచులు : (తెరలో) మహారాజులు, మహారాజులు.

అమరయ్య : ఆఁ... ఆఁ...అంతా మారాజులే. అడ్డగాడిదల్లే వుండారు. ఏదన్నాపనికి పోరాదురా. మాపాణాలు తియ్యకపోతే.

చెంచులు : ఒకపాతసీర దయసేయించండి.

అమరయ్య : సీరా. మాకుంది. మాకులేక మూడుమూసి ఆర తుకుతున్నాం.

వీరమ్మ : (బిక్షం తెచ్చిపెడుతూ) ఏడో పుట్టపగిలినట్టుంది మాయ బిచ్చగోళ్లు.

చలమయ్య : ఆమారాజేమారాజో వకరైలుకిరైలే దించిండంట గదండీ కుట్టోళ్లని బొట్టోళ్లని.

వీరమ్మ : ఆ మారాజుల మేడల్లోనే తోలకపొయ్యాడు.

చలమయ్య : అనుకుంటాంగాని యీరమ్మగారూ ఆరుఎంగిలి సేత్తో కాకినిదిలిత్తారా? లెవ్వనోకద్దనో మనపెయ్యాల్లిండే శారెడు నూకలు.

అమరయ్య : మీరేనంటావ్. బిచ్చగాళ్లని బతికిత్తావుంది.

చలమయ్య : మాకుందిబతుకు ... మరా మేరగింజలు కొలిపిచ్చరూ. కొలిపిచ్చండీ యింటో యిబ్బందిగావుంది.

అమరయ్య : ఊఁ... ఊఁ... కొలుద్దాం, కొలుద్దాం.

వీరమ్మ : కొలవండి. మాదాకవళంఅమ్మాంకె మాయింటాయ స్నీకెదుర్రాలేదా అన్నట్టుంది.

చలమయ్య : యింకెన్నాళ్లుంచుకుంటాకుండీ. మళ్లీ సాలుగూడా ఎల్తావుంకె.

అమరయ్య : యూడికీ ఎల్లదుగాని ఆగరా.

చలమయ్య : మాకుమాత్రం జరగొద్దా ఏవండీ.

అమరయ్య : జరగాల్లే లేనితిప్పలే.

చలమయ్య : ఎద్దుగట్టి యెగసాయంజేసే మీరే యిట్టాఅంకె మేంజేసేది కాపరాలేనండి. (మూలనున్న గుడ్డలు మడతపెట్టుకుంటున్నాడు)

అమరయ్య : అందరం ఏడిసేది అదేలేరా. సరుకమ్మంగానే సరిపెడతాలె. ఆగు.

చలమయ్య : యీరమ్మగారూ: మీ బట్టలెయ్యెండమ్మా.

వీరమ్మ: (బైటకొస్తూ) వున్నవక్కసీరా వాళ్ళఎదానకొడితివి. యింకేంసేసి. మద్దాలనేనే పిండేసుకుంటాలెపో. (లోనికెళ్ళింది)

శ్రీరంగం : (తెరలో) అమరయ్యా! అమరయ్యా.

అమరయ్య : ఎవుకో.

శ్రీరంగం : (వస్తూ) యిదేనటయ్యా మర్యాదా? మాటంటే చెల్లేట్టుండాలి; యిది నాలికయ్యా పీలిగ్గాదు.

అమరయ్య : ఏంపీలికా ఏందండీ.

శ్రీరంగం : యీవేడు మిరపకాయలూ, పుగాకు ధర్మయ్యగారి యింటికే తోల్తానన్నావా.

అమరయ్య : ఎవరూ! నేనా! అబ్బే, ఆయనగారుకూడా ఎప్పుడూ అన్నట్టులేదే.

శ్రీరంగం : అనాలటయ్య. ఆయన అడక్కముందేతోల్తే ఎంత మర్యాదగా వుండేది. మ్చ్. లోకిరం తెలియని మనుషులయ్యా.

అమరయ్య : పోనియ్ యిప్పుడు మించిపోయిందేవుందండీ. (మంచంవాల్చి) కూసోండి. తోల్తాంలెండి రేపుట మావట.

శ్రీరంగం : ఆ హాఁ హాఁ కుదరదు కుదరదు యీ రోజే .....

వీరమ్మ : (చీపురు కట్టతోవస్తూ) అయితే సీరంగంగారూ. యింకా ఎంతుందేవండి మాబాకీ.

శ్రీరంగం : వుంటుంది. షుమారు ఏడువందలపైచిలుకు.

వీరమ్మ : పొట్టల్నాయగట్టుకొని తీర్చేది తీసుత్తానేవుండాం. పెరిగేదిపెరుగుతానేవుంది. మేంయిచ్చినియన్ని ఎక్కడ తగలపడి పోయా యింకా ఏడొందలుండను.

శ్రీరంగం : యక్కడికీపోలా. చెల్లులకు చెల్లులు జమలకు జమలు అన్నీ వివరంగా వ్రాసి అట్టిపెట్టేవుంచా.

వీరమ్మ : మారాజు ఏవంటా యిచ్చాడో గుక్కలోకి గుక్కెడు గంజిజారిన పాపానబోలా.

శ్రీరంగం : తినేవాళ్ళ రాతమంచిదిగావద్దూ.

అమరయ్య : అవున్లేండి. బుద్దులు బాములేల్తావుంటె రాత గాడిదలు గాసిందని ఏందో.

శ్రీరంగం : అదీ అసలువిషయం.

వీరమ్మ : ఏందోనయ్యా అంతా గందరగోళంగావుంది.

అమరయ్య : నీకెందుకు నువ్వూరోక్కా నీమేళాం తగలేయ్యా.

వీరమ్మ : వూరుకోక వురిబోసుకుంటానా? నీయిట్టంవొచ్చినట్టే వూరేగుతుంటివిగా.

అమరయ్య : అదుగో అందుకే నోటిమీదగొట్టేది.

వీరమ్మ : మా తాత సంపాయిచ్చిందని నా బిడ్డ తినొచ్చేలకి, ఆగోరెడంతా లేకండాచేసేట్టున్నావు. నీ కాలుపొలం కట్టుకుపోను. పోయినంత పొడుగూ లోకులబొండలె పొడుగుజేత్తుంటివిగా. (ఏడుస్తూ యింటోకెళ్ళింది)

అమరయ్య : మాటకిముందు యీడవటంమాత్రం తెల్సు. నీ యేడువు తగలెయ్య. ఛీ.

శ్రీరంగం : ''తనమగడెంత ఆర్జనపరుడైన పొరుగు పుల్లమ్మ కాపురము మెచ్చు'' అన్నట్టు చస్తున్నామయ్యా!

ప్రసాద్ : (తెరలో. కిరి కిరి అనేమోత)

అమరయ్య : ఆయనెవరు?

ప్రసాద్ : (వస్తూ) నమస్కారం శ్రీరంగంగారూ! (చేతిలో ఫకీర్ల గిరకవుండును)

శ్రీరంగం : ఆఁ... ఆఁ... అదేమిటిరా అబ్బాయ్.

ప్రసాద్ : మా స్కూల్లో కుర్రాళ్లు చిత్రవేషాలు వేస్తున్నారు. అందుకు. (లోనికెళ్లాడు)

శ్రీరంగం : ఎందుకొచ్చిన వెర్రివేషాలురా అబ్బాయ్. యీ రోజుల్నిబట్టి ఏదోవిధంగా పదిడబ్బులు చేసుకున్నవాడే ఘనుడు. యిప్పుడుగాకపోతే యింకెప్పుడు నువ్వు సంపాదించేది. (ప్రసాదు లోపలినుండి బైటకొచ్చాడు)

అమరయ్య : ఆ మాకెందుకంటారు. (ప్రసాదు శ్రీరంగాన్ని తేరిపారజూస్తూ ఆయన చేతికర్ర తీసుకొని జూస్తుంటాడు)

శ్రీరంగం : ఖర్చంతా నే భరిస్తాను. కావలసినంత చదువుకో మంకు ధర్మయ్యగారిమాట కాదన్నావా ? ఎల్ల కాలం మీ నాయనకీ పోషకవుంటుందా ?

అమరయ్య : నేజచ్చిన తెల్లారి వూరికెగాలికిపోడండి.

శ్రీరంగం : యింకా నాలుగేళ్లు తంటాలుపడి ఏదోవిధంగా ఆ బి. యే. కాస్త పూర్తిజేసుంకు వుద్యోగంకూడా ఆయనే యిప్పించేవాడా.

అమరయ్య : ఒకవుద్దోగం ఏందండీ.

ప్రసాద్ : మూడూళ్లు రాసిచ్చేహాడు.

అమరయ్య : వూళ్లు రాసియ్యాలిరా. ఒకడి మొకంమీద తన్ని నట్టు బతకటానికి బాటజూపిస్తే జాలదు.

శ్రీరంగం : (నవ్వి) కుర్రతనం.

అమరయ్య : యింకా కుర్రతనం ఏందండీ. శేపొచ్చే ఏరు వాక్కి యిరవైలో పడతంకు.

ప్రసాద్ : ఏమిటండీ విజయవాడ విశేషాలు.

శ్రీరంగం : ఏమున్నయిరా అబ్బాయ్. ఆ చెరువేదో బాగు చేయించాలని ...

ప్రసాద్ : **విజయవాడ** వెళ్లారు ! (శ్రీరంగం చేతికుర్ర మంచమునకు ఆనించుతాడు)

శ్రీరంగం : ఆఁ ... (నవ్వాడు)

ప్రసాద్ : (వెక్కిరింపుగా నవ్వాడు)

శ్రీరంగం : ఏదో పర్మిషన్ తీసుకోవాలిగా.

అమరయ్య : అవున్లెండి. ఏ చెరువండీ వూరచెరువా ?

శ్రీరంగం : కాదూ. ఆఁ... గట్టు పక్కచెరువు.

ప్రసాద్ : ఆ చెరువు పల్లెకూలీలు దున్నుకుంటున్నారుగా ?

శ్రీరంగం : దున్నుతారు. దున్నుతారు. చెప్పులూ దున్నుతారూ రేపు యిళ్లూ దున్నుతారు.

ప్రసాద్ : నోరున్న మహారాజు లేచెరువులైనా దున్నుకోవచ్చు బ్రతకలేనివాడు పనికిరాని చెరువైనా దున్నుకోగూడదు. హుఁ...

శ్రీరంగం : పనికిరాక పోవడమేం ? హుఁ... ఎన్ని జీవరాసులు బ్రతుకుతున్నాయ్ ''ఆత్మవత్సర్వభూతాని''

అమరయ్య : కాదుమరి.

శ్రీరంగం : వెళ్లొస్తా అమరయ్యా !

అమరయ్య : ఊఁ... ఊఁ... పదండి.

శ్రీరంగం : మరీ... ఆయనకేం జెప్పమన్నట్టూ.

అమరయ్య : చెప్పేదేముంది. తోల్తాం అన్నాగా. తోల్తాంలెండి. మాటకొకటా రాండా.

శ్రీరంగం : ఆఁ... ఆ... (ప్రసాదును కోరచూపులు చూచుచుంటూ వెళతాడు)

ప్రసాద్ : (శ్రీరంగం వెళ్లినవైపు చూస్తూ, తిరిగి) ఏమిటినాన్నా తోలేది.

అమరయ్య : ఆఁ... యీ ఏటిపంట.

ప్రసాద్ : ఎక్కడికి.

అమరయ్య : ధర్మయ్యగారింటికి.

ప్రసాద్ : ఎందుకూ ?

అమరయ్య : ఆఁ... కాస్తబాకీ తగలబడిగా.

ప్రసాద్ : వుంచె ?

అమరయ్య : వుంచే !

ప్రసాద్ : సరుకుతోలటం ఎందుకూ అమ్మి డబ్బే యివ్వొచ్చుగా.

అమరయ్య : ఏంతోల్తే. ఆయ నేంతింటా డా మిరపకాయలూ, పుగాకు.

ప్రసాద్ : అయితె మిరపకాయలూ పుగాకూ్కడా తోలాలన్న మాట ?

అమరయ్య : ఏంరాతోల్తే. ధరొచ్చినప్పుడు అమ్మి తనకు రావలసింది చెల్లుబెట్టుకొని మిగిలింది యియ్యడూ.

ప్రసాద్ : ఆపనిమనమేఁ చేద్దాముతె పిల్లన్న మ్మి సరుకుతోలటం అంతమంచిదిగాదు.

అమరయ్య : ఆఁ!... సాటోడ్ణి నమ్మక కూటికిలేని పక్కిరెదవల్ని నమ్మితె తింటాం... రెండుసేతుల్తో.

ప్రసాద్ : అలా అనుకున్నా పిల్లెట్టా మనసాటాళ్లవుతారో.

అమరయ్య : ఏమోయ్ కాక కూటికిపేదనైతె కులానికి పేదవయ్యావా ?

ప్రసాద్ : కులంలేదు గిలంలేదు. యీ రోజుల్లో పొలంవున్న వాడే మహారాజు.

అమరయ్య : ఊఁ... ఎవుడికుండే మారాజుతనం వాడికేవుంది లెనోయ్.

వీరమ్మ : (లోపలనుండి వస్తూ) పోరునట్టం పొందులాభం అని రోజు యేందిరా యీ గోల ఎట్టోగట్టా తగలెట్టుకోనియ్.రా. కూడుతిందుగాని.

ప్రసాద్ : ఏమిటమ్మా! నువ్వూ అట్లాగే అంటావ్ చేయి జారింతరువాతి అనుకుంటె ఏంలాభం వుండేజాగ్రత్తేదో ముందేవుండాలిగాని.

అమరయ్య : మూలావ్ జాగర్తగల్లోడివి బయల్దేరావులేవోయ్.

ప్రసాద్ : నువ్వేమైనాఅను. గరుకుమాత్రం హోలటాన్కి-వీల్లేదు.

అమరయ్య : యీల్లేదూ? నీపెత్తనం ఏందోయ్ బోడిపెత్తనం హోలేహోలేదె.

ప్రసాద్ : మంచిగ్గాదు. అంతా తలపట్లు పట్టుకొని చావటాని కొచ్చినట్టుంది.

అమరయ్య : సావండిరా. అంతా కట్టకట్టుకుని దేంటోనన్నా దూకిసావండి. అంతెగాని మాటపొరపాటు రావటాన్కి-యీల్లేదు. మడిసిజచ్చినా మాటజావదు.

ప్రసాద్ : యిట్టాఅనే గంసారాన్నీ కాడికి దెచ్చావ్.

అమరయ్య : ఏమన్నాన్?

ప్రసాద్ : యిక దేం వీల్లేదు.

అమరయ్య : యీల్లేదూ! యీల్లేదంటరా? యింతకాడికొచ్చా (ప్రసాదు మీదకెళుతున్నాడు.)

వీరమ్మ : బిడ్డ వాడిమాట కాదంటంఎందుకు? (యిద్దరిమధ్య కొచ్చింది)

అమరయ్య : ఏంది వాడిమాటా నీమాటా (ప్రసాదు మీదికి ఎత్తిన చెయ్యి వీరమ్మ నెత్తిన పడింది.)

ప్రసాద్ : నాన్నా!

(తీవ్రంగా గదిమాడు. వీరమ్మ ఏడుస్తూ లోనికెళ్ళింది. తల్లివైపు అలాగేజూచి మరల తండ్రినిజూచాడు అమరయ్య యికఅక్కడ వుండలేక పోయాడు. చరచరా వీధిలోకెళ్ళాడు)

(అలాగే విచారంతో మంచంమీద చతికిలపడ్డాడు. యింతలో కాంత అడ్డవొడిలో పూలుపేసుకొని వీరమ్మతో తలదువ్వించుకొనుటకు కాబోలు వుషారుగా వచ్చింది. ప్రసాదును చూచేప్పటికి సంతోషం మాయమైంది. ఏమిటబ్బాయిట్లావున్నాడనే తటపటాయింపుతో నెమ్మదిగా లోనికెళ్ళింది.)

జ్ఞానయ్య : (తెరలోపాట)

నిజముకల్లౌతుంది. కల్లనిజమౌతుంది.
నిజము నిలకడమీదె తెలియాలి బ్రహ్మయ్య
శివగోవింద గోవింద-హరి
భజగోవింద గోవింద.

వర్ణభేదాలన్ని వలికిపాతాళాయి
వక్కటై ప్రజలంత వర్ధిల్లు బ్రహ్మయ్య ॥శివ॥
వర్ణధర్మాలన్ని వర్జింప బడతాయి
ధర్మ సూత్రాలన్ని తారుమారౌతాయి ॥శివ॥

(బైటకొచ్చి) అమ్మా! యీరమ్మతల్లీ!

ప్రసాద్ : రా తాతా!

జ్ఞానయ్య : నువ్వా బాబూ?

ప్రసాద్ : రా. కూర్చోతాతా.

జ్ఞానయ్య : (వచ్చి కూర్చుంటూ) కూర్చుంటె ఎట్లాగయ్యా! ఏలవట్టున ఆ యిల్లూ ఆ యిల్లూ తిరగొద్దూ. ఏం బాబూ అట్లావున్నా.?

ప్రసాద్ : ఏం లేదు.

జ్ఞానయ్య : ఏం?

ప్రసాద్ : మనస్సేం బాగలేదు తాతా. ఏదన్నా ...

జ్ఞానయ్య : మంచిశాస్త్రం జెప్పనా?

ప్రసాద్ : కాదు. మంచిపాటపాడు.

జ్ఞానయ్య : పాటా (నవ్వి స్మృతిసరిజేసుకొని గొంతు మిళితంజేసి)

- పాట -

జన్మ ఒకసారె లభియించురన్నా
దాని సన్మార్గమందనుభవించుమోరన్నా

కామాంధకారమున కాలుదువ్వుచునుండు
కాలుదువ్వకమునుపె కనిపెట్టియుండు
చెవలాత్మ చెయిజారి చెదరిమేయుచునుండు
చెదరిమేయకమునుపే కుదరబట్టుండూ
జ్ఞానభాండము తరచు తరిగిపోవుచునుండు
తరిగిపోవకమునుపే తిరిగి నింపుచునుండూ.

కొండయ్య : (వస్తూ) ఓరి నీ కొంపలు గుల్లగాను. తిరిగి తిరిగి కాళ్లరిగిపోవడం కనపడిందిగాని సోలెడు గింజలిచ్చే మారాజు కనపడ్డాడే –.

ప్రసాద్ : ఏం? ఏమన్నారు?

కొండయ్య : ఏమంటారు. తలకిమాసెడిత్తాం. మేంబిలిసినప్పుడు వన్లోకిరావాలన్నారు.

ప్రసాద్ : పనిరోజుల్లోనూ ఆ మాసెడేనా?

జ్ఞానయ్య : మాసెడుకాక గోసెడిత్తారాబాబూ!

ప్రసాద్ : అవున్లే యేరోజుకారోజు వాళ్ళగడప కావలికాయాలిగా? రెండోపూటకి మిగిలేట్టిస్తారా?

కొండయ్య : అందరేవోగానీ, పెదకాపుగారన్నదె బెమ్మాండంగావుందండీ! ముందలేడబ్బిచ్చినందుకు యెకరం తోట నాకేసేట్టూ, రూపాయికి అణావడ్డీయంట, వొడ్డీ ముందే మినాయించుకుంటారంట. కొంపలు తాకట్టు పెట్టి తలా పాతికెత్తుకెల్లమన్నాడుండీ. ఏడాదెల్లాలికి యియ్యకపోతే, తాకట్టుకీ వాకట్టుకీ సెల్లు.

జానయ్య : ఓరి నీ యన్నాయం పాడుగాను.

ప్రసాద్ : తెచ్చుకోకపోయారుమరి.

జ్ఞానయ్య : ఎనకింత పావం లేదు బాబూ ! ఆ రోజుల్లో రైతులు పనోళ్ళందరికీ మేకలిచ్చేవాళ్ళు. నేలో రైతు కైలుజేత్తా వుంటే, పనోళ్లంతా కోడెగాలాడుతూ పచ్చపచ్చంగ కల్లాంసుట్టూ మూగేవాళ్లు.

ప్రసాద్ : ఇప్పుడు మాత్రం మూగటంలా తాతా !

కొండయ్య : ఏంది బాబూ మూగేది ? జోరీగలా ?

జ్ఞానయ్య : కుండలిచ్చిన కుమ్మరి, గుడ్డలిచ్చిన మాల, ఒక రేం టిలే, పనోళ్ళందుకే కల్లంలో గింజలు కల్లంలోనే కన్న తల్లి యే బిడ్డను యెలా చూసుకుంటుందో అలాగే చూచి తలా చారెడుపంచి, తానూ చారెడుంచుకొనే వాడు ఆసామి. ఆ రోజులేవయిపోయాయి బాబూ ?

కొండయ్య : అది సత్తేకాలంలేవే ! ఇప్పుడంతా యెంపలచెట్లకి నిచ్చెన్లేత్తున్నారు.

దాసు : (వొస్తూనే) ఎద్దులూసుకున్నా మేపూసుకోడానికివ్వల్లేదు. డబ్బుయ్యాలచొచ్చేలకి అన్నీ పేచీలే.

ప్రసాద్ : ఏవిటి దాసూ ! (అంతా లేచారు)

దాసు : వంచిన్నడుమెత్తకుండా చాకిరీ సేయించుకుంటారు...

జ్ఞానయ్య : ఏందయ్యా ?

దాసు : ఏవేందే ? సేసిన శాకిరి నాగాలకింద సెల్లిపోతావుంటే, మీరు సెప్పండి పెసాదంగారూ యిూనాయం. వూరంతా అమాసలకీ పెద్దపండగలకీ సెలవలిత్తన్నారా లేదా ?

ప్రసాద్ : ఊఁ.

దాసు : ఈయనీడంట లుదేందో మరి.

ప్రసాద్ : ఇయ్యకపోతే ఆయనేసికొక్కా. యెక్కడైన చెయ్యని చాకిరొస్తుందా ?

దాసు : ఇంకోచోటకి పోనీయండే.

జ్ఞానయ్య : ఏవంటాడు?

దాసు : ఏవంటాడు. రెండువందలకిపైన దమ్మిడీయడంట. సెలవలు గిలవలు వప్పుకోడంట. నాగ్గిట్టదుబాబూ నే పోతా సంటే, నా బాకీ నాగ్గట్టి పొమ్మంటుండె. ఆ బాకీజావ. యిద్దరం యిడబడిసేత్తావుండా, యెప్పటికప్పుడు ఆ వంద మిగుల్తా నేవుండే. యట్టాగండీ సచ్చేది!

(తెరలో చాటింపు)

గమత్తవయినవారికి తేలీయజెప్పే దేవనగా ధర్మయ్య గారి పొలాల్లో యెవురూ అరకలు కట్టగూడదహో!

(ఈ చాటింపు విని అందరూ పకపక మొహాలొకరు చూసుకున్నారు)

ప్రసాద్ : పంతులు విజయవాడ పేరెత్తగానేబెదిరిపోయాడేమో అనుకున్నా ... ఊఁ

కొండయ్య : ఎవురు?

ప్రసాద్ : ఇంకెవురు శ్రీరంగం!

జ్ఞానయ్య : బాబూ! ఆకేసింకా తెగలేదాయేంటి?

ప్రసాద్ : తెగనిస్తేగా!

జ్ఞానయ్య : హుఁ! కాలికేత్తే మెడకీ, మెడకేత్తే కాలికీ యాత్తుంటే... యింకేం తెగిస త్తదిలే.

ప్రసాద్ : వాళ్ళకాజబ్బు మొదటినుంచీ వున్నదేగా తాతా!

కొండయ్య : అసలుమన్లోమనకి ఏమాటకలిసి చచ్చిందెక్కడుండీ. ఆయనగారిని యేవంటేయేం పెవాదమోనసి యెవుడు కాడు వొంగొంగి దండాలుపెడతుండ్రి.

జ్ఞానయ్య : చెయ్యెత్తి మొక్కితే చేతులునరికినట్టు జేత్తండాడు మారాజు.

ప్రసాద్ : ఊఁ..! స్టేఆర్డరు తెచ్చారన్నమాట.

కొండయ్య : అంటే యేందిబాబూ ?

ప్రసాద్ : ఏవుందీ ! కేసు అటోయిటో తేలేదాకా యెవ్వరూ అరకలు కట్టకూడదని.

కొండయ్య : అయితే పోయినంతపాడుగూ యీ పాపాలబండి యిట్టా సాగిపోవల్సిందేనేముండీ ?

దాసు : ఆఁ, నీతోటల్డబ్బు యెగేత్తే నువ్వేంజేశా? నాజీతం యిరగ్గోస్తే నేనేంజేశా? అంతేవారూ!

కొండయ్య : ఛూ! ఏవిండీ యీబతుకు బతక్కపోతే. మొగబిడ్డ పుట్టి సచ్చాడన్నా అదీ ఒక పేరేనుండీ!

ప్రసాద్ : కొండయ్యన్నా అరిటాకు సామెతగా వున్నాం. ఈ చాటింపువిని రైతులకు నడుములు విరిగిపోయుంటై.

జ్ఞానయ్య : రైతులేందిబాబూ ! ఆమారాజు ఆపాలవంతా అట్టా పాడుపెడితే యింకా యేంవైనావుందా వూరి బతుకు.

కొండయ్య : యహె. పదండి సీరపోతులు గుక్కకొనేకంటే బొంత తగలేసిందిమేలు.

ప్రసాద్ : పోదాం. యీపాటికి రైతులంతా రచ్చబండదగ్గిర చేరుంటారు. మీరెళ్లి మీవాళ్లందర్నీ కలుపుకురండి. అందరం కలిసి మంచీచెడ్డా వివరంగా మాట్లాడుకుందాం. ఏదోఒకటి తేల్చేద్దాం. (కొండయ్యబుజంమీద చెయ్యివేసి) ఏవంటా ?

అమరయ్య : (వస్తూ) ఏవోయ్ కొండలూ ! బొత్తిగా కుడిచెయ్యి యెడమచెయ్యి లేకుండాబోయినట్టుందీ ?

ప్రసాద్ : గరేలే పదండి. (అందరూ వెళ్లారు)

అమరయ్య : నువ్వెళ్ళడికిరా? (ప్రసాదు ఆగాడు)

ప్రసాద్ : మనాళ్ళతో మాట్లాడుదామని.

అమరయ్య : ఏంది నువు మాట్లాడేది?

ప్రసాద్ : ఏదంటే! విన్లేదా చాటింపు.

అమరయ్య : యింటే?

ప్రసాద్ : ఆ విషయమే మాట్లాడుదామని.

అమరయ్య : ఏం? వాళ్లు మాట్లాడుకోలేరా? చెప్పేవాళ్లులేక చెడిపోయారని. నీ కెందుకురా?

ప్రసాద్ : అదేమిటీ? మన పొలంమాత్రం పోదూ?

అమరయ్య : ఆ సంగతి నాకూ తెలుసు. అందుకేమ్ద్దిపనం జాగర్తత్తచేసుకోవాలనేది. వూరందరితో బెట్టుకుంటే ఒకందాసరాదు.

ప్రసాద్ : ఊఁ!

అమరయ్య : ఎవుడిమాట యెవుడికేట్టుంది. నీముందు నీమాట, నాముందు నామాట, మడిసిముందు మడిసిమాట మాట్లాడే మాయదారి కాలమైపోయెనే. యింకెప్పుడ్రా నీకు తెల్సేదీ?

ప్రసాద్ : తెలియందేవుంచినాన్నా. పది పధ్నాలుగు సంవత్సరాలనుంచీ పోళ్లూ నీళ్లూ దున్ని ...

అమరయ్య : దున్ని తేవంటా? ఈ గోజు ఆయనపొలం ఆయన దున్నుకుంటానంటున్నాడు.

ప్రసాద్ : ఆయనిష్టమేనా?

అమరయ్య : ఏందది? ఆయనిష్టంకాక నీ యిష్టవా?

ప్రసాద్ : పండిచేవాళ్లిష్టమేంలేదా ? ఏచేను ఏమూలుందో తెలియదు. మే డెటుపట్టుకోవాల్నో తెలియదు. దున్నుతాడంట దున్నటం. అయినకున్న మాత్రం హక్కు మనకులేదేం ?

అమరయ్య : వుంటే అయ్యన్నీ వాళ్లూ వాళ్లూ తేల్చుకుంటారులే. కూట్లో రాయితీసుకోలేనోళ్ళం మనకొద్దు.

ప్రసాద్ : వాళ్లెవరూ ?

అమరయ్య : ఎవురా ? కవులుజేసే ఆసాఁవులు.

ప్రసాద్ : మనం కాదా ?

అమరయ్య : అవునో కాదో, ఏందిరా ! పీడ్రసవాళ్లు. మన కూడదని చెబుతుంటే యినవేం ?

ప్రసాద్ : కూడదని కూర్చుంటే కూటికీ గుడ్డకీ మూడిచావటఁవే జరిగేది.

అమరయ్య : ఊఁ! చచ్చేవాళ్లని బతికిత్తాడీయన.

ప్రసాద్ : ఎవణ్ణెవడూ బ్రతికించేవాడు లేడు.

అమరయ్య : అందుకే యెవడిబతుకాడు దేవులాడుకోవాలనేది.

ప్రసాద్ : ఇప్పటిదాకా దేవులాడుకుంటుందదేగా ? దేవులాడుకుని దేవులాడుకుని యీస్థితికొచ్చాం.

అమరయ్య : ఏఁవో ?

ప్రసాద్ : కనవడ్డంలే. ఏవైఁనా వూరందరిదీ యేదారో మస్తీ అదేదారి.

అమరయ్య : అదేవొద్దంటున్నా.

ప్రసాద్ : ఒద్దాన్నాకద్దన్నా నలుగురితోపాటు నడవాల్సిందే.

అమరయ్య : ఇదిగో చెప్తున్నా. బాగా ఆలోచించుకో. కొంప మీదికేదైనా తెచ్చిపెట్టావో. నాగడవ తొక్కటానికి యీలుండదు. ఆఁ !

ప్రసాద్ : సరేలే. (చరచరా వెళ్లాడు)

అమరయ్య : ఆఁ! ఏందాపోవటం. పోతావంట్రా ? ఏవిఁరో ? ఒగే అబ్బాయ్!..... ఆఁ. సరేపో. (యింట్లోకి వెళుతున్నాడు)

(తెర)

vaaradhionline.com

3_వ రంగం

— ధర్మయ్యగారి యిల్లు —

(అంతా వెనుకటిమాదిరిగానేవుంది. ధర్మయ్య తుపాకిని తుడుస్తూవుండగా, శాంత అడ్డవోడిగా రెండుపాక్షాలు నేసుకొని వైటనుండి యింట్లోకి వెళుతూంది.)

ధర్మయ్య : ఏమిలే అది ?

శాంత : (నవ్వింది)

ధర్మయ్య : నవ్వుతావేమే ! పిచ్చిముండ.

శాంత : మసాలాదినుసులు బాబుగారు.

ధర్మయ్య : సరేగాని, అవక్కడబెట్టి అమరయ్యగారియింటికి వెళ్లి ఎవరెవరున్నారోచూచి త్వరగారా.

శాంత : ఏందోసండి వూరంతా గందరగోళంగావుంది. యింకెవుర్నన్నా పంపించండి.

ధర్మయ్య : ఊఁ ...

శాంత : (యింట్లోకెళుతూంది)

ధర్మయ్య : శాంతా! చూడూ. చింతచేనుకెళ్లి మీ అన్నయ్యకి అన్నంయిచ్చి అక్కడేంజరుగుతూందో చూచిరా.

శాంత : (లోనికి వెళ్ళింది)

పసాద్
కొండయ్య } (ప్రవేశం) నమస్కారమండి.

ధర్మయ్య : (యిటు చూచాడు)

పసాద్ : ధర్మయ్యగారూ !

ధర్మయ్య : (తనపనిలో తానున్నాడు)

పసాద్ : మీతో మాట్లాడ్డానికి ...

ధర్మయ్య : (మరచురా చూచాడు)

ప్రసాద్ : వైతులంతా పంపితె వచ్చామండి.

ధర్మయ్య : ఊఁ ...

ప్రసాద్ : ఆపొలంఎవ్వరూదున్నటానికిపీల్లేదనిఆర్డరుతీసుకొస్తిరి.

ధర్మయ్య : ఏం?

ప్రసాద్ : మీరే ఆలోచించండి.

ధర్మయ్య : అక్కర్లేదు.

ప్రసాద్ : పోనీ మీకు న్యాయంగావుందా?

ధర్మయ్య : లేదు.

ప్రసాద్ : తక్షణంలో యీ ఆర్డరు తీసుకొస్తిరి. బలాలుగట్టి బలపర్చిన పొలాలు బీళ్లయిపోతావుండె.

ధర్మయ్య : ఎందుకుపోవు.

ప్రసాద్ : బంగారంవంటి పొలం.

ధర్మయ్య : అందుకే మీరు పాడుబెట్టినా...

ప్రసాద్ : పండించుకుతిసలేక పాడుబెట్టామంటారా ధర్మయ్య గారూ! యీ మూడుసంవత్సరాలనుండి గొడ్డుమేతకి తిండిగింజకి మేం పడే అగచాట్లు ఎవరితో చెప్పుకోం ముసలి ముతక పిల్లాజల్లావున్న కొంపలు దినవస్తులె వుంటున్నాయ్.

ధర్మయ్య : పాపం!

ప్రసాద్ : పాపంలేదు. పుణ్యంలేదు.

ధర్మయ్య : ఏం లేకపోవటమేం? నాపొలం నే సాగుజేసుకోవట మంటె ఏమిటి? మీనోటికాడకూడు బోర్లదోయటమె గదూ!

కొండయ్య : తప్పురుగారికి తెలియందేవుందిలెండి.

ధర్మయ్య : కొళ్లు తగ్గించమనటం బకాయిలు రద్దుచేయమనటం అధికవడ్డీలని కూలని గోంగూరని అలగాజనాన్ని నామీద కెగదోలటం న్యాయం ధర్మం. ఏం?

ప్రసాద్ : బొత్తిగా పండని సంవత్సరాల్లో అడుగుతున్నామండి బకాయిలు రద్దుచేయండి అని.

ధర్మయ్య : ఏం? ఎందుకని?

ప్రసాద్ : పండంది ఎక్కడదెచ్చిస్తాం చెప్పండి. పండిన సంవత్సరాల్లో దమ్మిడీలతోసహా యిస్తూనె వున్నామా.

ధర్మయ్య : ఏం? ధర్మం యిస్తున్నారా?

ప్రసాద్ : మాటకోసం. మిమ్మల్ని మాకెందుకండి. మా రెక్కలకష్టం మాకు దక్కితెచాలు.

ధర్మయ్య : మీ రెక్కలకష్టం మాకెందుకండి. మాకివ్వవలసింది మాకిస్తేచాలు..... ఏం? పండకపోతే బకాయిలు రద్దుచేయమనే న్యాయస్తులూ పుట్లకుపుట్లు పండిన సంవత్సరాల్లో పూచికపుల్లంతైనా అదసం యివ్వరేం? అందుకు మీన్యాయం అంగీకరించదుకాబోలు. ఏం?

ప్రసాద్ : అట్లా అనుకున్నా మేం వేసిన మేడలూ మిద్దెలు పోగుపోసిన డబ్బూ దసకం ఏవండి. గట్టిగా గాలివీస్తే తలదాచుకోటానికి వీలుగా వొక్క కొంపుందేమో చెప్పండి. ఎవడు తనకోసంతాను బ్రతుకుతున్నాడో చెప్పండి. మేమూ వుంటున్నాం; చచ్చేచావూ బ్రతికే బ్రతుకూ తెలియకండా.

ధర్మయ్య : మీరు చస్తున్నారో బ్రతుకుతున్నారో అదంతా నాకనవసరం. నాకక్కవలసింది ఆ పొలం.

ప్రసాద్ : కావచ్చు. (కళ్లెర్రిబడ్డాయి)

ధర్మయ్య : ఓ ... అయితె వెళ్లొచ్చు.
కొండయ్య : యింతకీ ఏందేలిసట్టుండీ?
ధర్మయ్య : ఏం తేల్చటానికొచ్చావోయ్ ?
కొండయ్య : వూళ్లో యిల్లూలేదు. పొలంలో సేనూలేదూ. నేం దేల్చేదేంవుందిలెండి. తేలేనాటి కథతేలిద్ది.
ధర్మయ్య : ఊఁ ... కానివ్వండీ.
పసాద్ : ధర్మయ్యగారూ! పండంటి గ్రామాన్ని ఎందుకు పాడుజేసుకోవటం చెప్పండీ.
ధర్మయ్య : ఆఁ ... అదే నేనూ అనేది.
పసాద్ : ఊఁ ... రాజీలేదంటారా?
ధర్మయ్య : ఏం? అరకల కడ్డంవస్తారా?
పసాద్ : ఎవరూ ఆ పొలం దున్నటానికివీల్లేదని ఆర్డరు తెచ్చిందీమీరే కోర్టులో వ్యవహారం కోర్టులోనేవుంది. మళ్ళీ అరకలు కట్టించిందీమీరే. ఏంచెప్పమంటారు.
ధర్మయ్య : మీరుచెప్పేదేంటిరా.అనాదినుంచి ఆ పొలంమాది.
పసాద్ : అట్లా అనుకుంటె ఆదిలో అందరిది. జనం అంతా బ్రతకటానికి ప్రకృతికల్పించిన సిక్కోపాల్లో భూమిఒకటి. అతిప్రధానమైందిగూడా. ప్రకృతిశిద్ధంగా మీకేవిధమైన ప్రత్యేకాధికారాలులేవు.
ధర్మయ్య : వున్నాయ్.
పసాద్ : అబద్దం. పచ్చి అబద్దం.
ధర్మయ్య : దానదమన వినిమయవిక్రయాలతో పుత్రపౌత్ర పర్యంతం అనుభవించమని న్యాయచట్టం యీ నిముషం వరకు అంగీకరిస్తూ నేవుంది. అంగీకరించటమేగాదోయ్. పవర్నామాగూడా యిచ్చింది.

ప్రసాద్ : కనకన పనిజేసేవాళ్లు మన్ను మేసి పోతున్నారు.

ధర్మయ్య : అయితె న్యాయచట్టాన్ని చేతనైతె ప్రభుత్వాన్నే మార్చుకోండి.

ప్రసాద్ : అందాకా అరకలు వూళ్లోకి తోలించుకురారన్న మాట.

ధర్మయ్య : వీల్లేదు.

ప్రసాద్ : వీల్లేదూ?

ధర్మయ్య : వీల్లేదు!

ప్రసాద్ : వీల్లేదు. స్టే, ఆర్డరుతో అరకలు కట్టించటానికివీల్లేదు.

ధర్మయ్య : వీల్లేదని చెప్పటానికి మీరెవర్రా. నాపొలం నా యిష్టమైతె దున్నిస్తాను కష్టమనుకుంటె బీడుపెట్టిస్తాను. మీరెవర్రా అడగటానికి. యీరోజునుంచి ఎవడైనా పొలంలో కాలుపెట్టాడా నరికిపోగులేయిస్తాను. మీరా డిందాట పాడిందిపాటగావుందా? ముండేల్లందనుకున్నార్రా. వూరుబారు సర్వనాశనం అయినాసరె వూళ్లోకి అరకలురావు. వెళ్లండి.

కొండయ్య : రాండీ. చెరుకా బెల్లంబెట్టవే అంటేపెట్టుద్దేంటి.

ధర్మయ్య : పల్లురాల్తాయి.

ప్రసాద్ : అదీచూస్తాం. కొలుదారీచట్టం వస్తుందనగానె స్వాంత సాగంటూ మాగొంతులు గొయ్యబోతున్నావు. వూరు నుకాదన్ను వ్వెళ్ళడరకలు కట్టిస్తావో అదీచూస్తాం. పద. (వెళ్ళారు)

ధర్మయ్య : ర్రేయ్! ఠంకా బజాయించి కట్టిస్తాన్రోయ్. వూరుగాదు అయిదూళ్లు కట్టగట్టుకొచ్చి ఏం? ..... కదిలిస్తానోచూస్తా.

(తెరలో జనంపాట)

బంధించుట కెవరితరం
దండించున దెవరిబలం
ఏదిబలం ఎవరితరం
మాశక్తిని ధారవోసి
శ్రమశక్తిని వారవోసి
ఘనసంపద నిర్మిస్తామ్.
జనక్షేమం సాధిస్తామ్. ॥బం॥
మనుకాదని హద్దుమీరి
తమదేనని తలమోటిన
మెలివేయును కొలుపొలం
బలిదీయును ప్రజాబలం ॥బం॥
ఏదిబలం ఎవరితరం ఏదిబలం ఎవరితరం

శ్రీరంగం : (ప్రవేశం మాడావుడిగా, కోటుమీద చేడమరకలు కొట్టి యున్నాయ్) హద్దూపద్దూలేకండా పోయింది. నాశనం. "వినాశకాలే విపరీతబుద్ధీ" అని వూరు సర్వనాశనం గావటానికి వచ్చింది.

ధర్మయ్య : ఏమిటికి?

శ్రీరంగం : చూడండి.

ధర్మయ్య : వీళ్లేనా?

శ్రీరంగం : ఎవళ్లో. కుర్రవెధవలు. ఎవళ్లని అడిగేట్టుందా గుంపులో.

ధర్మయ్య : గుంపు. వెధవగుంపు వెర్రిత్తిపోట్టుకుంటున్నాగు. కాల్చేస్తా వెధవల్ని. (తుపాకి అందుకున్నాడు)

శ్రీరంగం : (అడ్డంకొచ్చి) ఆగండి... కాగలపని గంధర్వులె తీరుస్తాము. మనవెందుకు చెయ్యిజేసుకోవటం.

ధర్మయ్య : వస్తున్నారా?

శ్రీరంగం : ఎవడికోసం.

ధర్మయ్య : మాట్లాడావా?

శ్రీరంగం : చస్తే?

ధర్మయ్య : అదేమిటయ్యా?

శ్రీరంగం : ఏమిటండీ?

ధర్మయ్య : సరిగ్గా తోనయ్యా?

శ్రీరంగం : అదెనండి. రెండేరెండుమాటలడిగాను. విూరున్నట్లో లేనట్లో మాశర్ధంగావటంలేదు. మమ్మల్ని ఆఫూళ్లో వుండమన్నారా? నెత్తిన కొంగేసుకుని ఏబస్తీకన్నా లేచిపొమ్మన్నారా అని బాగా అడిగాలెండి.

ధర్మయ్య : రిజర్వుపార్టీతోనె వస్తున్నారా?

శ్రీరంగం : ఆఁ... వానూగీనూ. కన్నంవేయబోయేవాడు కత్తి మర్చిపోతాడటండి.

చలమయ్య : దండంపెడతా దొరగారూ?

ధర్మయ్య : ఏంరా! దొరికిందా?

చలమయ్య : ఓ! యీవరకంటె యీడో ఒకమూలుండేది. ఎనకాడుపోయేతలకే ముందాడు మింగిశూన్నేవాడు. యిప్పుడేంకరువుండి.

ధర్మయ్య : మంచిదేనా?

చలమయ్య : సరుకేం ఆచ్చాపస లేదులెండి. నిప్పుతో సమానంగావుంది.

శ్రీరంగం : అరేయ్! గ్లాసుతీసుకురా.

చలమయ్య : అమ్మో దొరగారు పైకి అట్టావుంటారుగాని ఏమి ఎరగనట్టూ; ఎత్తినకాయ దించకండా ఒక్క-గుక్క-లో మింగేత్తారుండే.

ధర్మయ్య : ఊఁ... ఏడిశావ్... పద. లోవలికి తీసుకుపా. (యిద్దరూ లోనికెళ్ళారు.)

శ్రీరంగం : (వక్క-పొడి నములుతూవున్నాడు. ఆటూ యిటూ పచార్లు జేస్తున్నాడు.)

ధర్మయ్య : (మూతితుడుచుకుంటూ, మీసం సవరించుకుంటూ వచ్చి) ఒరేయ్! చలమాయ్. ఓరేయ్

చలమయ్య : అయ్యా!

ధర్మయ్య : అగ్గిపెట్టె అగ్గిపెట్టె.

చలమయ్య : (అగ్గిపెట్టి తెచ్చియిచ్చాడు.)

అమరయ్య : దండవండి.

శ్రీరంగం : ఊఁ.....

ధర్మయ్య : దుడాలకి తకుగేవుందిలె.

అమరయ్య : ఎందుళ్ళో రమ్మన్నారంట?

శ్రీరంగం : ఎందుకైనా తల తగిలింతరువాత తడివిచూచుకుంటె ఏంలాభమయ్యా. ఎద్దు ఎదురుతిరక్క-ముందె ముక్కు-కు మొగశాడు పొడవాలి.

ధర్మయ్య : ఎవరిజాగ్రత్తలో వారెవున్నారు.

అమరయ్య : ఏందండి? (అర్థంగాక అవస్తపడుతున్నాడు.)

శ్రీరంగం : ఏముంది. ప్రసాదు పెద్దవాడయ్యాడుగా.

ధర్మయ్య : పెద్దవాడ్ని జేసిందాయెనెగా.

అమరయ్య : ఆఁ... నేంజేశా నాబాంద.

శ్రీరంగం : నువ్వేం జేస్తావులె. ఎంతజెడ్డ కన్నకొడుకు.

అమరయ్య : ఆఁ... కొడుకూ కొరివి.

శ్రీరంగం : కొరివైన కొడుకుమాకెలా కాదంటావులే.

ధర్మయ్య : ఎందుక్కాదనాలయ్యా, లోకులసొమ్ము తేరగా తెస్తావుంటే వచ్చేవరవుంటే చచ్చేవాడు లేచొస్తాడంట.

అమరయ్య : ధర్మయ్యగారూ! నేనేంజేశేది జెప్పండి.

ధర్మయ్య : అవును. చేసేదేముంది. చెయ్యాల్సిందంతా ఇదివరికే జేశేవుగా.

అమరయ్య : నేనా! నా సంగతి మీకు తెలియదు.

ధర్మయ్య : యింకా తెలియకండ ఎలావుంటుంది... అంతా మోసం.

అమరయ్య : ఆఁ... నాదా?

ధర్మయ్య : నాయింట్లో దిని యింటివాసాలు లెక్కెడుతున్నారు. అంతా దగాకోర్లు దగుల్బాజీలు.

అమరయ్య : ధర్మయ్యగారూ!!

ధర్మయ్య : ఏం? యింతకన్నా తడిగుడ్డలతో గొంతులుకోయటం యింకేముంటుంది.

అమరయ్య : ధర్మయ్యగారూ!

ధర్మయ్య : ఏం? వున్న దానికింత పులుకెందుకు?

అమరయ్య : (కోపంతో నిలువునా వణికిపోయినాడు) వుంటేవుండాడు. పోతేపోయ్యాడు నాకు పుట్టలేదు యీ కొడుకనుకుంటాను. (వెళ్లాడు)

ధర్మయ్య : వీడి వ్యవహారం ఎంతవరకొచ్చినట్టు?

శ్రీరంగం : పూర్తిఅయినట్టెలెండి.

ధర్మయ్య : జాగ్రత్త. రెండోకంటివాడికి తెలియగూడదు.

శ్రీరంగం : మూడుకళ్లున్న వాడిగ్గూడా తెలియనివ్వను.

దాసు : (ప్రవేశించి నిలబడిపోయాడు)

ధర్మయ్య : ఏంరా వచ్చా ?

చలమయ్య : (ఒకప్రక్కన వుండిపోయాడు)

దాసు : దున్నటానికి వల్లగాదని పట్టెళ్లుదూశారండి.

ధర్మయ్య : ఎవర్రా ?

దాసు : ఆసాములు.

శ్రీరంగం : భూస్వాములేంగాదా? వాళ్లు పట్టెళ్లుదూస్తే చెవులు ఝూడించుకుంటూ వచ్చావన్నమాట!

దాసు : రాళ తన్నులు తినమంటారా? ఏవండి.

ధర్మయ్య : ఏంరాతింకె నువ్వుజస్తే మట్టుకేంరా. నేలేనూ.

శ్రీరంగం : అనుకుంటాంగాని రైతునాయకుడు పట్టెళ్లుదూస్తే పాలేళ్ల నాయకుడు.....

దాసు : అదేందండి. రైతునాయకుడేంది పాలేళ్ల నాయకుడేంది. ఎడ్లెడ్లు పోట్లాడుకొని లేగలకాళ్లు యిరగదొక్కినియ్యని ఆగూఆరూ సమర్దులు మద్దెమా కెందుకొచ్చెనండి.

ధర్మయ్య : యిన్నాళ్లనుంచి నాయింట కుక్కతిన్నట్టుతిని...

దాసు : వూరికె తిన్లేములెండి! రెక్కలు ముక్కలుజేసుకుంటే ఆబొక్కెడుమెతుకులు ఏశారు. (లోనికివెళుతుండగా)

ధర్మయ్య ; ఆఁ... వూరికే తిన్లేమురా. (పోయిత న్నాడు.)

దాసు : (లోనపడినశబ్దం) ఏంటండీ తన్నటం!

ధర్మయ్య : (పులిచర్మం మీదవున్న కొరడాతీసికొని) తిన్లేదురా (కొడుతున్నాడు.) తిన్లా!

దాసు : అమ్మో! బాబో చచ్చానండో శీరంగంగారూ.

చలమయ్య : బాబూ బాబూ శీరంగంగారూ.

శ్రీరంగం : (కుక్కపిడి తింటున్నాడు.) ఏం?

చలమయ్య : (అతన్ని కొట్టినట్లు బాధపడుతూ) స్నంపుకు తింటం న్నారండి; రాండి. (ఇంట్లోకెళ్ళిపోయాడు.)

శ్రీరంగం : అరేయ్! కదిలావంకు పక్కలుజారతాయ్ వెధవ. నీకెందుకురా?

చలమయ్య : (కోపంగా) యింతన్నాయవండి ఎవుర్నైనా యింతేగా మీరుజేసేది. సంపుతారండి. తు. (బైటకి పరుగెత్తాడు.)

ధర్మయ్య : (దానుకు మెడబెట్టిబైటికిగెంటాడు. దానువచ్చి బొక్కబోర్లా పడ్డాడు.)

శాంత : అన్నా!..... (దెబ్బలన్నీ పరికించింది. వళ్లుమండిపోయింది.) చంపుతారండి చంపుతారా? దిక్కులేనోళ్ళమనా! మీకు పిల్లాజల్లాలేరు!

ధర్మయ్య : ఏయ్! (కొట్టబోయాడు.)

శాంత : (కెవ్వుమన్నది)

ధర్మయ్య : (తలతిరిగింది. ఆగిపోయాడు. ఆలోచించాడు. బాలిపడి బైట కెళుతున్న దాను శాంతనిమాచి) ఆగు.

దాను : రా అమ్మాయ్. రా. (వెళ్ళిపోయాడు.)

శాంత : (ఏడుస్తూ నిలుచుంది.)

ధర్మయ్య : శాంతా! యిలారా. (పదిరూపాయలు నోటుబేబులో నుండితీసి) ఊఁ... యిదిగో, యీమన్నా వండుకుతినండి. పోండి.

దాను : రావే అమ్మాయ్.

శాంత : (పెల్లుబికిన దుఃఖముతో దానుకేకిని, నోటు అక్కడే పడి పోయింది. కంగారుగా వెళ్ళిపోయింది.)

ధర్మయ్య : (యింట్లోకిజూస్తూ) చలమాయ్!

శ్రీరంగం : వాడప్పుడే వెళ్లాడండి.

ధర్మయ్య : పోనియ్ (యింట్లోకెళ్లాడు.)

శ్రీరంగం : (కిందపడివున్న నోటును మెల్లగా తీసుకుని అటుఇటూ చూచి కళ్ళకద్దుకుని జేబులో పెట్టుకున్నాడు.)

ధర్మయ్య : (మీసం సవరించుకుంటూ యింట్లోనుంచి వస్తున్నాడు.)

శ్రీరంగం : చూడండీ యీ నెత్తురుమరకలు.

ధర్మయ్య : (పనివాళ్లని పిలవటానికి లోనికిఫూస్తూ) ఆఁ. ఆఁ...

తెరలో : (కారుహారన్)

శ్రీరంగం : ఆఁ... ఆఁ... నమస్కారమండి.

ధర్మయ్య : (కుర్చీమూపుతూ) దయచేయండి.

సర్కిల్ : (మర్యాదలు అందుకుని) ఏమిటండి?

ధర్మయ్య : (నవ్వుతూ) ఏం జెప్పమంటారు?

శ్రీరంగం : వూళ్లోవుండే ఆసాకారం లేకండాపోయిందండీ.

సర్కిల్ : పోదూ! మాట్లాడితె కూలోళ్లన్ని పాలేళ్లని కొట్టడం తిట్టడం కాలుదార్లను బలవంతాన పొలాల్లోంచి గెంటి వేయటం కదిల్తే కోర్టులు. మెదిల్తే వ్యాద్యాలు ఏమిటండీ యిది.

శ్రీరంగం : విన్నారా?

సర్కిల్ : ఏమిటయ్యా వినేది. యిదిగో..... (జేబులోనుంచి మహజరు తీశాడు.)

ధర్మయ్య : ఏమిటది?

శ్రీరంగం : ఏముందీ! గిట్టనివాళ్లెవరో కాలిముద్దర్లూ వేలి ముద్దర్లూ.

సర్కిల్ : ఏం?... ఊఁ... మీవూళ్లో మూడువందలమంది పంపుకున్న మహజరు.

ధర్మయ్య : ఎవడ్రా అక్కడా!

శ్రీరంగం : ఆఁ... ఆఁ... (లోనికెళ్లాడు)

ధర్మయ్య : యింతభూమిని మేనేజ్ చేస్తున్నప్పుడు ఏవోకొన్ని గొడవలు వుంటూనే వుంటాయనుకోండి.

సర్కిల్ : ఎందుకుంటాయండి. భూమికి మీరు ధర్మకర్తలనే విషయం మర్చిపోతున్నారు. అసలు ప్రభుత్వం లేనట్టే ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వాన్నింత తేలిగ్గాచూట్టం ప్రమాదకరం.

ధర్మయ్య : (నవ్వుతూ) మీకు తెలిసిందంతా యదార్థమే అనుకుంటున్నారా.

సర్కిల్ : మరి.

ధర్మయ్య : (మళ్లీ నవ్వాడు)

శ్రీరంగం : (ప్రవేశించి రెండుచేతులు యింట్లోకిచాపి పైకి అలని చేతులో వుంచుకొనే) దేభిమొగం వేసుకొని నువ్వికక్కడకెందుకు అదిలాతే. (తెచ్చి బల్లమీద వుంచుతాడు)

ధర్మయ్య : కాఫీ పుచ్చుకోండి మాట్లాడుదాం.

శ్రీరంగం : పుచ్చుకోండి. పుచ్చుకోండి. (ముగ్గురూ ఫలహారాలు తీసికుంటున్నారు)

(సర్కిల్ ఆక్కడ టేబుల్‌మీద పరచియున్న అందంగా ఆకర్షణీయంగావున్న పులిచర్మాన్ని జూస్తున్నాడు)

ధర్మయ్య : ఆస్తిపాస్తులుండటంగూడా ఒకప్రాణ కంటకంగానే వుందండి. లేనివాళ్లవనే మెసుగు. తెచ్చుకున్నవాడు తింటాడు. లేన్నాడు కడుపులోకాళ్లు ముడుచుకొని హాయిగా పడుంటాడు.

శ్రీరంగం : అవును అడిగేవాడు లేడు.

సర్కిల్ : (పులిచర్మాన్నిజూస్తూ) ధర్మయ్యగారూ! దాన్ని మీరే వేశారా?

శ్రీరంగం : అవునండి వీరి పెదతాతగారు వేశారు.

సర్కిల్ : బావుంది.

ధర్మయ్య : దానికొక పెద్ద కథవుందిలెండి. అందుకే దాన్నంత జాగ్రత్తగా వుంచుతున్నాం.

సర్కిల్ : పెద్దల జ్ఞాపకార్థమైనా వుంచాలిగామరి.

ధర్మయ్య : అవును. ఒకవంటరి పందికోసం వారంరోజులు పులి వాగుదగ్గర యేపెమానుమీద కాపుగాశారట తాత గారు.

సర్కిల్ : (వినాలనిలేదు) ఊహుఁ...

ధర్మయ్య : మాటులోవుండగా ఎలుగుబంటువచ్చి వాగులో నీళ్లు తాగుతూవుందట అదే పందనుకొని యీయన సర్దుకుంటున్నాడు. యింతలో ఆవొడ్డు పొదలోనుంచి పంది యీవొడ్డు పొదలోనుంచి పులి రెండూ ఒకేసారి వచ్చాయ్. ఇంకేముంది... వాటిరెంటికి అగ్గిమీద గుగ్గిలంగదా. రెండూ ఒకదాన్నొకటిచూస్తూ కూర్చున్నాయ్.

సర్కిల్ : (వినాలని కుతూహలంగా ఉన్నాడు) అహా!...

ధర్మయ్య : వాటినిచూచి నీళ్లుతాగే ఎలుగుబంటుంది చూశారూ... గబగబావచ్చి యీయనవున్న చెట్టే ఎక్కి యీయనముందే కూర్చుంది.

సర్కిల్ : (బాగావింటున్నాడు) అరెరె...

ధర్మయ్య : వినండి. అపుడు తాతగారు తమాయించుకొని చెవు గూబకు బెత్తెడుతెప్పించి కొట్టాడు.

సర్కిల్ : పులిని!

ధర్మయ్య : పందిని. అమాంతం పులిమీద దూకింది.

సర్కిల్ : పంది!

శ్రీరంగం : (వారిద్దరూ మాట్లాడుతుండగా తను తిరిగి వ్యవహారంలోకి వున్నాడు.) పందంటే పంది కదా.

సర్కిల్ : ఆఁ... నువ్వండవయ్యా.

ధర్మయ్య : నిలువునా పులిని అమాంతం చీల్చేసింది. రెండూ అక్కడే చచ్చాయి. ఇక ఆయనముందు కూర్చున్న ఎలుగుబంటుంది చూశారు; ఎప్పుడైతే చెవుల్ప్రక్కన తుపాకిదెబ్బ ధనేల్‌మని మోగిందో అక్కడనుంచి గభేలున పడనూ..... ఉఁ... ఉడాయించింది. (అంతా నవ్వుతున్నారు.)

సర్కిల్ : వండర్, వండర్.

ధర్మయ్య : పోనీ కావాలంటే.....

సర్కిల్ : చాలా రోజులుగా అనుకుంటున్నానండి.

ధర్మయ్య : అయితే అమ్మాయిగారి పెండ్లినాటికి పంపిస్తాను లెండి. ఇంకోదాన్ని వేసి. ఆఁ... పెద్దమ్మాయిగారి పెండ్లి తలపెట్టారటగా. ఏవఁయ్యా!

శ్రీరంగం : (సిగ్గుతో బిగబట్టి) ఆఁ... ఆఁ...

సర్కిల్ : (శ్రీరంగాన్ని చూచాడు.)

శ్రీరంగం : నిరుడే చేయాల్సిందని చేతిలోడబ్బులేక యీడేర్చి బిడ్డని యింట్లోవుంచుకోవల్సి వచ్చింది అని చాలా యిదిగా అన్నారులెండి.

సర్కిల్ : ఆఁ.....

శ్రీరంగం : అమ్మగారు.

ధర్మయ్య : ఆఁ... సంబంధం స్థిరపడినట్లేగా.

సర్కిల్ : కట్నందగ్గరే కొంచెం ''ట్రబుల్‌సం'' గావుందండి. వాళ్లేమో పదిహేను అడుగుతున్నారు. మనంవదిలో సరిపెట్టాలని జూస్తున్నాం.

ధర్మయ్య : ఆఁ అయిదువేలేగా తేడా. కానివ్వండి. ముహూర్తం స్థిరపర్చండి.

శ్రీరంగం : వకుడెక్కడండి.

సర్కిల్ : సర్వెంటు ఆఫ్ యిండియా సొసైటి.....

శ్రీరంగం : అంకె అదేంజేస్తుందండి.

సర్కిల్ : (విసుగ్గా) బోర్డునిండా దే వుంటుంది చదువుకోండి. (ధర్మయ్యతో) దాని సెక్రటరిగారబ్బాయ్. బి. యె. ఫస్టి యియర్ క్లాస్ చదువుతున్నాడు..... యిదేమిటండీ (సిగిరెట్ వెలిగించి చూస్తూ) అక్కడక్కడ ఏదో..... (శ్రీరంగం ధర్మయ్య ఒకరి మొకాలొకరు చూచుకొంటున్నారు. సర్కిల్ కుర్చీలోనుంచి లేచి) నెత్తురుమరకల్లా వున్నాయ్.

శ్రీరంగం : చిత్తం.....

సర్కిల్ : ఏమిటి చిత్తం?

శ్రీరంగం : ధర్మయ్యగారి జీతగాణ్ణి

సర్కిల్ : కొట్టారా?

శ్రీరంగం : కొట్టడమేమిటి.

సర్కిల్ : చంపేశారా?

శ్రీరంగం : మీరు వస్తున్నారని విని ప్రాణాలతో విడిచిపెట్టారు గాని అసలు ప్రాణాలుతీసి ఆకేసు.

సర్కిల్ : మీమీద బనాయించాలని వాళ్లప్లాను. అంతేనా?

శ్రీరంగం : నిజం గ్రహించారు.

సర్కిల్ : ప్రభుత్వానికి చెవులూ చేతులేగాని తలకాయలేదను కుంటున్నారా?

శ్రీరంగం : అంటున్నారండి.

సర్కిల్ : (ఆలోచనలోపడి సిగరెట్ విపరీతంగా పీలుస్తున్నాడు.)

ధర్మయ్య : అన్యాయాలు చేయాలన్నా అబద్దాలాడాలన్నా గొంతుపిసుక్కు చస్తాం.

శ్రీరంగం : మనం.

ధర్మయ్య : వాళ్ళకేమిటి చెప్పండి.

శ్రీరంగం : వాళ్ళకు! ఆస్తిపాస్తులా అడిగేపనిలేదు. పరువు మర్యాదలు అంతకుముందేలేవు. పరపతి అంటారా నత్తిని కాని బెడితే దమ్ముడి ఖరీదు జేసేవాడు ఏవొక్కడూలేడు. యిక కొంపలార్చాలన్నా భూనీలు చేయాలన్నా వాళ్ళకి లెక్కేమిటి చెప్పండి.

సర్కిల్ : అవుననుకోండి.

ధర్మయ్య : కదిత్తే పండేపైర్లు నరికేయటం. పశువుల నోటిదగ్గర మేత కాల్చేయటం.

సర్కిల్ : జరుగుతోందా.

ధర్మయ్య : జరిగి తీరుతుంది.

శ్రీరంగం : యీనోజు గవర్న మెంటువారి ఆర్డరు చేతిలోవుండి. అరకలు కట్టగూడదురా అబ్బాయిలూ అన్నందుకే... వాడ్ని అలా చావచితకతన్ని సాగనంపారంకె—

సర్కిల్ : ఆసాములేనా!

శ్రీరంగం : ఆఁ... వాళ్ళ పనిప్పుడెలా వుందంటారు.

సర్కిల్ : ఏడి వాడొక్కడా.

ధర్మయ్య : యిపుడే మందేయించి కట్టుగట్టించి ఓ అరమాట పాతబియ్యంవేసి బండిమీద యింటికి పంపించాను.

సర్కిల్ : పదండి.

తెరలో జనం } (పదండి. యింతదుర్మార్గమా ఎంతమందిని కొడ తాడు. ఎన్ని ప్రాణాలుతీస్తాడు.)

ధర్మయ్య : ఊఁ... అరుగో కాల్చమనండి. వాళ్లు మాటల్తో ఆగేవాళ్లుగాదు.

సర్కిల్ : (హుషారుగా పిస్టల్ దీశాడు.)

తెరలోజనం : చస్తే చచ్చాం. బతికి తెబ్రతికాం. యివ్వాళజస్తే రేపటికిరెండూ పదండి.

సర్కిల్ : ఆగండి. కాలు కదిపారంటే కాల్చేస్తాను. వెళ్లండి. ఎక్కడవాళ్లక్కడ వెళ్లండి. డిస్పర్స్.

తెరలోజనం : వెళ్లం యిదేదో తేలేవరకు వెళ్లం.

సర్కిల్ : మర్యాదగా చెప్తున్నా. మీలోపెద్దల్ని పంపండి. యింతమంది ఎందుకు వెళ్లండి.

(ప్రసాదు కొండయ్య దాసు చలమయ్య వస్తారు.)

ధర్మయ్య : (ప్రసాదునుచూపుతూ) వీడేనండి ప్రసాదు.

శ్రీరంగం : వీళ్లేనండి యీవూరుకు యీతిప్పలు దెస్తున్నది.

ప్రసాద్ : మేమా! కాలుదారిచట్టం వస్తుందనగానే కాలు దార్లందర్ని పొలాల్లోనుంచి గెంటి దయాదాక్షిణ్యాలు లేకండా కోర్టుకీడ్చి దిగువకోర్టులో గెలిస్తే ఆకసికొద్ది హైకోర్టుకు అప్పీలుజేసి దుర్మార్గంగా స్టే ఆర్డరుదెచ్చి కాలుదార్లందరి కొంపలు.....

సర్కిల్ : ప్రసాద్. నువ్వు ప్రజాసేవకుడివా.

ప్రసాద్ : కాదు.

సర్కిల్ : దేశభక్తుడివా.

ప్రసాద్ : ఆసామిని కొలుదాక్కు.

సర్కిల్ : అయితే అందరివిషయం నీకెందుకు?

ప్రసాద్ : అందరి బ్రతుకుతో నాబ్రతుకు వుందిగాబట్టి. ఆస్తి పోతున్న వారిలో నేనూ ఒకడిని. ఎప్పటికప్పుడు ఏవో ఆర్డర్లుదెచ్చి పండేభూమిని పాడుపెడుతూంటే ఈ మూడు సంవత్సరాలనుండి అన్నమో రామచంద్రా అల్లాడే వారిలో నేనూ ఒకడ్ని. వీళ్ళ పుణ్యమాఅంటూ దిన పస్తులుంటూ.

దాసు : చేసేచాకిరిచేస్తూ తన్నులుతింటూ చస్తూ బతుకుతూ.

శ్రీరంగం : ఒరేయ్ నువ్వెందుకొచ్చావురా దాసు.

దాసు : దొరగారితో మనవి జేసుకుందామని

సర్కిల్ : (వీరూ అర్థంకాలేదు) ఏమిటి ప్రసాద్.

ప్రసాద్ : వారినే అడగండి.

దాసు : అడిగేదేవుందిబాబూ పెబువులు న్నాయంఇసారిచ్చాలి.

ధర్మయ్య : అవన్నీ మేం మాట్లాడాంలేవోయ్.

కొండయ్య : ఏందండి మీరు మాట్లాడింది.

సర్కిల్ : సైలెన్స్.

దాసు : పనిజేసుకు బతక్కండా అన్నాయింగా వుత్తివున్నానికి యిట్టా సంపుకుతిన్నారె.

సర్కిల్ : నిన్నేనా?

దాసు : నన్నేనుండి.

సర్కిల్ : కొట్టాగదూ.

దాసు : చూడండి.

సర్కిల్ : అక్కర్లేదు. వాస్తున్నాగా. చూడు. నిన్ను కొడుతున్నపుడు మీవాళ్లెవరూ లేరూ... (ఇంట్లోకి చూచాడు. ఏదో అనుమానించి లేచాడు.)

దాను : ఎవరుండారు బాబూ మా అమ్మా అయ్యా చిన్నప్పుడే పోయ్యారు.

సర్కిల్ : వున్న వాళ్లసంగతి చెప్పనోయ్. (శ్రీరంగం మెదగా ఇంట్లోకి చూచాడు. లోనఏదో కనపించింది. వెంటనే లోనికెళ్లాడు.)

శ్రీరంగం : ఎవరువున్నామండి.

చలమయ్య : (కోపంగా) ఎవరూ లేరూ. ఎందుకయ్యా నెయ్యన్నంతినేమూరాజులు కటికబద్దాలాడతారు. నువ్వులేవు. కుర్చీలో దేవిదేవర ల్లే కూర్చుని. అయ్యోపాపం అంటానికి నోరు రాకపోయెనే. అడ్డంపో బాబూఅంటె పైగా పళ్ళులుజారతయ్ అన్నావ్. ఎవరూలేరంటె పోద్దనుకున్నా యిదివ్వాయగాదు? న్నాయం అన్నాయంలేదు?

(చలమయ్య అంటూవుండగానే సర్కిల్ పోయినవైపు ధర్మయ్య శ్రీరంగంచూచి కొంపమునిగిందని ఒకరొకరు చూచుకున్నారు. ధర్మయ్య కంగారుగావచ్చి శ్రీరంగం ప్రక్కన నిలబడ్డాడు. సర్కిల్ లోపలనుండి కొరడా తీస్కువచ్చాడు. అదితెగిపోయి చివర పీచు రేగివుంది.)

సర్కిల్ : (చలమయ్య ఆఖరిమాటలు చెపుతుండగానే ప్రవేశించి.) సైలెన్స్ ఊఁ—నువ్వెవడివిరా. గెటవుట్. ఆఁ ఏమంటారు.

ధర్మయ్య : చెప్పాగదండి యిందాకె. పోనీ ఆమొత్తం నేనే భరిస్తాను.

సర్కిల్ : ఊఁ.....

శ్రీరంగం : సందేహించకండి. వీళ్ళంతాలంచాలుమేసి దొమ్మీకి తయ్యారయ్యారు.

కొండయ్య : లంచాలుమేసినా దీపాలార్పినా.....

సర్కిల్ : సైలెన్స్

కొండయ్య : మీకు తగును.

సర్కిల్ : షటప్

(యింతసేపు కొరడాసంగతి, దానును ఎలాకొట్టింది. తానెంత బాధ పడింది. చలమయ్య ప్రసాదుచెవిలో చెబుతున్నాడు. మాటలువిన పడటంలేదు గాని అతనిముఖంలో అదంతా ద్యోతకం అవుతూంది.)

సర్కిల్ : మిష్టర్ ప్రసాద్ యుఆర్ అండర్ అరెస్టు మిమ్మల్ని అరెస్టు జేస్తున్నాను. (యీ మాటవినగానే చలమయ్య పారి పోతాడు.)

దాసు : అరెట్టు! యిదేనాబాబూ మీరిశారిచ్చేన్యాయం.

సర్కిల్ : న్యాయా న్యాయాలు విచారించేది. ప్రభుత్వన్యాయ స్థానం.

కొండయ్య : పెభుత్వం న్యాయం ఎక్కడుందండీ అది. హు...

ప్రసాద్ : ధర్మయ్యగారి గుప్పెట్లో, మనకెత్తిన.

సర్కిల్ : ప్రసాద్ మీరిప్పుడు నేరస్తులు తెల్సా.

ప్రసాద్ : అవును. యిప్పుడేగాదు ఎప్పట్నుంచో నేరస్తులు గానే వున్నాం. యింకా కొంతకాలం వుంటామనిగూడా యిప్పుడే తెల్సుకుంటున్నా.

సర్కిల్ : అయితే నడవండి. ఊఁ (వాకిలివరకూ నడిపించి) ఏ 444 వీళ్ల ముగ్గుర్నీ వ్యాను ఎక్కించండి.

తెరలో పోలీసులు : కమాన్ సర్ కమాన్.

తెరలోజనం : వీల్లేదు తీసుకుపోటానికి వీల్లేదు. మా ప్రాణాలు పోయినా తీసుకుపోనియ్యం.

సర్కిల్ : ఎందుకైనా మంచిది. అక్కడదాకారండి.

తెరలోజనం : తప్పంతా ధర్మయ్యది శ్రీరంగానిదే.

సర్కిల్ : ఆగండి.

తెరలోజనం : వాళ్లిద్దర్ని అరెస్టు చేయాలి.

సర్కిల్ : ఆగండి.

తెరలోజనం : వాళ్లిద్దరూ చావాలి.

సర్కిల్ : ఆగండి. మాడ్యూటి ప్రకారం యిరువక్షాల్ని అరెస్టు చేశాం. (వుత్తిదేఅన్నట్టు ధర్మయ్యవంక చూస్తాడు) యిక న్యాయాన్యాయాలు విచారించేది శిక్షించేది కోర్టు. మీది న్యాయమైతే మీరే గెలుస్తారు. కమాన్‌సార్ కమాన్.

తెరలోజనం : మాదిన్యాయం ఎప్పటికైనా మేమే గెలుస్తాం.

(తెర)

vaaradhionline.com

4-వ రంగం

అమరయ్యగారి యిల్లు.

(అంతా కొలుకటిమాదిరే వుంది. శాంత నీళ్లబిందె బుజాన పెట్టుకొని బావదగ్గర కెళ్లింది. బిందె అక్కడదించి బావను కడిగేందుకు బైటకు తీసికెళ్లింది. అమరయ్య నిండా ముసుగ్గప్పుకొని ఇంట్లోనుంచి బైటకెళ్లాడు. శాంత బావతో యింట్లోకొచ్చి బావ యథాస్థానములోపెట్టి నీళ్లుపోస్తూ)

శాంత : జీవితమంతా – ఇంతేనా
మాజీవితమంతా – ఇంతేనా
నా యనువారు – నాకిక లేరా.
తీరని దిగులె.
తోడునీడయూ ॥జీవి॥

చిన్నతనానె – అమ్మానాన్నా
దిక్కుమాలినా – పక్షినిజేసెను.
కన్నులబెంచిన
అన్నయునేడు
కైదుకొట్టులో – కుములుచుండెనా ॥జీవి॥

వీరమ్మ : (చేతిలో నూనెసీసా. సీసా అడుగున కొద్దిగా నూనెవుంది. హడావుడిగా వస్తూనే) అమ్మాయ్! శాంత! శాంత!

శాంత : ఆఁ.....

వీరమ్మ : అబ్బాయెళ్ళొత్తన్నారే! మీ అన్నయ్యగూడా వత్తన్నాడు.

శాంత : ఆఁ (ఆశ్చర్యంగా) నిజంగానా?

వీరమ్మ : ఆఁ!

శాంత : నిజ్జంగా?

వీరమ్మ : ఓ! ఏంజనం, ఏంజనం, వూరంతా వాళ్ళచుట్టేవుందెతల్లా.

(యిదంతా హడావుడిలో జరిగింది. శాంత అంతులేని ఆనందంలో వుంది. తనేంజేస్తోందో ఏం మాట్లాడుతోందో తెలియకుండా వుంది. చప్పట్లు చరుచుకుంటూ గుండ్రంగా గిరగిరా వీరమ్మచుట్టూ తిరుగుతూ.)

శాంత : చందమామ రావె జాబిల్లి రావె
బండిమీదరావె బంతిపూలు తేవె.

వీరమ్మ : (తెల్లపోయింది. తనూ అంత ఆనందంలోనె వుంటిగాని, ఏదో తొందరలో శాంతను వారించుకుని గదిలో కెళుతూంది.)

శాంత : (వీరమ్మ వెనగ్గా భుజాలుపట్టుకుని వూపుతూ వుండగా)

వీరమ్మ : వుండు పిల్లా.

శాంత : కాకీ కాకీ కావ్ కావ్
శకునంచెప్పు చెక్కిర్రపెడతా
మాఅన్నొస్తే ముక్కెరయిస్తా
బావయ్యొస్తే ఏంయిస్తా

వీరమ్మ : ఏందా నీ పెళ్లి జేయిస్తా.

శాంత : పో! ఏందమ్మా..... ఊఁ... (బుంగమూతిపెట్టి దూరంగావెళ్ళి నిలిచింది.)

వీరమ్మ : (పకపక నవ్వింది.) యాకోడెగాలు తరువాత ఆడుకో వచ్చుగాని (బుగ్గగిల్లుతూ) కాసిని ఎర్రసీళ్లు చెయ్యాలి వుండమ్మా (లోనికెళ్ళింది.)

శాంత : (ఎంతో వుల్లాసంగావుంది. ఆ వుల్లాసంఅంతా పాటగా మారింది.)

అన్నయ్యా మా అన్నయ్యా
వస్తున్నాడూ, వస్తున్నాడూ
పాడుజైలు జేసి
నేడే నన్ను జూడ ॥అన్న॥

చందమామ కన్నా
చల్లనైన అన్నా
నాన్న కన్న మిన్నా
నన్ను జూచు అన్నా ॥అన్న॥

అన్ని పనులామిన్న
అన్న మనసు వెన్న
దుక్కి-దున్నుకన్నా
కష్టజీవి అన్న ॥అన్న॥

వీరమ్మ : (లోపలనుంచి ఎర్రనీళ్లు కలిపిన చెంబుతో వస్తుంది. శాంతపాటు అయిపోయింది.) అయ్యో నాపతిమండిపోనూ. (ఏదో మరిచి పోయింది. బుజంమీద చూచుకొని చెంబుతక్కడపెట్టి లోపల కెళ్ళింది. తుడుచుకునేందుకుగామాలం తువాలూతెస్తుంది.)

ప్రసాద్ : (దానుతోపాటు మడావుడిగా వస్తూనే) అమ్మా!

(ప్రసాదు, దాను వీధిలోనుండి యింట్లోకి అడుగుపెట్టడం వీరమ్మ లోపలనుంచి రావటం! ఒకేసారి జరిగింది. ఆతల్లి ఆనందం)

వీరమ్మ : నాయనా. (అంటూనే కొడుకుని చేతిలోకి తీసుకుంది. సంతోషంలో కంటివెంట నీరుగారుతూంది.)

శాంత : (వీరమ్మ నాయనా అనగానే) అన్నా!

దాను : అమ్మాయ్! (చెల్లిని చేతిలోకి తీసుకుని తలనిమురుతూ వున్నాడు. సంతోషమల్లా శాంతకు క్రమంగా కొద్ది విచారంలోకి దిగుతోంది.)

వీరమ్మ : అయ్యో నాపతి మండిపోను. పదండయ్యా! వాకిట్లోకి పదండి.

(ఆ పిచ్చితల్లికి యిప్పటికిగాని ఆ చెంబు జ్ఞాపకముకు వచ్చిందిగాదు. ఆదుర్దాగా చెంబు అందుకుని ఆ యిద్దర్నీ వాకిట్లోకి నడుపుతూంది)

ప్రసాద్ : ఏమిటమ్మా! యిదేమిటే?

వీరమ్మ : అయ్యో వూరు కళ్ళన్నీ మీ మీదేవుండయ్ రా.

(యిద్దర్నీ వాకిట్లోకి నడిపించింది. బైటదిగబుడిచింది. ఆసీళ్ళు పచ్చని చెట్టుమీదపోయటానికో ఏమో బైటకెళ్ళింది. ప్రసాదు, దాను యిద్దరూ లోనికొచ్చారు. శాంత దిగులుగా ఒక మూల నిలబడి పోయి ఏదో ఆలోచించుకుంటోంది.)

ప్రసాద్ : ఏమిటి శాంతా! ఏమిటి?

శాంత : ఏమీలేదు.

ప్రసాద్ : వచ్చామని సంతోషపడాలిగానీ!

శాంత : సంతోషం. ఏం సంతోషం. యీ మాయదారి లోకంలో ఎక్కడుందని యీలోకం నాశనంగాను. ఈ లోకం వూడ్చిపెట్టుకుపోను.

ప్రసాద్ : వునూరుమంటూ కూర్చుంటే వూడ్చిపెట్టుకు పోతుందా. పనిజేసుకు బ్రతికే లోకంకావాలని, పనివాళ్ళని గౌరవించే లోకం రావాలని, పైట నడుంకుచుట్టి, పిడికిలి బిగించి.....

కొండయ్య : మీసందువ్వి (మీసం మెలివేస్తూ యిసురుగా వచ్చాడు. అంతా విస్తుపొయ్యారు. శాంత నవ్వింది. అంతా నవ్వారు.)

ప్రసాద్ : వెనకాడివి వెనకనె పొయ్యావేం కొండయన్నా!

కొండయ్య : ఆఁ...సోవఁయ్యోదో సోదిజెప్పే.

జ్ఞానయ్య : (వస్తూనే) ఏదో మొదలెట్టాడే గందరగోళం!

ప్రసాద్ : ఏకంగా మీసం మెలెయ్యమంటున్నాడె శాంతని.

జ్ఞానయ్య : శాంతనే. (నవ్వాడు. అంతా మళ్ళీ నవ్వారు.)

శాంత : చూడు అయ్యా మొకం.

కొండయ్య : ఆ మొకం బాగుందా? (ప్రసాదుని చూపుతాడు.)

శాంత : చూడన్నా.

దాను : అహే వూరుకో సీదంతా.

శాంత : పాడుగోల మళ్లావచ్చింది. (యింట్లోకెళ్ళింది)

జ్ఞానయ్య : జైల్లో మీకెట్లాగడిచిందోగాని యీ పదిహేను రోజులనుంచి వూళ్ళో సందడే లేదురా కొండలూ?

ప్రసాద్ : జైలంతా చుట్టాలయ్యారే యీపదిహేనురోజుల్లోనే కొండయన్నకి.

దాసు : అన్నే మొగానితాతా. ఎవరికుండా లేకపోయినా కొండయ్యదగ్గరుండేయే కట్టలకట్టలు పుగాకుబీడీలు.

జ్ఞానయ్య : ఎంతమందుండారే జైల్లో?

కొండయ్య : ఎంతమందిలేకేమయ్యారే. జేబుదొంగలూ సారా గాళ్లు, పోలీసోళ్లు నెలపొడుగూ సచ్చేంతమందుంటేను. పొద్దుస్తీసుకొత్తే పదిమందిని.

జ్ఞానయ్య : ఎందుకో?

కొండయ్య : సారా గాయలేదని. (కొంటెగా అన్నాడు.)

దాసు : అయ్య తెలివేవిరా! కాయలేదనా?

ప్రసాద్ : వాళ్ళదేవుందిలె. రాజుపాలెం రైతులొకఇరనైమంది.

జ్ఞానయ్య : వాళ్ళదేంది?

ప్రసాద్ : ఆఁ వాళ్ళదీ మనగోలకిమల్లెనే వుందిలె.

కొండయ్య : వాళ్ళదీనాందారీ గోల మనదీగోల.

దాసు : అంతేనా. గోదారిజిల్లా కూలీల్లేరూ?

కొండయ్య : ఆఁ రేటుదగ్గర కూలీలంతా సమ్మెగట్టారంటనే. ఆమొయిన పోలీసులుబోయి; కూలెంతిచ్చినా సాలూ సాలూ అని దండాలుపెట్టిందాక తన్నారంటనే. వాళ్లోళ్లుంది తాతా. అబ్బ నాయాల్లుది దెబ్బల్లేని తావులే దనుకో.

జ్ఞానయ్య : తుచ్. తుచ్. తుచ్. పావం.

దాసు : అన్ని దెబ్బలు తింటేమట్టుకి... హుఁ... ఏంబాబూ యింకా ఆ రైతుల్లో యిల్లేమైందో పొలం ఏవైందో అనే గుంజాటన కనపడిందిగాని. ఆఁ.....

కొండయ్య : నిజమె. రైతుల్లో శానామంది దేబెమొగాలేశారు గాని మనోళ్లు గట్టిగానే వుండారు దాసయ్యా.

ప్రసాద్ : గట్టోంటి. వాళ్ళపట్టుదలెవుంటె మనం ఏనాడో బాగుపడేవాళ్ళం.

జ్ఞానయ్య : ఆఁ...!

ప్రసాద్ : వాళ్ళు ఒక్కటేమాటన్నారు తాతా. నిజంగా ఆ మాట నా జీవితంలో మర్చిపోలేను. నేనేగాదు. ఎవరూ మర్చిపోలేరు.

జ్ఞానయ్య : ఆఁ!!

ప్రసాద్ : ఏవుందండి మాకుపోను. పోతే యీ దరిద్రమెగా యిట్టాంటోజూ జచ్చేకంటె బతకటంకోసం పోట్టాడతాం. అంతగా చావాలిసివస్తే అంతా యేకంగా ఒకేసారి చస్తాం. ఏం మేంజస్తే మాబిడ్డలన్నా సుఖపడతారేమో

దాసు : ఆ మాటలు ఆళ్ళు సెపుతుంటె తాతా నాసామిరంగా రోమకోమం నిక్కరపొడిశిందనుకో.

జ్ఞానయ్య : హుఁ నిజంగానే మనకేముందిబాబూ పోను. పోతే యీ కష్టాలెగా.

అమరయ్య : (సకిలించుకుంటూ వీధిలోనుండి లోనికొస్తున్నాడు. అందర్ని తేరిపారజూచి. యింట్లోకెళ్ళుతూ.) ఎంతసేపైందిరావచ్చి దాసుఁ (సమాధానం వినకుండానే లోనికెళుతున్నాడు.)

దాసు : యిప్పుడేనే.

చలమయ్య : (వస్తూనే) ఏంబాబూ (అమరయ్య తప్పనిసరిగొని తిరిగి చూచాడు. ఆగాడు) యిడిసిపెట్టి నట్టేగా యిప్పట్టో యిడిసిపెట్టరని వూరంతా గుబ్బట్టాడి పోతందిలె.

అమరయ్య : వూరికె మాటల్తో వదిలారా చలమా. నేతులు గావు కాళ్ళనుకోమని కాళ్ళావేళ్ళావడి కాసినిచ్చే బర్రి నమ్మి ఆ శ్రీరంగం దోసిట్టోబోత్తే

ప్రసాద్ : అయిందీ! (వీరమ్మ చెంబుతో యిప్పటికి వచ్చింది. లోనికి కుతూ సంభాషణవిని ఆగింది.)

అమరయ్య : అప్పుడే ఏంఅయింది. యింతూరివీంద ఏలుబెట్టి నూపిచ్చినోడు లేడు యింతవరకి. ఏంలాభం ఎవురు సెత్తే యినేట్టుందీ. ఎవరిట్టం వారిదిగావుంది, కొంపలో!

వీరమ్మ : నువ్వు అన్నానికి రారాదంటయ్యా (అమరయ్య పలకడు) నిన్నేనయ్యో

అమరయ్య : వత్తన్నాన్లే (వెక్కిరింపుగాఅని, కదిలి, లోనికిరుతూఆగి) వాళ్ళనుగూడా రమ్మను ఎప్పుడు తిన్నారో ఏమో ఆపాడుకూడు.

వీరమ్మ : వాళ్ళకాత్త ఆలస్యంవుందిలె. (తనూవెళ్ళింది.)

ప్రసాద్ : చెప్పకుండా చెయ్యకుండా నోటురాసి తగలేశాడు. వద్దని మొత్తుకున్నా వినకుండా గరుకుతోలి అట్టాముద నష్టం జేశాడు. గేదెనమ్మాడంట. గేదెని. వాళ్ళ మాటలునమ్మి కొంపంతా కొల్లబుచ్చుతున్నాడు. (తనలోతనే గొనుక్కున్నాడు.)

చలమయ్య : అదేందో ఆరిమాటలే ఏరుబాబూ.

దాసు : యేకేంది. కొమ్ములుతిరిగిన మొగాళ్ళయినా వాళ్ళిద్దరి మద్దెపడ్డారంటె గింగరాల్ దిరగాల్సిందె.

కొండయ్య : ఎంతమంది గింగరాల్ దిరగండె ఆరొందలెకరాల పొలం ఆరలచ్చకవెల. అంతపెద్దమేడ అవిరాయంటా యహా వాళ్ళకి. పజలసొమ్ము పంచదారతోసమానంలే.

చలమయ్య : ఎట్టయినా ఆళ్ళ తెలివె ఏరులె కొండలూ.

కొండయ్య : ఏంది. ఆరితెలివి నీతెలివి. ఆ పొలంవొదిలిపెట్టి నామాదిరి రెక్కలమీద బతకమను. తేలిద్ది.

ప్రసాద్ : రెక్కలమీద బతకాల్సిన ఖర్మ వాళ్ళకేమొచ్చింది. అన్ని అమిర్చిపెట్టి ఆసాములు, కూలీలు వున్నంత కాలం, యీ న్యాయసూత్రాలున్నంతకాలం అన్ని సుఖాలు వారివె. వారి ఆశకు అంతమె వుండదు.

జ్ఞానయ్య : అవును బాబూ. ఆశకంతంలెంటె జ్ఞాపకమొచ్చింది. యెనకటికోమారాజు.....

కొండయ్య : ఆఁ ఆఁ ఆఁ...చెప్పవేశాత్రం...(అందరూ ఆఁఆఁఆ)

అమరయ్య : (నారదచ్చి దానుకిస్తూ) ఒరే అబ్బాయ్ దాసూ ఇది కాస్త చీలువమ్మా! కాళ్ళకట్టతాడు బూత్రిగాసోయింది.

ప్రసాద్ : శాంతా కాసినిమంచినీళ్ళిచ్చిపో. (శాంత గ్లాసుతెస్తుంది)

దాసు : చెప్పుతాతా. మంచిశాత్రం జెప్పు.

శాంత : (పక్కనున్న కుండలో నీళ్ళుముంచి ప్రసాద్‌కిస్తుంది)

ప్రసాద్ : (మంచినీళ్ళు తాగి గ్లాసు శాంతకిచ్చాడు. శాంత గ్లాసు అందుకొని ఒక ప్రక్కగా కూర్చుంది.)

కొండయ్య : నిజవేనె నీ శాత్రం యిని శానాళ్ళయింది.

వీరమ్మ : (చాటలో బియ్యంపోసుకొనివచ్చి శాంతతో) కాస్త రాళ్ళేరమ్మా నాకక్కనపడిసావ్వ్.

చలమయ్య : కానియ్యవె సిన్నయ్యా.

జ్ఞానయ్య : ఊఁగొట్టండి మరి.

ప్రసాద్ : ఊఁ కానియ్.

శాంత : (రాళ్ళేరుతూ వడ్లగింజలు నోట్లో వేసుకుంటూంది.)

చలమయ్య : (నిదానంగా వినబోతూ అక్కడున్న గుడ్డలు మడుసుకుంటున్నాడు.)

జ్ఞానయ్య : అనంగసంగా పుజనీమాంకాళనే పట్టణాన్ని ఓ మారాజు పాలిత్తన్నాడంట. ఆయనఒకానొకనాడు మంత్రిని బిలిసి మంత్రీ మంత్రీ అతాశకి అంతంయెక్కడా అన్నాడంట. అనేలకి మంత్రి పుక్కిరిబిక్కిరి అయినవాడై సమాధానం చెప్పలేక సాలిసంత దివ్వాన్ని గట్టుకొని శాల్లో అశ్వాన్ని దీసికొని కాకులుదూరని కారడివి చీమలుదూరని చిట్టడివి గండాభేరుండాలు ఎలుగులు పులుగులు మద్దులు మారేళ్లు జెల్ల పిల్లలు రొయ్యపీతలు దాటి ఏడేడుపద్నాల్లు సముద్రాలు వెతికినా సమాధానం దొరకలేదంకె.

కొండయ్య : యిప్పటికి దొరికిసచ్చిందీ !

జ్ఞానయ్య : ఆమట్న పట్నానికి వచ్చాడంట.

కొండయ్య : తిరిగి తిరిగి యిసుగు పుట్టేందిగామాలు రాకసత్తాడా.

జ్ఞానయ్య : వచ్చీ ఆవట దండోరా ఏయించాడంట. ఏవఁని మారాజుగారి బీట్లో ఎవురు ఎన్ని అడుగుల గరికమేత్తే అన్నెకరాలు మారాజుగారు బవుమతి యిత్తారెహె అని దండోరా ఏంచాడంట. ఏయించాలకె అవ్వుళ్లోనే తయారయ్యారంట. ఎవురూ? యిద్దరు ఆశగొండోళ్లు.
(ప్రసాదు నవుతూ శాంతని చూచాడు.)

కొండయ్య : ఏవూర్లో లేర్లే.

దాసు : మద్దె నీదేందె.

జానయ్య : నేనెక్కువ తెచ్చుకోవాలంటె నేనెక్కువ తెచ్చుకోవాలని పోటీలమీద బీటి కొచ్చారంట.

చలమయ్య : సిన్నయ్యా, తెచ్చుకునేదేందె.

జ్ఞానయ్య : బవుమతి.

చలమయ్య : గరిక మేశా?

ప్రసాద్ : డబ్బుకో ఏపనైనా సాదిస్తాం. అనుకునే వాళ్లు ఆడబ్బుకోసం ఏ గడ్డైనాగరుస్తారు. ఏం కొండయ్యన్నా.

కొండయ్య : అవున్లే

దాసు : యిచ్చేవాళ్లుంటె కొండమామ వూరుకుంటాడా?

కొండయ్య : ఏవిఁయ్యో... హుఁ... (మీసంమెల్వి) బండపగల గుద్ది పావలా డబ్బులు కళ్ళజూత్తానయ్యా.

వీరమ్మ : (యింట్లోకి వైటుకి వస్తూపోతూవుంటుంది. యీసారి శాంతని జూచి.) ఒసేయ్. శాంత. మట్టితింటున్నా.

కొండయ్య : తిందువులె అమ్మా తిందువులె. నిమ్మకాయలూ, చింతపండూ పాలతాలకెలు.....

శాంత : కొండమావోఁ నా సంగ తెరగవ్.

దాసు : కుండెడు కూడుంచుకుని మట్టితింటం ఏందమ్మాయ్.

శాంత : ఎవురుదిన్నారయ్యా. ఆ (అనినాలక ఎల్ల బెట్టి నోరుమూపింది)

వీరమ్మ : (కొండయ్యనిజూచి, చిరునవ్వుతో) అ నేమాట అననిమాట తెలవదేంరా బొందడా.

ప్రసాద్ : ఎవర్నో ఒకర్ని ఏదోకటి అంటూవుండాలా కొండయన్నా.

జ్ఞానయ్య : అబ్బే ఎవరిసేతో ఒకరిసేత సివాట్లుతింటూంకెగాని వాడికి సమ్మంగవుండదు.

చలమయ్య : తిట్టేనోరు తిరిగేకాలు వూరుకోదుగాని నువ్వు కానియ్యి సిన్నయ్యా పోవాల.

శాంత : చెప్పతాతా.

జానయ్య : చెపుతానమ్మా. ఆఁ... ఆమట్టు నేంజరిగిందంకె... ఊఁ... ఊఁ... ఇప్పుడెక్కడిగొచ్చాం? (అంతానవ్వారు)

శాంత : ఆళ్లిద్దరూ పోటీలమీద బీటిగొచ్చారు.

జ్ఞానయ్య : ఆఁ... ఆఁ... వచ్చీ అట్టాదినిఅట్టాదిని నాలుగంళ్లు పొద్దుదాకా దిన్నారంట.

కొండయ్య : అబ్బా!

దాను : ఎహె నువ్వుండు.

జ్ఞానయ్య : తినాలకె నెవిరికితిరక్క. (ప్రసాదు శాంత నవ్వారు)

చలమయ్య : ఆఁ? (నోరుతెరిచాడు)

కొండయ్య : కాదుమరి.

వీరమ్మ : తుచ్. తుచ్.

దాను : తిరక్కా ?

జ్ఞానయ్య : నెవిరికి తిరక్క పొట్టలు భేరికుండల్లే వుబ్బుకరాను, చావను.

చలమయ్య : చచ్చారూ?

కొండయ్య : సావలా పాణాలిడిశారు... యిందుగ్గాదంటయ్యా మదమాంసాలు తినేవోళ్లకి మొదురు తక్కువనేది. అయితె శలమయ్య వుండంతసేపూవుండి. మాంచి మొనగాడి ముండమోపిపెళ్ళి ఏశినవే. (అందరూనవ్వారు)

చలమయ్య : (తల గీసుకుంటూ) అదిగాదులె.

కొండయ్య : యింకేందయ్యో! ఇగబోయ్యా ! (అందరూ నవ్వారు)

చలమయ్య : (బట్టలు మడుచుకొని వెళ్లిపోయాడు)

వీరమ్మ : అన్నానికి లేవండయ్యా!

ప్రసాద్ : లే దాసూ... తాతా...

జ్ఞానయ్య : వెళ్లొస్తా బాబూ.

వీరమ్మ : నువుగూడారావె సిన్నయ్యా.

ప్రసాద్ : భోంచెద్దాంరావె... కొండయన్నా.

(భోజనం ముగించుకొని చుట్టగాల్చుకొని అమరయ్య వీధిలోకెళ్లాడు. ప్రసాదుగూడా ఎంచుకోబైటకెళ్లాడు. యింతలో దాను తాతతో ఏదో చెప్పాడు. యింతలోకె ప్రసాదువచ్చి.)

ప్రసాద్ : ఉఁ... రండీ.

జ్ఞానయ్య : బాబూ వాళ్లకోవు త్తరంముక్క రాయరాదు.

ప్రసాద్ : ఎవరికె?

జ్ఞానయ్య : అదే! శాంతని అడిగిపొయ్యారె.....

ప్రసాద్ : వాళ్ళకా (ఆలోచిస్తున్నాడు.)

జ్ఞానయ్య : ఎదిగినబిడ్డని అట్టాపుంచటం.....

ప్రసాద్ : మంచిదిగాదనుకో.

జ్ఞానయ్య : దాని దరిద్రమేమో. తల్లిని దండ్రిని యిద్దర్ని కరువుజేసుకునే బాబు. నిజంగా అన్నజైలుకుబోయి ఆదరించే దిక్కులేక అల్లాడతంకె సమయానికి మీనయ్యమ్మ దగ్గరికి తియ్యబట్టి సరిపోయె. లేకపోతె దానిబతుకు ఏం గాను బాబు.

ప్రసాద్ : ఏదిచెయ్యటానికి ఎటూ తేలిచావకపోయెగా యీ పొలంగోల.

దాను : యీ వాయిదాలో అటోయిటో తేలుద్దనెగా పీడరూ.

ప్రసాద్ : అన్నాడనుకో.

జ్ఞానయ్య : ఏమీలేదుగాని బాబూ. దాన్నొక యింటిదాన్ని జేసి దానింటికిదాన్ని బంపితే దానిబతుకు అది బతుకుద్ది.

ప్రసాద్ : యిపుడుంది దానిల్లుగాకపోయిందంటగాని, రండి తరువాత మాట్లాడుకుందాం.

జ్ఞానయ్య : అరేయ్. దాసూ

దాసు : ఆఁ ఏందే.

జ్ఞానయ్య : పంతులు బాపయ్య పెజ్జీతగాడు మానుకున్నాడంటరా.

దాసు : నేనుంటానే

జ్ఞానయ్య : సర్లే. అన్నంతినిపోయ్ మాట్లాడుకో. (అందరూ కదిలారు.)

—(తెర)—

5_వ రంగం

ధర్మయ్యగారి యిల్లు.

(అంతా వెనకటిమాదిరిగానె ధర్మయ్య చాలా చిక్కాగా వున్నాడు)

శ్రీరంగం : (ప్రవేశించి) నమస్కారమండి.

ధర్మయ్య : అప్పుడే వచ్చావేం ?

శ్రీరంగం : యిప్పటికి తెవిఁలిచచ్చిందీ

ధర్మయ్య : చావదు. ఇప్పటికేగాదు. ఎప్పటికీ తెవిఁలిచావదు.

శ్రీరంగం : ఊఁ... యిందుకె చెప్పేవాడికి చేసేవాడు లోకువన్నారు.

ధర్మయ్య : ఎందుకయ్యా! వారం రోజుల్నాడు పందపట్టుకెళ్లినందుకా ఒక్కణ్ణే పంపనందుకా. అన్నారంట. అన్నారు. పైకందగ్గర చూపేశ్రద్ధ పనిమీదచూపొద్దూ.

శ్రీరంగం : చూపక నేనేం జేస్తున్నానంటారు.

ధర్మయ్య : ఏమీ చెయ్యటంలేదులె ఎందుకు.

శ్రీరంగం : నన్నేం చావమన్నారా చెప్పండి.

ధర్మయ్య : నీ ఖర్మంగాలింది. యీ పూరుగాకపోతె యింకో పూరు. అదీ గాదనుకుంటె కోర్టువ్యక్ష చెట్టు నీడైనా చాలనుకుంటావు.

శ్రీరంగం : మీరట్లా అంటారుగాని.

ధర్మయ్య : అనేదేముంది. పూరుమీద పూరుపడినా కరణం మీద కాసుపడదని...

శ్రీరంగం : ఊఁ...

ధర్మయ్య : నీ ఎద్దులుబండ్లు కదలండేముంది. నాకోసం మీరె

వరూ ఏశ్రీమా తీసుకోనక్క-ర లేదు లె. నా విషయం నేను చూచుకుంటాను. చేసుకుంటాను.

శ్రీరంగం : బైట ఎలావుందో ఏం జరుగుతుందో మీరు తెల్సు కోకండా.

ధర్మయ్య : తెల్సు. నాకన్నీ తెల్సు. నేనంత కళ్లుమూసుకూ-ర్చోటంలా నీమాదిరి.

శ్రీరంగం : ధర్మయ్యగారూ! వూరు వ్రియివేటుబోయి వూళ్లో పరపతిబోయి పోనీనోటుగూడా వాయించుకునే దిక్కు-లేక...

ధర్మయ్య : లేదనుకోటం ఎందుకు? అన్నీబోయినా నన్ను బట్టావుగా.

శ్రీరంగం : ధర్మయ్యగారు నేను మిమ్మల్ని బట్టానా?

ధర్మయ్య : అక్షరాలా.

శ్రీరంగం : ఆరోజు కాదన్నకొద్ది కోర్టుకెక్కింది మీరు.

ధర్మయ్య : కోర్టుకీడ్చింది మీరు.

శ్రీరంగం : నేనా?

ధర్మయ్య : మరి నేనా? నేనటయ్యా!

శ్రీరంగం : ఊఁ...ఎంతనాదనుకొని పైనవేసుకొని ప్రాకులా డినా చివరికి అనవలసినమాట అన్నేఅన్నారుగా ధర్మ య్యగారూ ఊఁ...సరేకానివ్వండి. నిజా నిజాలు ఎప్ప టికైనా తెలియువా అప్పుడైనా అనకపోతారా.

ధర్మయ్య : అప్పుడైనా యిప్పుడైనా ఎప్పుడైనా ఎవర్నేం అన వలసిన పన్నాకేం లేదులె.

శ్రీరంగం : యీ ముదనష్టపు వ్యాద్యంలో తలదూర్చిం దగ్గర నుంచి వేళకుతిండి తిప్పలనక కంటిమీద కునుకెట్లాటిదో

పోక ఎన్ని బాధలు పడుతున్నానో ఎంతమంది కాళ్లూ గడ్డాలు గరుస్తున్నానో.

ధర్మయ్య : ఎందుకూ అన్ని బాధలూపడి మీరుసాధించిన ఘన కార్యమేదో ఒక్కటివేలుమడిచి చూపండి? ఒక్కటి?

శ్రీరంగం : కాలం కల్సిరానప్పుడు. మనం ఏంజేస్తాం చెప్పండి. యీ మూడురోజులనుంచి కాలికిబలపం కట్టుకొని ఎన్ని వూళ్లు తిరిగానో....

ధర్మయ్య : ఏంలాభం. నలుగురు మనుషులు దొరకలా. వూళ్ళల్లో మనుషులే లేకుండా పోయారు.

శ్రీరంగం : ఏంచెప్పమంటారు. చుట్టుప్రక్కల వూళ్లు విపరీతంగా భయపడి పోతున్నాయి.

ధర్మయ్య : అవున్లేవయ్యా ఎవడన్నావింటె నవ్విపోతారు. భయపడుతున్నారట. భయం.

శ్రీరంగం: అవునండి. మనూర్రావాలన్నా మనింట్లోవుండాలన్నా ప్రతివెధవా పారిపోతున్నాడు. వూళ్లోవాళ్లుగోడకారని, చంపుతారని.....

ధర్మయ్య : వాళ్లు లక్షంటారు. నీ తెలివితేటలు ఏమైనట్టూ?

శ్రీరంగం : చెప్పానూ. అలాంటి పిచ్చివేషాలేమీ జరగవురా అబ్బాయిలూ అని.

ధర్మయ్య : ఎన్నో అన్ని చెప్పారు.

శ్రీరంగం : కనుక్కోండి.

ధర్మయ్య : ఎందుకూ.....ఇంతకీ వక్కటూ దొరకలేదన్నట్టేగా.

శ్రీరంగం : ఒకవిధాన దొరికాడా! యుగంధర ప్లానువేసి భగీ

రధ ప్రయత్నంజేస్తే చివరకి వొక్కడు చిక్కాడు. వంటకి.....

ధర్మయ్య : వంటకా?.....అద్దైనా?

శ్రీరంగం : ఆఁ... చెయ్యిదిరగా చేసేవాడేనటలెండి. మనిషి గూడా చాలామెత్తనివాడని.

ధర్మయ్య : ముందు మెత్తగానె వుంటాలె. నిన్నటిదాకా చెలమాయ చచ్చినకుక్కల్లే పడుండలా. నేడుగా నెత్తి కొచ్చిమొర్రిచ్చింది. మరి వాడ్నెప్పుడు రమ్మన్నా.

శ్రీరంగం : చెప్పాలెండి.

ధర్మయ్య : ఎప్పుడని?

శ్రీరంగం : రేపు... రేప్పొద్దు పొడిచేసరికి పంపించమన్నా.

ధర్మయ్య : ఎవరింకో.

శ్రీరంగం : వున్నాడులెండి. శ్రీరాంపురంలో మావేలు విడిచిన మేనల్లుడు.

ధర్మయ్య : వుంఁచె.

శ్రీరంగం : వాడిజీతం అదీ మాట్లాడి

ధర్మయ్య : పంపించమన్నావ్. నువ్వుమాత్రం మాట్లాడలా

శ్రీరంగం : అక్కర్లేదులెండి. ఆవూరు కరిణీకం వాడిదె. మంచి మాటకారిగూడాలెండి.

ధర్మయ్య : చచ్చాడులె నోర్ముయ్యవయ్యా!

శ్రీరంగం : అదిగాదండి.

ధర్మయ్య : ఏదిగాదండి... ఏదిగాదు. నీవల్ల ఏదిగాదు. ఎంత డబ్బు ఎంతడబ్బు వూళ్లో వెధవలుఅట్లా నీవిట్టానా. నన్నన్నిందాలా నాశనం జేస్తున్నారు. మీరంతా నన్ను

సాగనంపాలని జూస్తున్నారు. నాచావు కోరతన్నారు. నేనుండటం ఏ వక్కడికీ యిష్టంలేదు.

శ్రీరంగం : (మెల్లగా ఆఫీసుగదిలోకి జారుకుంటున్నాడు)

ధర్మయ్య : కానివ్వండి. కానివ్వండి. ఆగోజేవస్తే... ఊఁ... అక్కెక్కడికి..... విజయవాడ వెళ్లాలి.

శ్రీరంగం : ఎప్పుడూ?

ధర్మయ్య : ఇప్పుడే.

శ్రీరంగం : పని?

ధర్మయ్య : పనుండబట్టేపోవాలంటుంది. స్టే ఆర్డరునురద్దుజేస్తూ.

శ్రీరంగం : ఆఁ రద్దుజేస్తూ.....

ధర్మయ్య : సాగుజేసుకునేందుకు వాళ్లకిపర్మిషన్ ఇచ్చిందికోర్టు.

శ్రీరంగం : ఆఁ క్రిందికోర్టు తీర్పునే ఖాయంజేసిందన్నమాట.

ధర్మయ్య : ఎందుకు చెయ్యదు. న్యాయసూత్రాలు తెలియని వాళ్లంతా న్యాయాధిపతులుగా తూంకెక్కు.

శ్రీరంగం : హుఁ.....

ధర్మయ్య : అధికోత్పత్తికి ఆటంకమట ఆటంకం.

అమీనా : (వస్తూనే) నమస్తే సార్!

ధర్మయ్య : ఆఁ... ఆఁ.....

శ్రీరంగం : ఓ! అమీనాగారా... రండి. రండి.

అమీనా : వేలం నోటీసు తెచ్చా సార్.

ధర్మయ్య : ఆఁ

అమీనా : వేలం నోటీసులు.

ధర్మయ్య : ఏవీ?

శ్రీరంగం : ఆఁ ఆఁ అవెలెండి.

అమీనా : తొందరగా ఆచాటింపువిషయంజూస్తే నేవెళ్తానండి.

శ్రీరంగం : భోంచెయ్యకుండానే.

అమీనా : ఆఁ యిప్పుడిక భోజనం కుదిరేట్టులేదులేండి.

శ్రీరంగం : అమ్మా, అకాలం అయిపోతేనూ. అన్నందినకుండా మిమ్మల్ని ప్రాణంవుండగా బోనిస్తానా?

అమీనా : కాదులెండి. యింకా మూడూళ్లున్నాయ్.

శ్రీరంగం : సరే మీయిష్టం పదండి. మాట్లాడుదాం. (కూర్చుంటున్నాడు)

ధర్మయ్య : యిదిగో శ్రీరంగం.

శ్రీరంగం : ఆఁ ఆఁ.....

ధర్మయ్య : మాట. (శ్రీరంగం వచ్చాడు.) కరణం ఏమన్నా పేచీ పెడతాడేమో?

శ్రీరంగం : ఆయనేం పెడతాడుపేచీ యీ విషయంలో ఆయనా గొంతువరకున్నాడు.

ధర్మయ్య : అంటే?

శ్రీరంగం : ఏవుందండీ జమాబందిమామూళ్ళమీద, జాయింటు పట్టాలమీద పోరంబోకు చెట్లమీద

ధర్మయ్య : ఆఁ ఆఁ ఆఁ

శ్రీరంగం : పది పన్నెండొందలు గిడుతుండేవండి.

ధర్మయ్య : ఆఁ.....

శ్రీరంగం : ఆఁ మరీ వచ్చే పొయ్యేవారందరికీ కోళ్ళని కొక్కరాళ్ళని విందులని వీరంగాలని ఎట్లా వెళ్లదీస్తున్నాడంటారు.

ధర్మయ్య : ఊహూఁ...సరే జాగ్రత్తగా సరిజేసుకురా.

శ్రీరంగం : ఊఁ...ఊఁ (వాకిలిదాకా వెళ్లాడు.)

ధర్మయ్య : చూడూ, మరీయన విషయం.

శ్రీరంగం : ఆఁ ఆఁ..... (వెళ్ళాడు.)

ధర్మయ్య : (అటుజూస్తూ) జీతగాళ్లని మాట్టాడుకొచ్చినట్లే జేశేవ్. (అంటూపచార్లుజేస్తున్నాడు. బైటుకారుహారను(మోగింది) ధర్మయ్య అటుచూచాడు.) నమస్తే! నమస్తే

సర్కిల్ : నమస్తే!

ధర్మయ్య : దయచేయండి. దయచేయండి.

సర్కిల్ : దయచేసేట్టేవుంది. యీ వూరు మాప్రాణాలు తోడ్టేట్టువుంది.

ధర్మయ్య : అందుకేగదండి అన్నికబుర్లంపాను.

సర్కిల్ : మీకేం మీరెన్ని కబుర్లైనా అంపుతారు.

ధర్మయ్య : అంపక, అనవసర ప్రచారాన్ని అరికట్టక చేతులు ముడుచు కూర్చుంటామంటండి.

సర్కిల్ : మీరెందుకూర్చుంటారు.

ధర్మయ్య : ఎలాకూర్చోవండి. ఎవరివైనా...

సర్కిల్ : మీరుకూర్చోరు. మమ్మల్నికూర్చూనూ కూర్చోనివ్వరు. అస్తమానం చస్తున్నాం మీ పిటిషన్లుతో మహా జర్లతో.

ధర్మయ్య : మహజర్లేనా! వాళ్ళమాటలు, మీరు లంచాలకి, తలవంచారని

సర్కిల్ : వాగేస్తున్నారు.

ధర్మయ్య : వూరంతామొతమోగిస్తున్నారు. కాదంటె; కయ్యా నికాలుదువ్వ తున్నారు. అన్నిప్లాన్లూ వేస్తిమి, అంత హడావుడిజేస్తిమి. చివరికి ఏనుగుసామెత జేస్తిమి.

సర్కిల్ : చేశాం. అనవసరంగా వాళ్ళని అరెష్టుజేశాం, లేని పోని రిస్కునెత్తికి జుట్టుకున్నాం.

ధర్మయ్య : ఏం మాటలండి.

సర్కిల్ : నావా! మీపాయింటు ఏది? ఏకోర్టులో నిలిచిందో మీరు చెప్పండి?

ధర్మయ్య : దానంతటది ఎలాగిలుస్తుందండి.

సర్కిల్ : నోట్లోనాలిక లేని పొట్టకూటి వెధవల్ని పోగుజేస్తిరి వాళ్ళతో నానాయాతనాపడితిమి. తీరా బోనెక్కిస్తే తై. తై. తె. మ్మ్మ. మ్మ్మ. మ్మ్మ.

ధర్మయ్య : ఏమైనా పోయారని పోయినమాటకాదుగాని దేని కైనా ఆ యింగ్లీషువాళ్ళని చెప్పుకోవాలండి. వాళ్ళ మతలబేవేరు.

సర్కిల్ : వాళ్ళమతలబును. వాళ్ళన్యాయ సూత్రాలను కాద న్న దేమున్నదండి?

ధర్మయ్య : కాదన్నారా కావాలన్నారా అనేదికాదండీ. కావ లిసింది కార్యసాధన. ఏదోవిధంగా యీ జనాన్ని అదు పులో పెట్టంది కాలుకదపటానికి వీలుండదంటాను.

సర్కిల్ : వీలుండదనుకుంటె కానివ్వండి. పాపం అనివొదిలేస్తే

ధర్మయ్య : పాపం అనుకోబట్టే పెచ్చరిల్లిపోతున్నారు.

సర్కిల్ : అందుకే కానివ్వమంటున్నాగా; పై ఆఫీసరుగూడా మంచివాడొచ్చాడు.

ధర్మయ్య : ఆఁ!

సర్కిల్ : ఆఁ. అయినాచేసేది కాస్తఘట్టి ప్రయత్నంగానె చెయ్యాలి.

ధర్మయ్య : గట్టిప్రయత్నమే చేద్దాం. కాకపోతే వెయ్యనుకున్న ఓట యింకోవెయ్యి. లేవండి. యీరోజే ఆర్డరు

వేయించుకొద్దాం. ఏమైనాసరె వాళ్ళ ఆర్డరు రద్దు చేయించాలి.

సర్కిల్ : ఆగండి. పెద్దఆఫీసర్లతో కూడిన వ్యవహారం. మన ఆదుర్దాకొద్దీ పనులు జరుగుతాయా?

ధర్మయ్య : ఏం? పర్మిషన్ పుట్టించలేమంటారా?

సర్కిల్ : ఏదో కారణం చూపెట్టాలిగా.

ధర్మయ్య : కారణం లేకపోవటమేం. యిదంతా ఏవిటంటారు. పీళ్ళంతా వూకుమ్మడిగా నా భూముల్ని ఆక్రమించుకోవటం నా యింట్లో పనిపాటలు చేయకుండా నన్నిని విధాల వూరంతా ఎొత్తిడిచెయ్యటం కారణంకాదంటారా? నా ధన ప్రాణమానాలకు రక్షణేవిటి.

సర్కిల్ : అంతదూరం ఆలోచించాల్సింది ప్రభుత్వంఅనుకోండి.

ధర్మయ్య : ప్రభుత్వం అయినా పెద్ద ఆఫీసరైనా యీజబ్బు నాతోనె పోతుందనుకుంటున్నారా!

సర్కిల్ : ఎనరేమనుకున్నా రోజులు మారాయ్ సార్.

ధర్మయ్య : ఏం మారాయండి యీరోజుకి వందలెకరాలకి శిస్తు చెల్లిస్తుందెవరు? ఇన్‌కంటాక్స్‌లిచ్చేదెవరు? సూపర్ టాక్స్‌కట్టేదెవరు? మరణసుంఖాలు ఎక్కడ వసూలు అవుతున్నాయ్?

సర్కిల్ : నిజమె మరి.

ధర్మయ్య : కోట్లకొద్దీ అప్పుకావలసిన్నాడు మేమా? మాకు రక్షణిహ్వాల్సొచ్చేవ్వటికి రోజులు మారాయంటారు? ఏమిటండీయిది.

సర్కిల్ : (నవ్వాడు) మీరొచ్చింది స్టేషనుదాకనెగా సార్.

(నవ్వాడు) సరె మీ ప్రయత్నంలో మీరుండండి. నేతీసుకునే జాగ్రత్త నేనూ తీసుకుంటాను.

ధర్మయ్య : ఎప్పుడో తీసుకోవటంగాదు. లేవండి. చెప్తా.

సర్కిల్ : యిప్పుడే వెళ్దాం అంటారా.

ధర్మయ్య : ఆఁ...

సర్కిల్ : (ఆలోచిస్తున్నాడు) యిప్పుడు కుదిరేట్లులేదే.

ధర్మయ్య : ఏమిటంటారు?

సర్కిల్ : శలవు పెట్టబోతున్నానండి. యివుడు మళ్లీ యీవ్యవహారంలో తలదూరిస్తే యింటివనులు కుంటుపడేట్లున్నాయి.

ధర్మయ్య : అదేమిటండీ మీరు వుండగానే యీ వ్యవహారం అటోయిటో తేల్చాద్దాం అనుకుంటుంటె.

సర్కిల్ : నిజమెమరి ఏంచెయ్యను.

ధర్మయ్య : ఏమంత ముంచుకొచ్చిందంటారు. ఎందుకు శెలవు పెట్టడం.

సర్కిల్ : పెద్దమ్మాయి పెండ్లి తలపెట్టానండి. నిన్ననే సెటిలైంది.

ధర్మయ్య : ఆహాఁ... (మొఖం ముడుచుకుంది)

సర్కిల్ : పది రోజులనుంచి నానా అగచాట్లూ పడితె 15 వేలు ఇస్తేనేగాని పిల్లేదనిమొండికేస్తే సరె పోనీలెమ్మని అంగీకరించి రేపు 18వ తేదీ ముహూర్తం స్థిరపర్చాం.

ధర్మయ్య : శుభస్యశీఘ్రం... కానివ్వండి. ఏంజేస్తాం.

సర్కిల్ : ఎందుకు ప్రసాద్‌వాళ్లను మునసబు యింటికి పిలిపించిపెట్టవలసిన నాలుగు చివాట్లూ గట్టిగా పెట్టేవెళ్తాలెండి... ఊఁ... మరి మీరూవచ్చి ఆ పెండ్లి నాలుగుడియలూ వుంటె.....

ధర్మయ్య : ఓ... తప్పకండానూ, మీమాట కాదంటానా.

సర్కిల్ : అన్ని విషయాలూ అక్కడ్నే తేల్చేద్దాం. మీరు కొంచెం ఘట్టి ప్రయత్నంగానె రండి.

ధర్మయ్య : ఆఁ... ఆఁ...

సర్కిల్ : నమస్తే!

ధర్మయ్య : ఆఁ...ఆఁ... నమస్తే! నమస్తే! పదండి. (సర్కిల్ వెళ్ళాడు. ధర్మయ్య వాకిలిదాకాపంపి అటేజూస్తూ) గుట్టిగుండ్డి దైనా దానాకి తరుగులేదని చేసింది లేకపోయినా చేతులుమాత్రం చాపుతుంటారు. పెండ్లి తలపెట్టాడంట. పెద్ది. (అటూయిటూ పచారు జేస్తున్నాడు.)

శ్రీరంగం : ఆఁ... యిక లేవండి.

ధర్మయ్య : ఏఁవన్నాడు. పెట్టాడా సంతకం.

శ్రీరంగం : లక్ష దెప్పుళ్లు దెప్పాడు.

ధర్మయ్య : కరణం.

శ్రీరంగం : ఆఁ! ఆయనకి కష్టంవచ్చినప్పుడు ఎవరూ ఆదుకోలేదట. ఎవరికే దొచ్చినా తానేదో.....

ధర్మయ్య : మిడికాడులె పద.

శ్రీరంగం : చివరికి చేశాడులెండి.

ధర్మయ్య : మరి... యీయన

శ్రీరంగం : చాటింపువేసినట్లు రాసుకుపొయ్యాడులెండి.

ధర్మయ్య : అదిసర్లేవయ్యా! ఎంతలో సరైయ్యాడూ అని.

శ్రీరంగం : ఆఁ ఎంతా? ఏభై

ధర్మయ్య : వెళ్ళాడా.

శ్రీరంగం : ఆఁ వెళ్ళకఇక్కడికెందుకూ, వెధవబేరం. మీరు లేవండి.

ధర్మయ్య : లేవటంసరేగాని ముందాబ్యాంకిఎక్కౌంటుచూడు.

శ్రీరంగం : ఏం జూడమంటారు.

ధర్మయ్య : డబ్బు ఎంతుందో చూడవయ్యా

శ్రీరంగం : చూసేదేముంది. పాతిక వేలున్నాయ్.

ధర్మయ్య : హూఁ...పాతిక వేలదాకా దేకిందీ! సరేభోంచేసిరా.

శ్రీరంగం : ఆఁ యిప్పుడిక భోజనంలేదూ నిద్రాలేదు.

ధర్మయ్య : ఊఁ...అదేమిటి! అన్నం తినకండానా! యిది యివ్వాళటికో తెగేదా చచ్చేదా

శ్రీరంగం : అంతగా అయితే అక్కడే ఒక అణా అరటిపండ్లో ఏవో సరిపెట్టుకోవచ్చులె పదండి.

ధర్మయ్య : సరే; పద. ఎన్నివేలు ఎదురుపెట్టినాసరే యీ ఆర్డరును రద్దుచేయించాలి. (లోనికెళ్లారు - తెరలో పాట)

రొక్కముందని మిడిసిపడతావా
భోగాలగని - వా
పెక్కు జగతిని ధిక్కరించేవా.
మిట్టిపడి కాలాహి చీమలు
చుట్టబడి నశియించినట్టులు
నిక్కముగ చిక్కులకు చిక్కి
సృక్కెదవు నిక్కురా కుక్కా- ॥నీతి

(పాట అయిపోతూండగా ధర్మయ్య, శ్రీరంగం బైటకెళ్తారు)

(తెర)

6-వ రంగం

(ఉరుములు మెరుపులతో వానకురుస్తోంది. కోడి గూసింది వాన వెలిసింది. ఎక్కడో ఒకగంభీరమైన స్వరం యిలా వినిపిస్తోంది)

కుక్కుర్రో యని తొలికోడి కూసెనపుడె
వృక్షములనుండి లేచిన పక్షులటుల
మసగచీకటి ముసుగులో మసలుచున్న
పేదలోకము బ్రతుకును వెతకసాగె.

(తూర్పున పొద్దు పొడుస్తోంది. రైతులంతా ఏరువాక హడావుడిలో వున్నారు)

శాంత : (పసుపు కుంకుమతో వున్న పళ్లెం తీసుకొని యింట్లోనుండి బజారు వైపుకు వెళ్లుతూ)

– పాట –

సాగవయ్యా ఏరువాక ఆసామి
ఆపవయ్యా కరువుల రాక ,,
నీటుగ తలపాగ చుట్టీ ,,
కోకేరు తీరిచి దిద్ది ,,
చేలన్నీ అరకలనుయమూ ఆసామీ
సాలుకు వెయిపుట్లనుమోయీ ,,
పంటలు మాబాగా పండి ,,
యింటింటాసందంనిండి ,,
ఆగిపోవు నాకలిశోకం ,,
అన్నదాత అంటది లోకం ,,

(పాట పూర్తికాగానే పళ్లెం చంకలోపెట్టుకొని వీధిలో కెళుతుంది)

ప్రసాద్ : (బుజాన చండ్రకోల, తలగుడ్డ, చేతిలో ములుగ్రతో శాంత

కేసుకొస్తూనే) ఓహో ! యింకా బొట్లూ బోణాలకాడ వుండె వ్యవహారం ... అమ్ముందా ?

శాంత : (నవ్వింది ముందు) లేదు. విత్తనాల జొన్నలు తీసుకురా బోయింది. (అంటూ సాగింది)

ప్రసాద్ : (శాంతను ఆదోమాదిరిగాజూస్తూ) అబ్బో సాలుకు వెయ్యి వుట్లు పండాలిగామాలు యీ సంవత్సరం.

శాంత : (తిరిగి ప్రసాదువంక చూస్తూ) ఓఁ (నవ్వుతూ వెళుతూండగా)

ప్రసాద్ : ఆఁ ... (అంటూ అడ్డంవస్తాడు)

(యింతలో వీరమ్మ వస్తుంది)

వీరమ్మ : కానియ్యమ్మా కానియ్యవే.

ప్రసాద్ : (కంగారుగా యింట్లోకెళుతాడు. శాంత బైటకెళుతూంది)

వీరమ్మ : ముసలయ్యొస్తే అరుస్తుంటాడు. ఎంత పొద్దుకాడ లేసినా చింతకుంటకాడె అన్నట్టుందేమె పాడైన వని. (యింట్లో కెళ్ళింది)

ప్రసాద్ : (గుడ్డచుట్టివున్న మువ్వలపట్టిడ తీసుకువచ్చి దులుపుతూ సుబ్రం జేస్తుంటాడు. యింతలో కొండయ్య వచ్చాడు.) గొర్రుకట్టించ టం అయిందా?

కొండయ్య : ఓ.

ప్రసాద్ : గింజలుమూడుచక్కలా సమానంగారాల్తున్నాయ్యా?

కొండయ్య : ఓ. ముప్పెర్ర.

ప్రసాద్ : అయితే కాస్త గొర్రుకుఅంటురాయి. అదిగో సిసా.

కొండయ్య : (సీసాదగ్గరకెళు తున్నాడు)

ప్రసాద్ : ఆ యారగట్ట సామానుగూడా తీసికెళ్ళి ఒకేసారి కోసేశేస్తే పోద్దిగా?

కొండయ్య : (యారగట్ట సామాన్లుతీస్తూ) దాగయ్యోడి బాబూ

ప్రసాద్ : జీతంలో కెళ్ళాడుగా.

కొండయ్య : ఎళ్లాడూ? (అంటూ బైటకెళ్ళాడు.)

వీరమ్మ : (యింట్లోనుంచి వీధిలోకెళుతుంది)

ప్రసాద్ : ఆఁ... ఎక్కడికమ్మా!

వీరమ్మ : చంద్రమ్మగారి కోటమ్మని పిల్లి పిసర్లడిగితె గోగిత్తుల్లో రుకుతయ్యత్తాంది. య్యియిచ్చి అమ్మి తెద్దావఁని.

ప్రసాద్ : అమ్మా! పంతులు బావయ్యగారింట్లో తియ్యదోస గింజలుండాలే వాళ్లమొరిగనేలోనిపుడుపూరాగ్గానిసినియ్.

వీరమ్మ : ఏమోరా! ఆయనసలె గుబుళ్ళ మారాడు. ఏవం టాడో ఏమో.

ప్రసాద్ : ఆయనమాట ఆయనకే వుంటుంది. ఒకఅడుగేసిరా మ్మా..... అమ్మా. లేకపోతె చంద్రమ్మని పంపించే.

అమరయ్య : (వీరమ్మ కెదురై) యింకా కొంపలుపట్టుకొని తిరిగే కాడనేవుంది. తేలిరానియ్యబాక. (ప్రసాదునిజూచి) రెండో అరకెవురదయ్యా.

ప్రసాద్ : వెంకట్రాయుడిదె.

అమరయ్య : దున్నలుగదూ.

ప్రసాద్ : అయినా బాగానె బోతయ్యే!

అమరయ్య : ఏంవేడుత్తయ్యో! మరిత్తనాలు పెట్టటానికి ఎవర్ని పిల్చా.

ప్రసాద్ : కొండయ్యని పిలిస్తినే! అడేం. ఇవ్వాళ్లల్లా మనవన్లోనే వుంటాడు.

అమరయ్య : ఎక్కడన్నా మానెడుగింజలు దెచ్చుకునేవోణ్ణి వాణ్ణెందుకు బిల్చావురా. ఎట్టోకట్టా ఆనాలుగుగింజలు నేనే రాలిపేవాణ్ణిగా.

ప్రసాద్ : అట్టావుండి అరకమ్మటి తిరుగుతా. మంచివనే. మసు
గులో తిరగ్గూడదన్నాడు డాక్టరు.
అమరయ్య : పొద్దుట్నుంచి తలనాదు. లే త్తేయిసిరే త్తందయ్యా.
ప్రసాద్ : అందుకనేనా అరకమ్మట తిరుగుతానంటన్నావ్.
కొండయ్య : (వస్తూ) అవఁరయ్య బాబూ పదునైందా పొలం.
అమరయ్య : బుంగపోత పోస్తే పదునుగాపోటం ఏందిరా.
(లోనికెళ్లాడు)
కొండయ్య : దేవుడు గల్లనిసూపే నూత్తండాడు. మడుసులుకె
పుట్టింది. మాయ తెగులు. ఏంది బాబూ యీరుమల్లీ
సంచులు పుచ్చుకొని పెద్దోరుసుట్టూ పదచ్చనం చేత్త
న్నారంట.
ప్రసాద్ : తిరక్క మాటల్తో వదిలిపెడతారా? పొలం! సరె
గాని నువ్వు అన్నం దినొచ్చావా.
కొండయ్య : సద్ది దాగొచ్చాలె. మరేంటింకాలశం. వూళ్లో
అరకలన్నీ పోతంకె.
ప్రసాద్ : అయిందైంది. (పట్టెడ రుద్దుతున్నాడు)
(శాంత పూజ పూర్తిచేసుకుని వస్తూ పళ్ళెంలోవున్న పసుపుముద్ద
కొండయ్య నోట్లోకుక్కి యింట్లోకి పరుగెత్తింది)
కొండయ్య : తు. తు. తు. చూడు బాబూ చూడు.
ప్రసాద్ : శాంత. శాంత.
కొండయ్య : అదేంది. మళ్లీ బెట్టమనా?
వీరమ్మ : (వచ్చింది) ఏందిరా యీగోల (కొండయ్యనుజూచి నవ్వింది)
శాంత : (యింట్లోనుంచి నవ్వుతూవచ్చింది)
కొండయ్య : చూడమ్మా. (అని నోరు చూపించాడు)
శాంత : పెట్టమన్నాడత్తయ్యా! మా అప్ప అన్నంపెట్టనందంట.
కొండయ్య : అంటా. అంటా. (ప్రసాదుతో) అబ్బాయ్ నెపు

తుండా. నాగ్గనక కోవంవచ్చిందంటె మంచోడ్డిగాదు. ఊఁ ... ...

ప్రసాద్ : (నవ్వుతూ ముద్దులపట్టెడ గలగలా మోగించుతూ బైటకెళ్లాడు)

శాంత : (చిరునవ్వుతో సిగ్గుతో ఇంట్లోకెళ్ళింది)

అమరయ్య : (ఇంట్లోనుంచి పొగాకు పాయదీస్తూ వచ్చి) తుమ్మేరు దగ్గేరు పదండిరా కొండలూ, ఆ నాలుగ్గింజలూ సల్ల బూట రాలిపిరండిరా. అబ్బాయ్! ఓరబ్బాయ్.

వీరమ్మ : రామ్మ రావె యిత్తనాల్ సర్దుదాం. కొండయ్యా.

అమరయ్య : ఏవిఁరో.

ప్రసాద్ : ఆఁ. ఆఁ. (వచ్చి) ఏవిటి? నాన్నా!

అమరయ్య : నూడయ్యా! చుట్టూకారుజొన్న పట్టెలే. రెండు గొర్లుదట్టంగానే పెట్టించు. పిల్లి పిసర్లు కొంచెం ఎక్కువ గానే గలుపులె. ఆఁ... పల్లులో కొచ్చాక క్రిందకీ మీదికి ఒ గొర్రుపెట్టించు గోగులపట్టె.

ప్రసాద్ : సర్లే (గబగబా బైటకెళ్లి అక్కడనుండే బిగ్గరగా) నాన్నా మరి కందో?

అమరయ్య : చారెడుసేలో పట్టెలెందుగ్గాని. సాలుకందే పెట్టించరోయ్. ఓయ్.

ప్రసాద్ : (దూరంగా) ఆఁ...ఆఁ...

కొండయ్య : (ఇంట్లోనుంచి యిత్తనాలుపోసిన అలుకుతట్ట నెత్తిన ఎత్తుకుని వచ్చాడు.)

అమరయ్య : అరేయ్ కొండలూ పైరెట్టుండాలో తెల్సా. కర్ర కక్రంటకుండా అచ్చన గాయలుండట్టుండాల. (కొండయ్య వెనుక వీరమ్మ శాంత వచ్చారు.)

వీరమ్మ : అమ్మోవ్! మద్దాలే. చారెడుబియ్యం ఏయించి

యిసిరి జావగాసి మీ మావయ్యకి (చెప్పిముందుకు సాగుతున్నారు.)

అమరయ్య : సర్లే పద్దురూ.

అమీనా : అమరయ్యగారూ. అమరయ్యగారూ.

అమరయ్య : (పచ్చి) ఎవురూ.

అమీనా : అమరయ్యగారు మీరేనా

అమరయ్య : నేనేనండి.

అమీనా : యీ యిల్లుమీదేనా?

అమరయ్య : మాదె. ఎందుకు?

అమీనా : ఆ అరకా మీదేగా?

అమరయ్య : ఆఁ ఆఁ

అమీనా : (బైటకువచ్చి) ఏవండి. ఆ అరకని పోనీయకండి.

కొండయ్య : సుబవాంట ఏరువాక సాగబోంతలేనేమో...

అమీనా : సాగావులె ముందాబుట్టకుడపెట్టవోయ్.....

అమరయ్య : ఎందుకండి?

అమీనా : ఎందుకా ధర్మయ్యగారికి 17 వందలు బాకీవున్నందుకు

ప్రసాద్ : (అరక ఆపివేయగా, యింతలోకి వచ్చాడు.) 17 వందలూ

అమరయ్య : 7వందలేనండి. ఏవఁయ్యో(శీర్షంగాన్ని అడుగుతాడు.)

అమీనా : 7 వందలో 17 వందలో ముందు డిక్రీవినండయ్యా.

విజయవాడ డిస్ట్రిక్ట్ మునసబ్‌కోర్టు వరిజనల్ సూట్ నెం. 318 of 1952వ. సంవత్సరం.

వడ్డీకాసులు ధర్మయ్య ..... వాది.

డిక్రీహోల్డర్.....

ఎదిరి... నేరని అమరయ్య... ప్రతివాది.

జడ్జిమెంట్ డెటార్.

ప్రతివాది ధర్మవరంగ్రామకాపురస్తుడు నేరని వెంకయ్య కుమార్డు అమరయ్యవల్ల వాదికి రావలసిన ప్రోనోటు బాకి 17 వందల రూపాయలున్నూ అందుపై 12% చొప్పున దావా తేదీవరకు వడ్డీయున్నూ సదరు తేదీ నుండి 6% చొప్పున దరిమిలా వడ్డీయున్నూ యీదావా ఖర్చులున్నూ మొత్తం 2083-11-9 లు. ప్రతివాది స్థిరచరాస్తులువల్ల రాబట్టవలసి యున్నది. కాబట్టి యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తియున్నూ, యితర చరాస్తులున్నూ, వాది ఏజెంటు వాయిదాల శ్రీరంగంగారికి వప్పగించవలసినది. ఆటంకపరచే ఎడల పోలీసు సహాయంతో ప్రతివాదిని ప్రతివాది మనుషులను తొలగించుటకు అధికారము యివ్వడమైనది.

నాచేవ్రాలున్నూ కోర్టు మొహరున్నూ వేయబడినది—

ప్రసాద్ : ప్లయింట్ చేసిందీ డిక్రీ పొందిందీ మాకేం తెలియక్కర్లేదేమండీ? (వీరమ్మ కాంతకేసో చెప్పింది. కాంత బైటకి పరుగెత్తింది)

అమీనా : ఎట్లా తెలుస్తుందండి. వచ్చినోటీసులు వచ్చినట్టి తిరగొట్టిస్తే.

అమరయ్య : నోటీసులువచ్చిందెప్పుడూ తిరగొట్టించిందెప్పుడూ! ఏవయ్యా! శ్రీరంగం?

కొండయ్య : మాట్లాడవేవయ్యా అడిగేది నిన్నుగాదు.

అమీనా : ఏవిటయ్యా ఆయన్నడిగేది నిన్నడిగేది. ముందు యిల్లు ఖాళీజేసి బైటకి నడవండి.

అమరయ్య : ఎందుకు వెళ్లాలి. చస్తే ఎల్లను. నాదీయిల్లూ పొలం. ఎవడబ్బా సొత్తేంగాదు.

అమీనా : నిన్నటిదాకా నీదె.

అమరయ్య : ఎప్పటికీనాదె. నే చచ్చేదాకానాదె.

అమీనా : యిప్పట్నించి ధర్మయ్యగారికి హక్కేర్పడిందయ్యా. ఇదేం అల్లాటప్పా వ్యవహారంగాదు. బుఖాయిస్తేపోను. ప్రభుత్వ వుత్తర్వు.

కొండయ్య : ఏ పెభుత్వవండి.

అమీనా : మీ ప్రభుత్వమేనయ్యా.

కొండయ్య : మా పెబుత్వమె మా రాజుల పెబుత్తమె 7 వంద లని 17 వందలుజేసి ఎవుడికొంప ఎవుడికెయ్యాలని!

అమీనా : ఆమాట ప్రభుత్వాన్ని అడగవోయ్.

కొండయ్య : యెవురితో చెప్పిజేసిందీవనిపెబుత్వం. ఎవరితో చెప్పకుండా చెయ్యకండా జపుతులు ఏలాలు అన్నీ ఆరిట్టం మీయిట్టవేనే?

అమీనా : (తగ్గాడు.) అవన్నీ మీరు కోర్టుద్వారా రుజువుజేసు కోవాలండి. మీకు తెలియదు; యిదిమాడ్యూటీ.

కొండయ్య : ఎద్దీనిందంపె గాటకట్టేయమంటవేనా? దూటీ అంట దూటీ.

అమీనా : యింతకి మీరనేదేమిటండీ. కదలమంటారా?

ప్రసాద్ : అదీ ఒక నేరమేగా.

అమరయ్య : నేరం. నా యింట్లోనేనుంటం నేరం.....కాదు.

ప్రసాద్ : అవున్నాన్నా మనింట్లోమనం వుండటం నేరం చమ టోడ్చి పండించటం నేరం పనిచూపించ మనటం నేరం పిల్లాజల్లా పచ్చపచ్చగా బ్రతికేది నేరం.

అమరయ్య : కాదు. కాదు. నేరంకానేకాదు. నాదీ యీయిల్లు ఏపైనా నాదెయిల్లు.

ప్రసాద్ : నాన్నా. యిపుడీ యీయన్ని కాదంకు పోలీసులు వస్తారు. పరువు మర్యాద పాటించకుండానే బలవంతాన బజార్లో కీడుస్తారు, అదేవంకు ఏమైనా జేస్తారు.

అమీనా : అమరయ్యగారూ.

అమరయ్య : ఏంబాబూ! మీరూ పిల్లాజల్లాగలోరేగా మాకుంది ఆరెండకరాలు యీ కొంపేనే. యీకాస్తభోతే మేమెట్టాబతికేట్లు చెప్పండి. నాయం యిసారిచ్చండి.

అమీనా : నాన్యాయం ఎవరికొచ్చావాలి చెప్పండి. చెప్పింది. చెయ్యటమెగాని చెప్పిచేయించే అధికారం మాకులేదు.

ప్రసాద్ : అవును లేదు. మీకేగాదు. దున్ని పండించి దేశానికి జీవంపోసే ఆసాములకే లేదు. ఒక్కసారి ప్రభువైన వాడు. ఎంతక్రూరంగా ప్రవర్తించినా ఎంతదుర్మార్గంగా పాలించినా ఎన్ని దౌర్జన్యాలు చేయించినా వాడిని గద్దె నుంచి దొర్లించే అధికారం ప్రజలకే లేకుండా పోయింది. ఎపుడు ఎందుకులేకుండా పోయిందో ఎవరికీ తెలియదు.

శ్రీరంగం : ఏవిటండీ యీ సోది.

అమరయ్య : ఏందిరా. సోదంటరా. మాసోపనీకు సోదైందంటరా. (చూడికెళ్ళాడు)

అమీనా : అమరయ్యగారూ.

కొండయ్య : తన్నూ యీడబ్బ ఎవడడ్డంవస్తాడో చూద్దాం.

దాసు : (తీక్షణంగా వస్తూనే) దొంగనోట్లు పుట్టించి ఎవుడిదీపం తీద్దాం అనుకున్నావురా.(కొట్టబోయాడు. ప్రసాద్ ఆపాడు.)

ప్రసాద్ : దాసూ! - ఆగు...

దాను : ఆగండి. యీడిపాణాలు తియ్యాలి.

ప్రసాద్ : దానూ. (పెద్దగాఅని వాటేసుకున్నాడు)

అమీనా : చూడండి. అన్ని ఆర్డర్లు దీసుకొచ్చిందాయన. అమలు జరపటానికొచ్చిన మా దేముంది చెప్పండి. మేంగాదంటె మరొకరైనా వచ్చేదేగా. మీరేదన్నా అడగదల్చుకుంటె ఆ ధర్మయ్యగార్ని అడగటంమంచిది.

అమరయ్య : అవును. ఆయన్నే అడుగుతా. ఆయనకాళ్లే పట్టుకుంటా. నాకింత కూడుబెట్టమని ఏడుకుంటా (గబగబా బైటకెళ్ళుతున్నాడు. అమరయ్యతో బాటు)

ప్రసాద్ : నాన్నా!

వీరమ్మ : నాయనా.

ప్రసాద్ : (తెరలో) దానూ. (అందరూ బైటకెళ్ళారు)

అమీనా : ఉఁ... ఉఁ... యింటికి తాళం బెట్టండి శ్రీరంగం గారూ.

శ్రీరంగం : (వల్లుతూ)

పరిత్రాణాయ సాధూనాం
వినాశాయచదుష్కృతాం.
ధర్మసంస్థాపనార్థాయ
సమ్భవామి యుగే యుగే.

తాళంచెవి జేబులోనుండి బైటకు తీశాడు.

(తెర)

7_వ రంగం

ధర్మయ్యగారి యిల్లు

(ధర్మయ్య అటూయిటూ తిరుగుతూ. బైటద్వారమువంక జూచి వచ్చి సోఫాలో కూర్చుని పేపరుచదువుతున్నాడు.)

అమరయ్య : (వస్తూనే) బాబూ! బాబూ! (కాళ్ళమీద పడి) వకే డుగాదు రెండేళ్లుగాదు. 14 ఏళ్ళనుంచి నీ పొలం జేస్తన్నా. నెత్తురు మాంసాలొడకట్టుకున్నా. పోళ్లూ బీళ్లుదున్నా. పండినా పండకపోయినా కొళ్ళిచ్చా. బకాయిలకు వడ్డీలు; ఆ వడ్డీలకు వడ్డీలు చెల్లించా. తిన్నానో తిన్లేదో దేవుడికే తెలియాలి.

ధర్మయ్య : నోర్ముయ్. చిలకిా చెప్పినట్లు చెప్పా. నాకెదు రావద్దని. విన్నారా?

అమర : నన్నన్యాయంసేయకండి.నీమాటకాదన్నడెప్పుడూలేదు నా నోటికాడ కూడుదీయకండి. సాటి సంసారిని. వూలు అమ్మినూళ్లో కట్టెలమ్ముకోలేను.బాబూ. బతికించ్చండి.

ధర్మయ్య : (మెల్లగా అవతలకొస్తూ) సాటిసంసార్లు. పండంటిఆసా ములు. (నవ్వాడు)

ప్రసాద్ : నాన్నా ! (వుసిగావచ్చి తండ్రినిలేవదీస్తున్నాడు. ఆ వెనుకే కొండయ్య, వీరమ్మ, చలమయ్య, జ్ఞానయ్య వచ్చారు) నాన్నా ! యిప్పటికీవూళ్లో మనం ఎన్నోవాళ్ళం నాన్నా.

అమరయ్య : అవును బాబూ! యిన్నాళ్లనుంచి నీ మాటనమ్మ లేకపొయ్యాను. నీకన్యాయంజేశాను. నిన్ను అన్నిం దాల సన్నాసినిజేశాను. నిలవనీడ నా అని చెప్పుకునేం దుకు గోరెడంత నేలగూడా లేకండా జేశానంటాి అయ్యా (కావిలించుకుని ఏడుస్తున్నాడు. అందరికి కళ్ళల్లో నీరుదిగింది.)

ప్రసాద్ : పోతెపోయింది. యిప్పటికైనా నిజం తెల్సుకున్నావ్. అదేపదివేలు.

అమరయ్య : ఆఁ! ఎందుకు బాబూ. బమ్మాశార్లేవున్నసీనత్తిన పిడికెడు బియ్యం పోసేబదులు బండఁత సంసారాన్నే శానంటరా అయ్యా నీకెందుకురా యీయయ్య. యింకెందుకురా. (వీరమ్మ ఏడుస్తూంది.)

ప్రసాద్ : నాన్నా!

అమరయ్య : న్నాన్న.

ధర్మయ్య : ఏమిటి ఏడుపు. బైటికినడుస్తారా? గెంటించాలా.

అమరయ్య : నాకెందుకయ్యా యీ బతుకు నాపొలంతోబాటు నన్నుగూడా. ఎత్తుకుపోగూడదయ్యా దేవుడు,

ధర్మయ్య : చెప్పేదిమీకే

కొండయ్య : సెబుతారండి. ఎందుకుసెప్పరూ. మీరెప్పుడూ సెబుతానేవుంటారు. మాకేబుద్ధిలేదు. యహేపదండి. నెవిలికంటికి నీరుగారితే యాటగాడికి ముద్దంట.

ధర్మయ్య : అరేయ్

ప్రసాద్ : అమ్మా రా! (ముందుకు సాగాడు)

వీరమ్మ : ఎక్కడి కెళ్దామయ్య ఎవురిపంచన తలదాచుకుందామురా. మమ్మల్నేగంగలో కలుపుతావురా. మనం ఎట్టా బతుకుతాంరా అయ్యా!

శాంత : బాబూ! బాబూ! పొలం అంతా రాళ్లమయమై పోయింది. అరకలు ఆపేశారు.

ప్రసాద్ : ఆఁ... అరకలాపేశారా?

శాంత : ఆపటమెగాదు. అందినవాళ్లని అందినట్టు లాఠీలతో

చావబాత్తున్నారు. వూరంతా పొలంఅంతా అల్లకల్లోలంగా వుంది.

కొండయ్య : లేవండి. రోజూ యిట్టా జచ్చేకంటె బతకటం కోసం పోట్టాడదాం. అంతగా సావాల్సొత్తె అంతా కట్టగట్టుకొని ఆ కొలు పొలంలోనే సద్దాం. పదండి.

ధర్మయ్య : ఆగండి.

ప్రసాద్ : వీల్లేదు. ఏ పొలంకోసం యిన్నేళ్లుగా కోర్టులుచుట్టూ తిరుగుతున్నామో. ఏపొలంకోసం నాకుటుంబాని కీ గతులొచ్చాయో ఏ పొలంకోసం దేశంలో చావుబ్రతుకుల పోరాటం సాగుతుందో ఏ పొలంకోసం వందలమంది విప్లవయోధులు తమ పవిత్రమైన ప్రాణాల బలిపెట్టారో ఆ పొలంకోసం ఆ కొలు పొలంకోసం ప్రాణాలకు తెగిస్తాం. మీరుగాదు. మిమ్ములను సృష్టించినవాళ్లువచ్చినా ఆగేదిలేదు. పదండి.

ధర్మయ్య : నిలు. కాలుకదిపారంటె కాల్చేస్తా. (తుపాకి అందుకున్నాడు)

అమరయ్య : కాలువు. నన్ను కాలువు. నేనూ చావాల్సింది. మూడుదమ్మిడీలు చెయ్యని నేను నీసాటోణ్ణిగా విర్రవీగినందుకు కాల్చు. కులంఅని, తలంఅని లేనిగొప్పకోసం పాకులాడినందుకు కానియ్. పదుగురిమాట పాటించక నీ అండతో లోకాన్నేలదామని కలలుగన్న యీణ్ణి, యీణ్ణిగాల్చు. అన్నాయంగా నాపొలం లాక్కుంటున్నావుగా. నాప్రాణాలుగూడా తీస్కో.

ధర్మయ్య : అరేయ్! (అమరయ్యను తోశాడు. అమరయ్య పడిపోయాడు)

అందరూ : అరేయ్! (ధర్మయ్యపై పడిరారు)

సర్కిల్ : ఆగండి. మీ యిష్టమొచ్చినట్లు చెలాయిద్దామనుకున్నారా! మేమంతా ఎందుకున్నామనుకున్నారు (ధర్మయ్య చేతిలో తుపాకి అందుకుని వ్యాన్‌లో పెట్టమని లోనికొస్తాడు)

కొండయ్య : అలగా జనాన్ని అదుపులో పెట్టేందుకున్నారు. కలిగిన మారాజుల్ని కాపాట్టాసికుండారు.

ప్రసాద్ : ఆపటానికీ ఆగటానికి హద్దంటూ వుంది. మాగొంతు మీద కత్తిపెట్టి... (సర్కిల్ ఊరిమి ప్రసాదును చూచాడు)

ధర్మయ్య : నాకొంప మీదకి దొమ్మిగొచ్చి.

అమరయ్య : మేమా?

సర్కిల్ : సైలెన్స్.

ప్రసాద్ : దొమ్మీ! ఏ దొంగల్ని యిరవై వందలు జేసి యిల్లూ పొలం కాజేసింది. దొమ్మీగాదు. వూరంతా కడుపులు మాడ్చుకుని కాళ్లరిగేట్టు కోర్టులచూట్టూ తిరిగి తెచ్చుకున్న పర్మిషన్ను... (పర్మిషన్ తీశాడు జేబులోనుంచి)

ధర్మయ్య : కొంపలమీద దౌర్జన్యం చెయ్యమని ఎవడిచ్చాడ్రా!

సర్కిల్ : దౌర్జన్యం వాళ్లదెగాదు. (ప్రసాదుచేతిలోని కోర్టు పర్మిషన్ కాగితం తీసుకుని చదువుతాడు)

ధర్మయ్య : మాదంటారా?

ప్రసాద్ : కాదంటారా.

అమరయ్య : ఏ మొకంబెట్టుకుని ఛీ, పెద్దమడిశంట పెద్దమడిశి.

ధర్మయ్య : మేమేం పెద్దమనుషులం లేవోయ్.

ప్రసాద్ : రౌడీలతో వూరును నాశనం జేయించాలన్నా చట్టబద్దమైన కోర్టుపర్మిషన్ను కాలదన్నాలన్నా అదేం అంటే

తుపాకులు పేల్పించాలన్నా పెద్దమనుషులకుగాక పేద వాళ్లకేం చేతవుతుంది.

సర్కిల్ : ఊఁ...

ధర్మయ్య : చూచారా

సర్కిల్ : చూచాను. అంతా అర్థంజేసుకున్నానుగూడా.

ధర్మయ్య:అయితే చెయ్యండి. వీళ్లనియిప్పుడె యిక్కడెఅరెట్టు...

కొండయ్య:చెయ్యండి. అరెట్టుగాదు. నిలబెట్టి కాల్చిపారెయ్యండి ఎవ్వరుంటాం. నేరంవున్న చోట దండన జరగాల్సిందే.

ధర్మయ్య : జరిగితీరాల్సిందే.

కొండయ్య : మా శిరుసులు కత్తిరించుకుపోయినాసరె అన్నా యాస్నిక అంగీకరించం. చెయ్యండి. మానేరం ఏందో రుజువుచెయ్యండి. (పైపంచ నెత్తికి చుట్టాడు)

(అందరూ పంచలు పైకి కడుతున్నారు సర్కిల్ అందరినీ చూచాడు బిత్తరపోయాడు)

ధర్మయ్య : సందేహించకండి.

సర్కిల్ : లేదు. సందేహాలకి సమాధానాలకి యిక్కడావులేదు.

ధర్మయ్య : సావకాశంగూడా లేదండీ.

సర్కిల్ : అవును లేదు.అందుకే లా అండ్ ఆర్డర్సును వ్యతిరేకించి ఆరమ్ము ఆక్టును అతిక్రమించి శాంతిభద్రతలకు భంగకరంగా ప్రవర్తించే ... వారిని ...

ధర్మయ్య : ఆఁ! శాంతిభద్రతల పేరుతో నా భూమిని శాశ్వతంగా వీళ్ళకు ధారబోస్తారా?

సర్కిల్ : లేదు.

ధర్మయ్య : మరి...

సర్కిల్ : నాకలాంటి అధికారాలేవీ లేవుకూడా. నేననేది ఒక్కటే. సాగుచేసుకునేందుకు ఆసాములకు కోర్టుపర్మిషన్ వుందంటున్నా దాన్ని కాదనటానికి మీకు నాకు ఎవ్వరికీ ఏవిధమైన అధికారము లేదంటున్నా, అంతే.

ధర్మయ్య : అంతేనంటారా?

సర్కిల్ : అంతే. ఆభూమిని శాశ్వతంగా మీక్రిందే వుంచుతుందో కౌలుదార్లకు రక్షణే కల్గిస్తుందో అన్నిహక్కులూ కౌలుదార్లే అనుభవించేట్టు చట్టాలే పాస్ చేస్తుందో ఆలోచించి నిర్ణయించి అమలుకు పెట్టవలసింది ప్రభుత్వం.

ధర్మయ్య : ఊఁ.....

సర్కిల్ : ఆరమ్ము ఆక్ట్ అతిక్రమణక్రింద, కోర్టుధిక్కరణ నేరంక్రింద మిమ్మల్ని. యిప్పుడు అరెస్టుజేస్తున్నాను. ''యు ఆర్ అండర్ అరెస్టు'' (ఒకర్నొకరు తీవ్రంగాచూచుకున్నారు.)

శ్రీరంగం : అవునండి. అరెస్టు చెయ్యాల్సిందె. లేకపోతే వూరు బ్రతికేట్టులేదు.

సర్కిల్ : వారితోపాటు మీరుగూడా నడవండి.

శ్రీరంగం : చిత్తం.

సర్కిల్ : యీ చిత్తంతోనె వూళ్లకి వూళ్లు చిత్తయిపోతున్నాయి. నడవండి.(శ్రీరంగంయింట్లోకెళ్లుతున్నాడు.) శ్రీరంగంగారూ అటుగాదు. యిటూ. బైటకి. ఏ 444 ఫోక్ డబల్‌ఫోర్

తెరలో : సాక్.

సర్కిల్ : వీరిద్దర్నీ వాన్ ఎక్కించండి.

శ్రీరంగం : వూరును కనిపెట్టుకుబతికే నాదేముందండి.

అమరయ్య : ఓరినీ తల్లి కడుపుకాలగదరా!

కొండయ్య : అంది తెజుట్టు అందక పోతెకాళ్లు.

దాసు : అంతెగా మరి.

సర్కిల్ : మర్యాదగా వస్తారా. బేడీలు వేయించి తీసికెళ్లమంటారా? (ధర్మయ్య శ్రీరంగం ఒకరి మొకాలొకరు చూచుకున్నారు ముందుకు సాగిపోతున్నారు)

తెరలో : నీతులను వల్లించి నెత్తిన
చేతులిడి నిరుపేద సాదల
బాధలకు బంధించుటది – నీ
బ్రతుకు దెరువుకు బంధికాన ॥నీతి॥

(సర్కిల్, ధర్మయ్య, శ్రీరంగం వెళ్లిపోయారు)

ప్రసాద్ : చూచావా కొండయన్నా. అంతా ఒక్కమాట మీద వున్నందువల్ల ఏంజరిగిందో.

కొండయ్య : అవును బాబూ. ఎంటితో ఏనుగును కట్టొచ్చని వూరికె అన్నారా?

దాసు : వూరంతా ఒక్కమాటమీదుంటె దానిదేవుంది బాబూ. మేడి గురు బెట్టమంటె పెట్టదూ!

అమరయ్య : ఏంఅయ్యా. యిక మనపొలం మనకుండేట్టేగా.

కొండయ్య : నీపొలం యాడికిపోద్దే. యీపులుమోపులుమీద కొండంత ధర్మయ్యా సీరంగంవుంటే!

అమరయ్య : ఊఁ... ఏడిశావ్ లేవోయ్. (అందరు నవ్వుకున్నారు)

ప్రసాద్ : సరిలెవడండి.

కొండయ్య : ఆఁ ఆఁ... వూరంతా మనకోసం కాసుక్కూసోనుండాలి. వదండి.

ప్రసాద్ : అమ్మా!

వీరమ్మ : నాదేవుందిరా నాయనా. యీపీడా విరగడైంది. నా దిగులుదీరింది.

ప్రసాద్ : (నవ్వి) అప్పుడేనా. కాదమ్మా. యీ భూస్వామిక విధానం రద్దై దున్నే వాడికి భూమ్మీద శాశ్వతహక్కు- ఏర్పడి భూమిని అమ్మటం కొనటం అనే నీచపద్ధతి అంతమయ్యేదాక ఆసామికి యీ అగచాట్లు వుంటూనే వుంటాయమ్మా! ఆనాడే అవన్నీజరిగిన్నాడే ఆనందం ఆసామికి పదండి.

తెరలో : — పాట —

లేండోయ్ లేలెండోయ్.
రారండోయ్- కదలండోయ్...
నడవండోయ్- రైతులుకూలీల్.
చిటపట చినుకులు
ఉరుములు- మెరుపులు
మెరిసె మెరిసె- మెరిసె మెరిసె
తొలకరి తల్లికి- పొంగలి- పులగం
తొలిముక్కలిడన్- లెండోయ్-
గణగణ గణగణ-
గంటలు మువ్వలు
మ్రోగె మ్రోగె- మ్రోగె మ్రోగె
పరుగున అందరు
ములుగర్రలతో
అరకలమర్చక- లెండోయ్-

సంపూర్ణం

—(తెర)—

vaaradhionline.com

vaaradhionline.com

vaaradhionline.com

vaaradhionline.com

vaaradhionline.com